PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ◆

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 44 సంచిక : 326 | విజయవాడ, శనివారం 28 జూన్ 2025 | 8 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Saturday 28 June 2025 | Rs

రైవాడ జలాశయం మీదుగా నాటు పడవపై చదువుకునేందుకు వెళ్తున్న సోలబొంగు విద్యార్థులు

చదువుకోవాలంటే పడవెక్కాల్సిందే

ప్రమాదమని తెలిసినా తప్పని పరిస్థితి ● అల్లూరి జిల్లా గిరిజన విద్యార్థులపై నేటికీ ప్రభుత్వాల నిర్లక్ష్యం

2

నరికివేసిన మామిడి తోట

కడుపు మండిన మామిడి రైతు

తోటల నరికివేత

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

కనీస ధర కూడా లేకపోవడంతో కడుపు మండిన మామిడి రైతులు తోటలను నరికివేస్తున్నారు. చివరి కోత వరకూ ప్రభుత్వం అండగా ఉంటుందంటూ అధికార పార్టీ నేతలు చేసిన ప్రకటనలు ఆచరణకు నోచుకోకపోవడంతో ఈ పరిస్థితి ఏర్పడుతోంది. గురువారం ఒక్కరోజే ముగ్గురు రైతులు తమ తోటలను నరికి వేశారు. తిరుపతి జిల్లా రామచంద్రాపురం మండలం పివిపురం గ్రామానికి చెందిన రైతు గిరి తన పది ఎకరాల తోటను తొలగించారు. అనుప్పలి గ్రామానికి చెందిన రైతు యారం ప్రకాష్ తన మూడెకరాలు, రామిరెడ్డి పల్లె గ్రామానికి చెందిన ఎద్దుల చంద్రశేకర్ తన రెండెకరాల తోటను నరికివేశారు. రెండు దశాబ్దాలకు పైగా మూడు ఎకరాల్లో వంద మామిడి చెట్లు సాగు చేశామని, ప్రతి ఏటా అంతోఇంతో ఫలితం ఇస్తూ కుటుంబానికి ఆదాయ వనరుగా ఉన్న మామిడి తోటను నేడు తొలగించాల్సి వస్తోందని రైతు ప్రకాశ్ కన్నీటి పర్యంతమయ్యారు. ఈ ఏడాది రూ.65,000 ఖర్చుపెట్టగా భారీ నష్టం వచ్చిందని ఆయన వాపోయారు. కన్నబిడ్డల్లా పెంచుకున్న తోటలను నరికివేస్తుంటే గుండె తరుక్కుపోతుందని, ఏమి చేయలేని నిస్సహాయ స్థితిలో ఈ పని చేస్తున్నామంటూ ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తిరుపతి జిల్లాతో పాటు చిత్తూరు జిల్లాలోనూ ఇదే పరిస్థితి నెలకొంది. తోతాపురిని కిలో రూపాయి, రెండు రూపాయలకు అడుగుతుండడంతో కాయలను తోటల్లోనే వదిలేస్తున్నారు. ఆశ చావని మరికొంతమంది రైతులు పల్ప్ పరిశ్రమలకు, మండీలకు తరలిస్తున్నారు. అక్కడ కూడా అదే ధర చెబుతుండటంతో దిక్కుతోచని స్థితిలో పడుతున్నారు.

ఆర్‌ఎస్‌ఎస్ కపటం బహిర్గతమైంది !

భారత రాజ్యాంగంలో 'సోషలిస్టు, 'సెక్యులర్' పదాలను తొలగించాలనడంపై సిపిఎం నిరసన

న్యూఢిల్లీ : భారత రాజ్యాంగం ప్రవేశిక నుండి 'సోషలిస్టు', 'సెక్యులర్' పదాలను తొలగించాలని ఆర్‌ఎస్‌ఎస్ ప్రధాన కార్యదర్శి చేసిన ప్రతిపాదనను సిపిఎం తీవ్రంగా నిరసించింది. రాజ్యాంగాన్ని నాశనం చేయాలన్న ఆర్‌ఎస్‌ఎస్ సుదీర్ఘ లక్ష్యం, తన హిందుత్వ ప్రాజెక్టుకు అనుగుణంగా భారతదేశాన్ని హిందూ రాజ్యంగా మార్చాలన్న దాని ఉద్దేశం ఈ ప్రతిపాదనతో బహిర్గతమైందని పేర్కొంది. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసింది.

స్వాతంత్ర్యం కోసం మన చారిత్రాత్మక వలసవాద వ్యతిరేక పోరాటంలోని వివిధ స్రవంతుల నుండి వచ్చిన అసంఖ్యాక స్వాతంత్ర్య సమరయోధుల ఆకాంక్షలను భారత రాజ్యాంగం కలిగి వుంది. రాజ్యాంగం ప్రవేశికలో 'సోషలిజం', 'సెక్యులరిజం' పదాలను పొందుపరచడమనేది ఏకపక్షంగా చేర్చినది కాదు. షహీద్-ఇ-ఆజం భగత్ సింగ్, ఆయన అనుచరులు వంటి స్వాతంత్ర్య సమర యోధులు దీటుగా నిలబడిన, తమ ప్రాణాలను త్యాగం చేసిన కీలకమైన విలువలను ఇది ప్రతిబింబిస్తుంది. రాజ్యాంగంలోని ప్రతి నిబంధనలోనూ వారి ఆదర్శాలు పొందుపరచబ డ్డాయి. ఈ పదాలను చేర్చడం ఆ వారసత్వాన్ని ధృవీకరిస్తుంది. స్వాతంత్ర్యోద్యమంలో ఎలాంటి పాత్ర పోషించని ఆర్‌ఎస్‌ఎస్ ఇప్పుడు ఈ ప్రాథమిక సూత్రాలను తొలగించాలని కోరడం వారి కపటత్వానికి పరాకాష్ట. ఆర్‌ఎస్‌ఎస్ యొక్క మితవాద, ప్రజావ్యతిరేక, విచ్ఛిన్నకర సిద్ధాంతాలకు వ్యతిరేకంగా జాతీయోద్యమ, అమరవీరులు పాటించిన గొప్ప విలువలను వారు (ఆర్‌ఎస్‌ఎస్) సహించలేరు.

మన రాజ్యాంగంలో పొందుపరిచిన కీలక విలువలను మార్చేందుకు జరిగే ఏ ప్రయత్నాన్నైనా సిపిఎం దృఢంగా వ్యతిరేకిస్తుంది. ప్రజలందరూ అప్రమత్తంగా వుంటూ, ఆర్‌ఎస్‌ఎస్, అది చెప్పినట్టు నడుచుకునే బిజెపి చేసే ఇటువంటి ప్రయత్నాలను తీవ్రంగా ప్రతిఘటించాలని పొలిట్‌బ్యూరో విజ్ఞప్తి చేసింది.

పర్యాటకానికి పారిశ్రామిక హోదా

- టూరిజం కాన్‌క్లేవ్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పర్యాటక రంగానికి రాష్ట్రంలో పారిశ్రామిక హోదా ఇస్తున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. గ్లోబల్ ఫర్ సస్టెయినబుల్ ట్రాన్సఫర్మేషన్(జిఎఫ్ఎస్టి) టూరిజం కాన్‌క్లేవ్ విజయవాడలోని శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన చంద్రబాబు భవిష్యత్‌లో పర్యాటక రంగం గేమ్ ఛేంజర్ అవుతుందని అన్నారు. ఈ రంగం ద్వారానే పెద్దఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని చెప్పారు. అందుకే గ్లోబల్ టూరిజం డెస్టినేషన్‌గా రాష్ట్రాన్ని తీర్చిదిద్దడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. రానున్న రోజుల్లో ఐటీ, పరిశ్రమలు, వ్యవసాయం కంటే పర్యాటక రంగమే ఎక్కువ మందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన బాబా రామ్‌దేవ్‌ను ఉద్దేశించి రాష్ట్రంలో ఏర్పాటు చేయనున్న వెల్‌నెస్ పర్యాటకానికి సలహాదారులుగా ఉండాలని చంద్రబాబు కోరారు. తమ ప్రభుత్వం ఒక్క గంట కూడా వృద్ధా చేయకుండా పర్యాటక ప్రాజెక్టులకు వేగంగా అనుమతులు ఇచ్చేందుకు కార్యాచరణ రూపొందించామన్నారు. ఈ ప్రాజెక్టులకు విద్యుత్ సబ్సిడీలతో పాటు ఇతర ప్రోత్సాహకాలు అందిస్తున్నామని చెప్పారు. ప్రస్తుతం రాష్ట్రంలో 3వేల హోటల్ గదులు అందుబాటులో ఉన్నాయని, వచ్చే నాలుగేళ్లల్లో వీటిని 15వేలకు పెరిగేలా చేస్తామన్నారు. ఈ రంగంలో ఎంఎస్ఎంఇ ప్రాజెక్టులకు మరిన్ని ప్రోత్సాహకాలు అందిస్తామని వెల్లడించారు.బ్రిటీష్ వారు రవాణా కోసం తవ్వించిన బకింగ్ హామ్ కాలువ వంటి వాటిని కూడా పర్యాటకానికి వినియోగిస్తామన్నారు.

పర్యాటక బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న సిఎం చంద్రబాబు, పతంజలి సంస్థ అధినేత రామ్‌దేవ్ తదితరులు

ఆగస్టు 15 తరువాత అన్ని సేవలు వాట్సాప్ ద్వారానే

ఆగస్టు 15వ తేది తర్వాత అన్ని పౌరసేవలూ వాట్సాప్ ద్వారానే అందుతాయని చంద్రబాబు చెప్పారు. ఎవరూ ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదని, వాట్సాప్ ద్వారానే అనుమతులూ అందుకోవచ్చని తెలిపారు. ప్రభుత్వం అందించే 703 పౌరసేవల్లో ప్రస్తుతం 500కు పైగా సేవలు వాట్సాప్ ద్వారా అందిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పర్యాటక శాఖమంత్రి కందుల దుర్గేష్, ఆ శాఖ ఎండి అమ్రపాలి, పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ ఎన్ బాలాజీ, రాష్ట్రప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి, (జిఎఫ్ఎస్టి) చైర్మన్ ఎస్‌పి టక్కర్, పి4 వైస్‌చైర్మన్ కుటుంబరావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం 82 ప్రాజెక్టులకు సంబంధించిన రూ.10,329 కోట్ల విలువైన ప్రాజెక్టులకు పర్యాటక అభివృద్ధి సంస్థతో వివిధ సంస్థలు చంద్రబాబు సమక్షంలో ఒప్పందాలు చేసుకున్నాయి. అంతకుముందు రాందేవ్‌తో కలిసి హోటల్ గదులుగా తీర్చిదిద్దిన టూరిజం క్యారవాన్‌లను చంద్రబాబు జెండా ఊపి ప్రారంభించారు.

ఎస్‌ఎఫ్‌ఐ 18వ మహాసభ ప్రతినిధుల సెషన్‌లో ప్రారంభోపన్యాసం చేస్తున్న ప్రముఖ పాత్రికేయులు, ఏషియన్ స్కూల్ ఆఫ్ జర్నలిజం వ్యవస్థాపకులు శశికుమార్

విద్య కాషాయ, కార్పొరేటీకరణను ఎదుర్కోండి

- ఎస్‌ఎఫ్‌ఐ జాతీయ మహాసభ ప్రారంభోపన్యాసంలో ప్రముఖ జర్నలిస్ట్ శశికుమార్
- జెండాను ఆవిష్కరించిన జాతీయ అధ్యక్షులు విపి సాను

కొజికోడ్ : విద్యను కాషాయి కరించడంతో పాటు, కార్పొరేటీకరించడానికి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఒక పథకం ప్రకారం చేస్తున్న ప్రయత్నాలను ఎదుర్కోవాలని ప్రముఖ పాత్రికేయులు, ఏషియన్ స్కూల్ ఆఫ్ జర్నలిజం వ్యవస్థాపకులు శశికుమార్ పిలుపునిచ్చారు. కేరళలోని కొజికోడ్‌లో స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్‌ఎఫ్‌ఐ) 18వ జాతీయ మహాసభ శుక్రవారం ప్రారంభమయింది. ప్రతినిధుల సభను శశికుమార్, ప్రముఖ రంగ స్థల నటులు ఎంకె రైనా ప్రారంభించారు. ఈ సందర్భంగా శశికుమార్ మాట్లాడుతూ విద్యరంగంలోని కీలక వ్యవస్థలను ఆర్‌ఎస్‌ఎస్‌కు చెందిన వ్యక్తులతో నింపివేయడంతో పాటు, పాఠ్యాంశాలను సైతం ఆర్‌ఎస్‌ఎస్ భావజాలంతో రూపొందిస్తున్నారని చెప్పారు. అదే సమయంలో అదాని, అంబానీలకు విద్యారంగాన్ని కట్టబెట్టడానికి ప్రయత్నాలు సాగుతున్నాయన్నారు. సంస్కృతి పరిరక్షణ పేరుతో యువత మిగతా 7లో

బెంగాల్‌లో మరో ఘోరం

- న్యాయ విద్యార్థినిపై సామూహిక అత్యాచారం
- కాలేజీలోనే దారుణం
- మృగాళ్లంతా టిసిఎం విద్యార్థి విభాగానికి చెందినవారే

7

సింగయ్య మృతి కేసులో జగన్, ఇతరులకు ఊరట

- కఠిన చర్యలు తీసుకోవద్దని పోలీసులకు హైకోర్టు ఆదేశం

2

చైనా సరిహద్దు వివాదానికి శాశ్వత పరిష్కారం కోసం ప్రతిపాదన

- చైనా రక్షణశాఖ మంత్రితో రాజ్‌నాథ్ సింగ్ భేటీ
- ఇండియా, చైనాల మధ్య దౌత్య సంబంధాలు ఏర్పడి 75 సంవత్సరాలు

కింగ్ డావ్ : చైనాతో సరిహద్దు వివాదాన్ని శాశ్వతంగా పరిష్కరించుకుందామని భారత రక్షణశాఖా మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రతిపాదించారు. ఈ మేరకు శుక్రవారం అధికారికంగా రక్షణ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. చైనాలో జరిగిన షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీఓ) సమావేశం సందర్భంగా చైనా రక్షణ మంత్రి డాంగ్ జున్‌తో సమావేశమయ్యారు. సరిహద్దు నిర్వహణ, ఉద్రిక్తతల తగ్గింపు, సరిహద్దు వివాదం పరిష్కారానికి రోడ్డు మ్యాప్ రూపొందించుకుందామని రాజ్‌నాథ్ సింగ్ ఈసందర్భంగా స్పష్టం చేశారు.భారత్ చైనాలు ప్రపంచంలో అత్యధిక సరిహద్దు పంచుకుంటున్న దేశాలు. దాదాపు 3.800 కిలో మీటర్ల సరిహద్దు ఉంది. 2020లో గాల్వాన్ లోయ ఘర్షణల్లో 20 మంది భారతీయులు, 4 చైనా సైనికులు మరణించిన సంగతి తెలిసిందే. దీంతో ఇండో చైనా బోర్డర్‌లో ఉద్రిక్తతల పెరిగాయి. ఈ ఘర్షణ వాతావరణం నాలుగేళ్ళు కొనసాగింది. గత అక్టోబర్ లో ఇరుపక్షాల ద్వైపాక్షిక చర్చల అనంతరం సైనికులను ఉపసంహరించుకున్నాయి. ఇండియా, చైనా దేశాల మధ్య దౌత్య సంభందాలు ఏర్పడి 75 సంవత్సరాలైందని రాజ్‌నాథ్ సింగ్ వెల్లడించారు.రెండు దేశాలు సంభందాలు మరింత మెరుగుపరుచుకోవడాకి డైరెక్ట్ విమానసర్వీస్‌లను ప్రారంభించడానికి అంగీకరించాయని, 5 సంవత్సరాల తరువాత మానస సరోవరయాత్ర తిరిగి ప్రారంభమైన విషయాన్ని గుర్తుచేశారు. ఈభేటీలో ఉద్రిక్తతలు తగ్గించుకోవడం, పరస్పర చర్చలు, సరిహద్దు నిర్ధారణ వంటి కీలక అంశాలు చర్చకు వచ్చాయని, ఈ సానుకూల వాతావరణాన్ని కొనసాగించడం, ద్వైపాక్షిక సంబంధాల ద్వారా కొత్త సమస్యలు లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఇరుపక్షాల పై ఉందని, పహల్గాంలో అమాయక పౌరులపై తీవ్రవాదుల జరిపిన దాడి గురించి, అనంతరం భారత్ జరిపిన ఆపరేషన్ సింధూర్ గురించి చైనా మంత్రికి వివరించానని రాజనాథ్ సింగ్ తన ఎక్స్ వేదికగా వెల్లడించారు. సరిహద్దు వివాదానికి శాశ్వత పరిష్కారం కోసం చర్చించడం కొత్త విషయమని,గతంలో చర్చలు జరిగినప్పుడు కేవలం తాత్కాలిక సమస్యలపై మాత్రమే చర్చలు జరిగేవని ఇది ఇరు దేశాల పురోగాభివృద్ధికి దోహదపడుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

'ఏరోస్పేస్'కు 23 వేల ఎకరాలు

- పాలసీ విడుదల చేసిన ప్రభుత్వం
- పలు రకాల రాయితీలు ప్రకటన

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఏరో స్పేస్, డిఫెన్స్ విభాగాల్లో పలు పరిశ్రమలను ఆకర్షించేందుకు ప్రభుత్వం ఏరో స్పేస్ అండ్ డిఫెన్స్ పాలసీ (4.0) 2025ను ప్రకటించింది. ఈ మేరకు పరిశ్రమలశాఖ కార్యదర్శి యువరాజ్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఐదేళ్ల పాటు (2025-30) అమల్లో ఉంటే ఈ విధానంలో ఏరో స్పేస్, రక్షణ రంగాల్లో భారీ పరిశ్రమలు, స్టార్టప్‌లు, ఎంఎస్ఎంఇలు ఏర్పాటు చేసేందుకు సహకరిస్తోందని ప్రభుత్వం చెబుతోంది. ఈ రంగంలో రూ.లక్ష కోట్లు పెట్టుబడులను రాబట్టడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఇప్పటికే ప్రకటించింది. దీనికోసం పెట్టుబడిదారులకు భారీ స్థాయిలో రాయితీలు, సబ్సిడీలు ఇవ్వనున్నట్లు నూతన విధానంలో పేర్కొన్నారు. రాష్ట్రంలో మొత్తం 6 క్లస్టర్లను ఇందుకోసం ప్రతిపాదించినట్లు తెలిపారు. వీటిలో విశాఖపట్నంలో నావెల్ క్లస్టర్, దొనకొండలో ఏరోక్రాఫ్ట్ కాంపొనెంట్ క్లస్టర్, తిరుపతిలో ఆర్ అండ్ డి క్లస్టర్, లేపాక్షిలో ఏరోస్పేస్ ఎలక్ట్రానిక్స్ క్లస్టర్, ఓర్వకల్లులో అన్‌మాన్డ్ సిస్టమ్ క్లస్టర్, జగయ్యపేటలో మిస్సైల్ అండ్ అమునిషన్ క్లస్టర్లను ఏర్పాటు చేయనున్నారు. ఇందుకోసం ప్లగ్ అండ్ ప్లే విధానంలో ఇండస్ట్రియల్ పార్కులను ఏర్పాటు చేయనున్నట్లు, వీటికి అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను కల్పించనున్నట్లు తెలిపారు. 23 వేల ఎకరాలు ల్యాండ్ బ్యాంక్ గుర్తించినట్లు పాలసీలో చెప్పారు. ఇందుకు నోడల్ ఏజెన్సీగా ఎపిఐఐసి వ్యవహరించనున్నట్లు పేర్కొన్నారు. ఈ పరిశ్రమల్లో ఉద్యోగుల కోసం సమీపంలోని ఇండస్ట్రియల్ హౌసింగ్ కోసం భూములు కేటాయిస్తామన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు వచ్చే వారికి సింగిల్ డెస్క్ విధానంలో అనుమతులు ఇచ్చే వ్యవస్థను సిద్ధం చేయనున్నట్లు చెప్పారు.

ఇందుకు ఎపి ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డు నోడల్ ఏజెన్సీగా వ్యవహరిస్తోందన్నారు. ఈ పరిశ్రమలకు ఇన్వెస్ట్‌మెంట్, పవర్, లాజిస్టిక్, క్వాలిటీ సర్టిఫికేషన్ కాస్ట్ సబ్సిడీలను ఇవ్వనున్నారు. స్టాంపు డ్యూటీ, భూ బదలాయింపు ఛార్జీల్లో 100 శాతం రాయితీ, భూముల విలువలో రాయితీ, నెట్ ఎస్‌జిఎస్‌టిలోనూ రాయితీ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. వచ్చే ఐదేళ్లలో ఈ రంగంలో లక్ష మందికి ఉపాధి కల్పించనున్నట్లు ప్రభుత్వం తెలిపింది.

ఆరుగురిని హత్య చేసిన వ్యక్తికి మరణశిక్ష

- విశాఖ కోర్టు సంచలన తీర్పు

ప్రజాశక్తి - లీగల్ న్యూస్ (విశాఖపట్నం)

వ్యక్తిగత కక్షలతో ఒకే కుటుంబంలోని ఆరుగురిని కిరాతకంగా హత్య చేసిన ఓ వ్యక్తిపై నేరం రుజువు కావడంతో మరణ శిక్షతో పాటు రూ.10 వేల జరిమానా విధిస్తూ విశాఖపట్నం నాలుగో అదనపు జిల్లా న్యాయస్థానం న్యాయమూర్తి ఎం.నాగేశ్వరరావు శుక్రవారం సంచలన తీర్పు ఇచ్చారు. అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం.ఖజానారావు తెలిపిన వివరాలు.. విశాఖ జిల్లా పెందుర్తి మండలం వి.జుత్తాడ గ్రామానికి చెందిన నిందితుడు బత్తిన అప్పలరాజు క్రేన్ ఆపరేటర్‌గా పనిచేస్తూ ఖాళీ సమయాల్లో వ్యవసాయం చేస్తుండేవాడు. నిందితుని కుమార్తె బత్తిని పార్వతితో బమ్మిడి విజయ కిరణ్ సన్నిహితంగా ఉండటంతో అతనిపై పెందుర్తి పోలీస్ స్టేషన్‌లో నిందితుడు ఫిర్యాదు చేయడంతో 2018లో కేసు నమోదు చేశారు. ఈ నేపథ్యంలో విజయ్ కిరణ్ తన కుటుంబంతో కలిసి విజయవాడకు వెళ్లిపోయిన సమస్యలు సమిసి పోలేదు. 2021 ఏప్రిల్‌లో ఒక వివాహానికి హాజరయ్యేందుకు జుత్తాడకు విజయ్ కిరణ్ కుటుంబం వచ్చింది. ఏప్రిల్ 15న ఉదయం ఆరు గంటలకు నిందితుడు అప్పలరాజు పదునైన కత్తితో వారు నివసిస్తున్న ఇంటికి వెళ్లి బమ్మిడి ఉషారాణి, లిషిత, విజయ కిరణ్, బమ్మిడి ఉదయ నందన్, అల్లు రమాదేవి, నెక్కట్ల అరుణ, బమ్మిడి రమణలను దారుణంగా నరికి చంపాడు. నిందితునిపై నేరం రుజువు కావడంతో న్యాయస్థానం మరణ శిక్ష విధించింది.

స్టీల్‌ప్లాంట్‌లో బ్లాస్ట్ ఫర్నేస్ - 3 పునః ప్రారంభం

ప్రజాశక్తి - ఉక్కునగరం (విశాఖపట్నం)

వైజాగ్ స్టీల్ ప్లాంట్‌లో బ్లాస్ట్ ఫర్నేస్-3 పున: ప్రారంభమైంది. శుక్రవారం మధ్యాహ్నం ఉక్కు మంత్రిత్వ శాఖ సహాయ కార్యదర్శి దయానిదాన్ పాండే, వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ఇన్‌ఛార్జి సిఎమ్‌డి ఎకె సక్సేనా కలిసి ప్రారంభించారు. ప్లాంట్‌లో ఇప్పటికే నిర్వహణలో ఉన్న రెండు బ్లాస్ట్ ఫర్నేస్‌లకు తోడు తాజాగా మూడోది అందుబాటులోకి వచ్చిందని, పూర్తి స్థాయి ఉత్పత్తి సామర్థ్యానికి ప్లాంట్ సిద్ధమైందని అధికారులు తెలిపారు. బ్లాస్ట్ ఫర్నేస్-3 ప్రారంభానికి కొద్ది రోజుల నుంచి ప్రయత్నాలు చేస్తున్న అధికారులు దానికి అవసరమైన కూలింగ్ ప్లేట్లను చైనా నుంచి ఆగమేఘాలపై తెప్పించి బిగించారు. ఫర్నేస్‌లో 800 టన్నుల కోల్‌ను ఉంచారు. దీనిని ఉక్కు మంత్రిత్వ శాఖ సహాయ కార్యదర్శి దయానిదాన్ పాండే చేతుల మీదుగా ఛార్జింగ్ చేయించారు. ఎయిర్ బ్లోయింగ్ చేసిన తరువాత ఇంకో 700 టన్నుల కోల్, సింటర్ వేస్తారు. వారం రోజులకు సిలికాతో కూడిన హాట్ మెటల్ రానుంది. దాని తరువాత జూలై 10 నుంచి అసలైన హాట్ మెటల్ ఉత్పత్తి అవుతుంది. ఇందులో నుంచి రోజుకు ఏడు వేల టన్నుల హాట్ మెటల్ ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. మిగిలిన రెండు బ్లాస్ట్ ఫర్నేస్‌ల ద్వారా ప్రస్తుతం 14 వేల టన్నులు వస్తోంది. మూడు బ్లాస్ట్ ఫర్నేస్‌లకు అవసరమైన ముడి పదార్థాలను నిరంతర సరఫరా చేస్తే రోజుకు 21 వేల టన్నుల ఉత్పత్తి జరుగుతుంది. ఇలా ఆరు నెలలు చేస్తే ప్లాంటును నష్టాల నుంచి లాభాల బాటలోకి తీసుకురావచ్చునని యాజమాన్యం చెబుతోంది.

బ్లాస్ట్ ఫర్నేస్ - 3ని ప్రారంభిస్తున్న అధికారులు

కడప 'ఉక్కు' హామీ గాలికి!

- జూన్ 12న పనులు చేపడతాం ● టిడిపి మహానాడులో సిఎం హామీ ● నేటికీ అతిగతీ లేదు

3

రేపు టిడిపి విస్తృత స్థాయి సమావేశం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

తెలుగుదేశం పార్టీ విస్తృత స్థాయి సమావేశం ఆదివారం జరగనుంది. ఆ పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఈ కార్యక్రమం టిడిపి కార్యాలయంలో నిర్వహించనున్నారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాంలో భాగంగా కూటమి ప్రభుత్వం ఏడాదిలో చేసిన కార్యక్రమాలు, అమలు చేసిన పథకాలను 'విజయయాత్ర' పేరుతో ఇంటింటికీ వివరించాలని పార్టీ నేతలను చంద్రబాబు ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ నెల 23న నిర్వహించాల్సిన ఈ కార్యక్రమాన్ని జులై 2వ తేదీకి వాయిదా వేసిన సంగతి తెలిసిందే. ఈ కార్యక్రమంపై నేతలకు దిశా నిర్దేశం చేయనున్నారు. టిడిపి కార్యాలయంలో చంద్రబాబు శనివారం గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించనున్నారు. అధికారంలోకి వచ్చిన కొత్తలో ప్రతి శనివారం మూడు నెలలపాటు ఆయన నిర్వహించారు. ఇటీవల నిర్వహించలేకపోతున్నారు.

వాగులో స్నానానికి వెళ్లి ముగ్గురు యువకుల మృతి

ప్రజాశక్తి - బుట్టాయగూడెం (ఏలూరు జిల్లా)

వాగులో స్నానానికి వెళ్లి ముగ్గురు యువకులు మృతి చెందిన సంఘటన ఏలూరు జిల్లా బుట్టాయగూడెం మండలంలో శుక్రవారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అచ్చియ్యపాలెం పంచాయతీలోని చినరవ్వవారిగూడెం గ్రామానికి చెందిన తెల్లం సీతారాముడు (30), ఆయన తమ్ముడు తెల్లం కిషోర్ (26), మడి దేవేంద్రకుమార్ (18), తెల్లం అరుణ్, సున్నం శివరామ్‌తేజ కలిసి మంగయ్యపాలెం పంచాయతీలోని దండిపూడి గ్రామ సమీపంలోని బొల్లకొండవాగులో స్నానానికి దిగారు. అక్కడ లోతు ఎక్కువగా ఉండడంతో తెల్లం సీతారాముడు, కిషోర్, దేవేంద్ర ప్రమాదవశాత్తు నీటిలో మునిగిపోయారు. బుట్టాయగూడెం పోలీసులు హుటాహుటీన ఘటనా స్థలానికి చేరుకుని స్థానికుల సాయంతో గాలింపు చర్యలు చేపట్టారు. శుక్రవారం సాయంత్రం ముగ్గురి మృతదేహాలు లభ్యమయ్యాయి. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం జంగారెడ్డిగూడెం ఏరియా ఆస్పత్రికి తరలించారు. సీతారాముడికి భార్య, కుమార్తె ఉన్నారు. ప్రస్తుతం ఆయన భార్య గర్భిణి. మృతుల కుటుంబాలను ఎపి ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు పరామర్శించారు.

ఉపాధి కార్మికుడు మృతి

ప్రజాశక్తి-శింగరాయకొండ (ప్రకాశం జిల్లా)

గుండెపోటుతో ఉపాధి కార్మికుడు మృతి చెందిన సంఘటన ప్రకాశం జిల్లా శింగరాయకొండ మండలంలో శుక్రవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. పాకల గ్రామానికి చెందిన రేణుమాల లాజర్ (62) రోజు మాదిరిగా ఉపాధి పనికి వెళ్లారు. పని చేస్తుండగా గుండె నొప్పి రావడంతో అక్కడే కుప్పకూలారు. తోటి కార్మికులు ఆస్పత్రికి తీసుకెళ్లేందుకు ప్రయత్నం చేసే సమయంలో ఆయన మృతి చెందారు. తోటి కార్మికులు, సిబ్బంది ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఎంపిడిఒ డి.జయమణి, ఎపిఒ సుభాషిణి ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు తెలుసుకున్నారు. లాజర్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఉన్నతాధికారులకు నివేదిక అందజేస్తామని తెలిపారు.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయింత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.
అభిప్రాయాలు పంపదలిస్తే..

స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ,
ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ,
అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి,
గుంటూరు జిల్లా - 522 501కు కానీ
editorprajasakthi@gmail.comకు
పంపవచ్చు.

సాంకేతికతతో నేరాల కట్టడి

- శాంతి భద్రతలు ఉంటేనే పెట్టుబడులు, అభివృద్ధి
- ఎఐ హ్యాకథాన్-2025లో సిఎం చంద్రబాబు నాయుడు

ఎఐ హ్యాకథాన్ సదస్సులో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు, హాజరైన విద్యార్థులు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

అధునాతన సాంకేతికతతో రాష్ట్రాన్ని నేర రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. గుంటూరులోని ఆర్‌విఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో 'ఎఐ ఫర్ ఎపి పోలీస్ హ్యాకథాన్-2025' కార్యక్రమాన్ని శుక్రవారం సిఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఐటి కంపెనీలు, ఎఐ నిపుణులతో కొద్ది సేపు ముచ్చటించారు. పోలీసు విభాగంలో టెక్నాలజీని వినియోగించడం ద్వారా ఎలాంటి సేవలు అందించవచ్చు.. పనితీరును ఏ విధంగా మెరుగుపర్చుకోవచ్చనే అంశంపై వారితో ముఖ్యమంత్రి చర్చించారు. అనంతరం ఎఐ టెక్నాలజీపై నిర్వహించిన సదస్సులో మాట్లాడారు. శాంతి భద్రతలు అదుపులో ఉంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. పోలీసులు తమ దర్యాప్తులో టెక్నాలజీని విరివిగా వినియోగించాలన్నారు. మాజీ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి తెనాలికి వచ్చి రౌడీ షీటర్లకు సంఘీభావం తెలిపారన్నారు. ప్రజలను వేధించే వారిని అలాగే వదిలేయాలా? అని ప్రశ్నించారు. ఇటీవల పల్నాడు జిల్లా పర్యటనలో ఏం జరిగిందో అందరూ చూశారని, తప్పులు చేసి బుకాయిస్తున్నారని, ఇలాంటి వాటిపి తిప్పికొట్టాలంటే టెక్నాలజీని ఉపయోగించకతప్పదని తెలిపారు. ప్రభుత్వంలో టెక్నాలజీని వినియోగిస్తున్నామని.. పోలీసు విభాగం కూడా సాంకేతికతను అందిపుచ్చుకుంటోందని.. దానికి ఈ హ్యాక్‌థాన్ నిర్వహణే నిదర్శనమన్నారు. ప్రభుత్వం, పోలీసులే కాదు... యువత కూడా టెక్నాలజీ బాట పట్టాలని సూచించారు. "వాట్సప్ గవర్నెన్స్ ద్వారా ప్రభుత్వ సేవలు అందిస్తున్నాం. టెక్నాలజీ ద్వారా సేవలందించడంతో పాలనలో జవాబుదారీతనం పెరుగుతుంది. డ్రోన్లను.. సిసి టీవీ కెమెరాలు అన్ని చోట్లా పెడుతున్నాం. రౌడీలు గొడవ చేస్తే.. ఆధారాలతో వారి చొక్కా పట్టుకునే పరిస్థితి తెస్తాం. ఇష్టానుసారంగా గంజాయి అమ్ముతాం, సేవిస్తాం, పండిస్తాం అంటే కుదరదు. తాటతీస్తాం. అత్యాచారాలు చేస్తామంటే చూస్తూ ఊరుకోం. సాంకేతిక పరిజ్ఞానం లేనప్పుడే నేరాలకట్టడి చేశాం.

ఇప్పుడు టెక్నాలజీ అందుబాటులోకి వచ్చింది. ఆధారాలు చాలా సులువుగా లభిస్తాయి. తప్పు చేస్తే.. ప్రభుత్వం ఏం చేయాలో అది చేస్తుంది. యువత టెక్నాలజీతో లబ్దిపొందాలి. గతంలో ఐటిని ప్రమోట్ చేశాం. ఇప్పుడు క్వాంటం వ్యాలీ ద్వారా తెలుగు సత్తాను చాటబోతున్నాం. అమెరికాలో సిలికాన్ వ్యాలీ.. ఇక్కడ క్వాంటం వ్యాలీ. వర్క్ లోకల్లీ.. థింక్ గ్లోబల్లీ.. యాక్ట్ గ్లోబల్లీ అనే విధంగా ప్రస్తుత ప్రపంచం రూపాంతరం చెందుతోంది' అని ముఖ్యమంత్రి వివరించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర హోం మంత్రి అనిత, డిజిపి హరీష్ కుమార్ గుప్తా పాల్గొన్నారు.

పల్నాడులో విద్యుత్ ప్లాంట్ సందర్శన.

పల్నాడు జిల్లా ఎడ్లపాడు మండలం కొండవీడులో చెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తి చేసే ప్లాంట్‌ను సిఎం చంద్రబాబు నాయుడు సందర్శించారు. ప్లాంట్‌లో వ్యర్థాలను వేరు చేయడం, విద్యుత్ ఉత్పత్తికి సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. విజయవాడ, గుంటూరుతోపాటు మొత్తం 12 మున్సిపాలిటీల నుంచి ఘన వ్యర్థాలను గుంటూరు వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్‌కు తరలిస్తున్నట్లు అధికారులు సిఎంకు వివరించారు. ప్రతిరోజూ 1,400 మెట్రిక్ టన్నుల చెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తి అవుతోందని అధికారులు తెలిపారు.

సింగయ్య మృతి కేసులో జగన్, ఇతరులకు ఊరట

- కఠిన చర్యలు తీసుకోవద్దని పోలీసులకు హైకోర్టు ఆదేశం

ప్రజాశక్తి-అమరావతి

వాహనం కింద పడి సింగయ్య మృతి చెందాడంటూ గుంటూరు జిల్లా, నల్లపాడు పోలీసులు నమోదు చేసిన కేసులో మాజీ సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఎంపి వైవి సుబ్బారెడ్డి, మాజీ మంత్రులు పేర్ని నాని, విడదల రజిని, జగన్ పిఎస్ కె నాగేశ్వర్ రెడ్డికి హైకోర్టులో ఊరట లభించింది. తదుపరి విచారణ జరిగే మంగళవారం వరకు వాళ్లపై ఏ విధమైన కఠిన చర్యలూ తీసుకోరాదని పోలీసులను హైకోర్టు ఆదేశించింది. వాహనాన్ని నడిపిన కారు డ్రైవర్ పైనే కాకుండా కారులో ఉన్న వాళ్లపై కేసు ఎలా నమోదు చేస్తారని నిలదీసింది. భారీగా జనం ఉన్నప్పుడు జాగ్రత్తలు తీసుకున్నప్పటికీ ఒక్కోసారి ప్రమాదాలు జరుగుతాయని అభిప్రాయపడింది. కుంభమేళాకు భారీ ఏర్పాట్లు జరిగినా ప్రమాదం జరిగిందని గుర్తు చేసింది. సింగయ్య మృతి వివరాలు అందజేయాలని పోలీసులకు నోటీసులు జారీ చేసింది. ఈ మేరకు శుక్రవారం జస్టిస్ కొనకంటి శ్రీనివాసరెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. నల్లపాడు పోలీసులు నమోదు చేసిన కేసును కొట్టేయాలంటూ జగన్, ఇతరులు వేసిన వ్యాజ్యాల తరపున సీనియర్ న్యాయవాదులు ఎస్ శ్రీరామ్, పొన్నవోలు సుధాకర్ రెడ్డి, చిత్తరవు రఘు ఇతరులు వాదించారు. వేరే వాహనం కింద పడి సింగయ్య మరణించారని ఎస్‌పి ప్రకటించారని, తర్వాత జగన్ ప్రయాణించే వాహనమని చెప్పి కేసు నమోదు చేశారని చెప్పారు. మాజీ ముఖ్యమంత్రికి భద్రత కల్పించకుండా ప్రభుత్వం, పోలీసులు కావాలని వ్యవహారాన్ని గాలికి వదిలేశారని చెప్పారు. పోలీసుల తరపున ఎజి దమ్మాలపాటి శ్రీనివాస్ వాదిస్తూ, కేసు నమోదు వెనుక రాజకీయ ఉద్దేశాలు ఏమీ లేవన్నారు. సింగయ్య కారు కింద పడ్డాడని తెలిసి కూడా వాహనాన్ని ముందుకు పోనిచ్చారని చెప్పారు. సమగ్ర వివరాలతో కౌంటర్ వేస్తామని, వాయిదా వేయాలని కోరారు. వాదనల తర్వాత హైకోర్టు, తదుపరి విచారణను మంగళవారానికి వాయిదా వేసింది.

రిటైర్మెంట్ వయసు పెంచాలి

- ఆశా వర్కర్స్ యూనియన్ డిమాండ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఆశా వర్కర్లకు రిటైర్మెంట్ వయసును 60 నుంచి 62 ఏళ్లకు పెంచాలని, గ్రాట్యుటీ చెల్లింపు, వేతనంతో కూడిన మెటర్నటీ లీవు అమలుకు ఉత్తర్వులు వెంటనే విడుదల చేయాలని ఎపి ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు కుటుంబ సంక్షేమశాఖ కమిషనర్ వీరపాండ్యన్‌కు శుక్రవారం వినతిపత్రాన్ని అందజేశారు. మార్చి ఒకటిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అసెంబ్లీలో స్వయంగా ప్రకటించారని, ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు మాత్రం ఇప్పటి వరకూ జారీ చేయలేదన్నారు.

ఈ ఏడాది మార్చి ఒకటి నుంచి ఎంతో మంది ఆశా వర్కర్లు రిటైర్డు అవ్వడంతో వారంతా నష్టపోవాల్సిన పరిస్థితి నెలకొందని చెప్పారు. ఈ సందర్భంగా కమిషనర్ వీరపాండ్యన్ మాట్లాడుతూ.. ఆశా వర్కర్స్ యూనియన్ వినతిపత్రాన్ని ప్రభుత్వానికి అందజేస్తామని, త్వరలో జిఒ జారీ చేసేలా కృషి చేయనున్నట్లు హామీ ఇచ్చారు.

ఆర్‌టిసి రక్షణ, ఉద్యోగ భద్రతకు ఐక్య ఉద్యమం

- ఎస్‌డబ్ల్యుఎఫ్ రాష్ట్ర సదస్సులో వక్తలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఆర్‌టిసి రక్షణ, ఉద్యోగ భద్రత కోసం అన్ని యూనియన్లు ఐక్యంగా ఉద్యమాలు నిర్వహించాలని ఎస్‌డబ్ల్యుఎఫ్ రాష్ట్ర సదస్సులో పలువురు వక్తలు పేర్కొన్నారు. విజయవాడలోని బాలోత్సవ భవన్‌లో ఉద్యోగ భద్రత సర్క్యులర్ అమలుపై రాష్ట్ర సదస్సును ఎపిఎస్‌ఆర్‌టిసి స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (ఎస్‌డబ్ల్యుఎఫ్) శుక్రవారం నిర్వహించింది. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ.. విద్యుత్ బస్సుల పేరుతో ఆర్‌టిసికి రాష్ట్రంలో ఉన్న 25 వేల ఎకరాల విలువైన ఆస్తులను కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టబోతున్నారని తెలిపారు. ఆర్‌టిసిలో కార్మికుల పాత్రను గుర్తించేందుకు ప్రభుత్వం సిద్ధంగా లేదన్నారు. ఏ పొరపాట్లు జరిగినా అన్నింటికీ ఉద్యోగులనే బాధ్యులను చేస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర లేబర్ కోడ్స్‌ను రాష్ట్రంలో అమలు చేయడానికి సిద్ధమైందన్నారు. పని గంటలను 8 నుంచి 10 గంటలకు పెంచడం, రాత్రి వేళ్లలోనూ మహిళలు విధులు కేటాయించడం వంటి అంశాలకు అనుమతి ఇస్తూ ఇటీవల మంత్రివర్గం నిర్ణయించిందని తెలిపారు. లేబర్ కోడ్స్‌ను వ్యతిరేకిస్తూ వచ్చే నెల 9న చేపట్టిన సమ్మెలో ఆర్‌టిసి కార్మికులు పాల్గొనాలని విజయవంతం చేయాలని కోరారు. ఎస్‌డబ్ల్యుఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.అయ్యప్పరెడ్డి మాట్లాడుతూ.. 1/2019 సర్క్యులర్ అమలు చేయాలని, చేయని నేరాలకు కండక్టర్లు, డ్రైవర్లకు శిక్ష విధించకూడదని కోరారు. జిఒ 70లోని రాజ్యాంగ వ్యతిరేక, కార్మిక ఉద్యోగ వ్యతిరేక అంశాలను, సహజ న్యాయ సూత్రాలకు భిన్నంగా ఉన్న వాటిని సమూల మార్పులు చేయాలని డిమాండ్ చేశారు. విచారణ విధానం పారదర్శకంగా స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన అధికారితో మాత్రమే జరిపించాలని కోరారు. వెయ్యి ఎలక్ట్రికల్ బస్సులు తీసుకువస్తే 5 వేల మంది కార్మికులు ఉద్యోగాలు కోల్పోవాల్సి వస్తుందన్నారు. సంస్థ రక్షణ, ఉద్యోగ భద్రతపై తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. దీనిని సదస్సు ఏకగ్రీవంగా ఆమోదించింది. ఫెడరేషన్ అధ్యక్షులు సుందరయ్య మాట్లాడుతూ.. 1/2019 సర్క్యులర్ రావడానికి ఎస్‌డబ్ల్యుఎఫ్ ఎంతో కృషి చేసిందని, అనేక సార్లు ఎండిని కలిసి సమస్యలు వివరించడంతో అప్పటి ఎండి ఈ సర్క్యులర్ జారీ చేశారని తెలిపారు. ఆర్‌టిసిని ప్రభుత్వంలో విలీనం చేసిన అనంతరం ఈ సర్క్యులర్ అమలు చేయకుండా యాజమాన్యం ఏకపక్షంగా వ్యవహరిస్తోందన్నారు. వేదింపులు, కక్షసాధింపులకు వ్యతిరేకంగా ఆర్‌టిసిలో మరో ఐక్య ఉద్యమం జరగాలని నొక్కి చెప్పారు. గౌరవాధ్యక్షులు ఎస్.కె.జిలాని బాషా మాట్లాడుతూ.. ఉద్యోగ భద్రత కోసం జిఒ 70లో సవరణ, సంస్థ, ఉద్యోగ భద్రత కోసం ఎస్‌డబ్ల్యుఎఫ్ చేయబోయే ఉద్యమాలకు అన్ని యూనియన్లు కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు. ఎస్‌డబ్ల్యుఎఫ్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వి.ఎస్.రావు మాట్లాడుతూ.. కార్మిక చట్టాలను అమలు చేయకుండా ప్రభుత్వాలు నిరంకుశత్వంగా వ్యవహరిస్తున్నాయని తెలిపారు. సంస్థ మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని, ఎలక్ట్రికల్ బస్సులు వచ్చే ఉద్యోగులను ఇతర శాఖలకు పంపడం లేకపోతే ఇంటికి పంపడమో జరుగుతుందన్నారు. సదస్సులో ఫెడరేషన్ ఉప ప్రధాన కార్యదర్శి కట్టా సుబ్రమణ్యం, రాష్ట్ర కోశాధికారి జె.దివాకర్, రాష్ట్ర కార్యదర్శి టి.జి రవిశంకర్, కె.సీతాలక్ష్మీ తదితరులు ప్రసంగించారు. ఫెడరేషన్ కార్యదర్శి టి.పి.ఆర్ దొర, కార్యదర్శి శివకుమార్, ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి నారాయణ, యునైటెడ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు ప్రకాష్, బహుజన వర్కర్స్ రాష్ట్ర నాయకులు సిర్రా శాంసన్ తదితరులు సదస్సులో పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న వి ఉమామహేశ్వరరావు

జులై 9 సమ్మెను విజయవంతం చేయండి

- కార్మిక సంఘాల పిలుపు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

దేశ వ్యాప్తంగా జులై 9న జరిగే సమ్మెను విజయవంతం చేయాలని కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయి. విజయవాడలోని గాంధీనగర్ ప్రెస్‌క్లబ్‌లో రాష్ట్ర కార్మిక సంఘాల ఐక్య వేదిక సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు వి ఉమామహేశ్వరరావు మీడియాతో మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం చెప్పిందే తడవుగా కూటమి ప్రభుత్వం ఉద్యోగులు, కార్మికుల పని గంటలను పెంచుతూ నిర్ణయం తీసుకోవడం సరైంది కాదన్నారు. 8 గంటల పని విధానం కార్మికుల పోరాటాల ఫలితమేనని అన్నారు. యాజమాన్యాలకు సంపద సృష్టించాలనే లక్ష్యంతో పని వేళలను 10 గంటలకు పెంచడం, రాత్రి వేళల్లోనూ మహిళలు విధులు నిర్వహించేందుకు ప్రభుత్వం అనుమతినిచ్చిందన్నారు. ఈ నిర్ణయాలు కార్మికులను, ఉద్యోగులను వెట్టిచాకిరి విధానంలోకి తీసుకెళ్లడమేనన్నారు. ఎఐటియుసి ఉప కార్యదర్శి వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ.. ఎన్నికల ముందు ఒక విధంగా, అధికారంలోకి వచ్చిన అనంతరం మరో విధంగా కూటమి ప్రభుత్వ విధానాలు ఉన్నాయన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు ఇచ్చిన హామీకి నేడు తిలోదకాలు ఇచ్చారని తెలిపారు. హామీలను అమలు చేయకుండా, అన్ని రంగాలను నిర్వీర్యం చేస్తోందన్నారు. ఐఎఫ్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె పోలారి మాట్లాడుతూ.. దేశ వ్యాప్త సమ్మెకు రాష్ట్రంలోని అన్ని విపక్షాలను కలుపుకుని బంద్ రూపం తీసుకోవాలని చెప్పారు. కార్మికులు సమ్మె చేయడమే కాకుండా నిరసన ప్రదర్శనలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఎఐఎఫ్‌టియు (న్యూ) రాష్ట్ర కార్యదర్శి జాస్తి కిషోర్‌బాబు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వానికి కనువిప్పు కలిగేలా సమ్మె విజయవంతం చేయాలని కోరారు. సిఐటియు రాష్ట్ర నాయకులు సుబ్బరావమ్మ మాట్లాడుతూ.. పట్టపగలే మహిళలకు రక్షణ కరువైందని, అలాంటి పరిస్థితుల్లో రాత్రి వేళల్లో విధులు నిర్వహిస్తే రక్షణ ఎలా కల్పిస్తారని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆశా, అంగన్వాడీ తదితర స్కీం వర్కర్లకు ప్రభుత్వ ఉద్యోగుల పేరుతో తల్లికి వందనం ఎగ్గొట్టారని, షరతుల పేరుతో ఇచ్చిన హామీని విస్మరించారని విమర్శించారు. ఈ సమావేశంలో టియుసిఐ రాష్ట్ర అధ్యక్షులు మరీదు ప్రసాద్‌బాబు, హచ్‌ఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు త్రినాథ్ కుమార్, ఎఐటియుసి నగర కార్యదర్శి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

నగదు బదిలీ ఆలోచనను విరమించుకోకుంటే జులై 9 నుంచి ఆందోళనలు

- వ్యవసాయ కార్మిక సంఘం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

అన్నార్థుల ఆకలి తీర్చే ఆహార భద్రతను నిర్వీర్యం చేసే నగదు బదిలీ ఆలోచనను రాష్ట్ర ప్రభుత్వం విరమించుకోవాలని, లేనిపక్షంలో జులై 9 నుంచి రాష్ట్ర వ్యాప్త ఆందోళనలు చేపడతామని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ప్రజా పంపిణీ వ్యవస్థ నుంచి 14 రకాల నిత్యావసర వస్తువులు అందించాలని సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దడాల సుబ్బారావు, వి వెంకటేశ్వర్లు శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. రాష్ట్రంలో 1.46 కోట్లకుపైగా కార్డుదారులు ఉన్నారని, నూటికి 70 శాతం పేదలు రేషన్ బియ్యం, కందిపప్పు, పంచదార వినియోగిస్తున్నారని తెలిపారు. పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరల వల్ల పేదలకు ప్రజా పంపిణీ ఒక జీవనాధారమన్నారు. ఇంతటి ప్రాధాన్యత కలిగిన ప్రజా పంపిణీ వ్యవస్థలో రేషన్ స్థానంలో నగదు బదిలీ ప్రవేశపెట్టడం సరైంది కాదన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం గ్యాస్ సబ్సిడీని నగదు బదిలీ విధానంలో రద్దు చేసిందో, అదే విధంగా కూటమి ప్రభుత్వం సబ్సిడీలను రద్దు చేయడానికే ఈ కుట్ర చేస్తోందని తెలిపారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- ఎపి ఫెడరేషన్ ఆఫ్ ఐఎల్‌టిడి వర్కర్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

చీరాలలోని ఇండియన్ లీఫ్ టుబాకో డెవలప్‌మెంట్ డివిజన్ (ఐఎల్‌టిడి) కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఎపి ఫెడరేషన్ ఆఫ్ ఐఎల్‌టిడి వర్కర్స్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు విజయవాడలోని కార్మిక శాఖ కమిషనర్ ఎంవి శేషగిరి బాబును ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గోసాల సుధాకర్, కె ధనలక్ష్మి, ఉపాధ్యక్షులు తిరుమలరావు శుక్రవారం కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. చీరాల ఐఎల్‌టిడి కంపెనీలో కార్మికుల సమస్యలపై యాజమాన్యం పక్షపాత వైఖరిని విడనాడాలని కోరారు. గత ఏప్రిల్‌లో ప్రారంభమైన లైన్ 2 ప్లాంట్‌కు సంబంధించిన క్యాజువల్స్‌గా తీసుకున్న 120 మందికి ఏప్రిల్ 9వ తేదీ నుంచి క్లాస్ బి కార్మికుల జీతాలకు సంబంధించిన ఎరియర్స్ చెల్లించాలని, ప్రస్తుతం ఖాళీగా ఉన్న 9 క్లాస్ బి పోస్టుల్లో సీనియర్స్‌గా ఉన్న క్యాజువల్స్‌కు పదోన్నతి కల్పించాలని డిమాండ్ చేశారు. క్యాజువల్స్‌ను క్లాస్ బి కార్మికులుగా పరిగణిస్తూ యాజమాన్యం ఈ నెల 24వ తేదీ వేసిన బోర్డులో ఉన్న లోపాలను సరిదిద్దాలని, 12 శాతం అబ్సెంటిజమ్ కవరేజీ నిమిత్తం బదిలీ బోర్డును వెంటనే ఏర్పాటు చేసేటట్లు యాజమాన్యానికి తగిన ఆదేశాలు ఇవ్వాలని కార్మికశాఖ కమిషనర్‌ను కోరారు. ఈ సందర్భంగా కమిషనర్ శేషగిరిబాబు కార్మికుల సమస్యల పరిష్కారానికి గుంటూరు జెసిఎల్‌కు తగిన సూచనలు చేస్తామని హామీ ఇచ్చారు.

ప్రజారోగ్య విభాగం డైరెక్టర్‌గా పద్మ శశిధర్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ప్రజారోగ్య, కుటుంబ సంక్షేమ విభాగం నూతన డైరెక్టర్ (డిపిహెచ్)గా పద్మ శశిధర్ నియమితులయ్యారు. రాజమహేంద్రవరంలో రీజనల్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న ఆమెను ప్రస్తుతం డిపిహెచ్‌గా పనిచేస్తున్న పద్మావతి స్థానంలో నియమించారు. పరిపాలన అవసరాల మేరకు వచ్చిన బదిలీ ప్రతిపాదనల్లో భాగంగా ఈ నియామకాన్ని వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆమోదం తెలిపారని శుక్రవారం మంత్రి కార్యాలయం వెల్లడించింది. తక్కువ వైద్య సిబ్బంది ఉన్న కొన్ని ఆస్పత్రుల్లో తగు స్థాయిలో వైద్య సేవల కొనసాగింపు, వైద్య విద్యా బోధన అవసరాలు, పాలన సౌలభ్యం నిమిత్తం ఇటీవల జరిగిన బదిలీలకు అదనంగా మరో 33 మంది వైద్య సిబ్బంది బదిలీలకు మంత్రి ఆమోదించారని పేర్కొంది.

క్రీడాభివృద్ధికి కృషి

- మంత్రి రామ్‌ప్రసాద్ రెడ్డి
- శాప్ డైరెక్టర్లతో ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో క్రీడల అభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రామ్‌ప్రసాద్ రెడ్డి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ (శాప్) బోర్డు సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో శుక్రవారం జరిగింది. సభ్యులుగా నియమితులైన కె జగదీశ్వరి, రజిని, పేరం రవీంద్రనాథ్, పిబివిఎస్ఎన్ రాజు, ఎస్ సంతోష్ కుమార్, బొమ్మినేని శివ, ఎం రమణారావు, ఎమ్‌డి రమేష్‌కుమార్‌తో మంత్రి ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. రాజకీయాలకు తావులేకుండా ప్రభుత్వం క్రీడలను ప్రణాళికబద్ధంగా ముందుకు తీసుకెళ్తోందన్నారు.

ప్రభుత్వం ప్రకటించిన మెగా డిఎస్‌సిలో భాగంగా రాజకీయ ప్రమేయం లేకుండా స్పోర్ట్స్ కోటా కింద 421 ఉద్యోగాలు కల్పిస్తున్న ఘనత తమ ప్రభుత్వానికి దక్కుతుందని చెప్పారు. శాప్, ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ కలిసి గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు చర్యలు చేపడతామని తెలిపారు. ఎంపి కేశినేని చిన్ని మాట్లాడుతూ.. అమరావతి వేదికగా 2,500 ఎకరాల్లో అత్యద్భుతమైన స్పోర్ట్స్ సిటీని నిర్మించేందుకు ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని చెప్పారు. క్రీడల్లో రాజకీయాలు వద్దని, క్రీడా సంఘాలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నక్కా ఆనంద్ బాబు, గ్రంథాలయ సంస్థ పరిషత్ చైర్మన్ జి కోటేశ్వరరావు, ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ డి రాకేష్, అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ పీలా గోవింద్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం శాప్ బోర్డు సమావేశం శాప్ కార్యాలయంలో జరిగింది. క్రీడాకారుల అభివృద్ధి కోసం స్పోర్ట్స్ డెవలప్‌మెంట్ ఫండ్ ట్రస్ట్ ఏర్పాటుకు బోర్డు ప్రతిపాదించింది.

చదువుకోవాలంటే పడవెక్కాల్సిందే

- ప్రమాదమని తెలిసినా తప్పని పరిస్థితి
- అల్లూరి జిల్లా గిరి విద్యార్థుల విద్యపై నేటికీ ప్రభుత్వాల నిర్లక్ష్యం

ప్రజాశక్తి - అనంతగిరి (అల్లూరి జిల్లా)

ఉదయాన్నే పాఠశాలలకు స్కూలు బస్సులో‌నో, ఆటోలోనో, బండిమీదో, మరీ దగ్గరి ప్రదేశమైతే కాలినడకనో వెళ్తున్న విద్యార్థులను చూస్తుంటాం. వారి చేతిలో పుస్తకాల బ్యాగులు, టిఫిన్ బాక్సులు ఉంటాయి. కానీ అల్లూరి జిల్లాలోని అనంతగిరి మండలం పినకోట పంచాయతీ పరిధి సోలబొంగు గ్రామ గిరి విద్యార్థులది దీనికి భిన్నమైన పరిస్థితి. ఆ గ్రామ పిల్లలు రైవాడ జలాశయాన్ని పడవపై దాటుకుని అనకాపల్లి జిల్లా దేవరాపల్లి మండలం తామరబ్బలోని ఎంపిపి పాఠశాలకు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని ప్రయాణించాల్సిందే. సోలబొంగులో 22 మంది బడి ఈడు పిల్లలుంటే అందులో 12 మంది మాత్రమే పాఠశాలకు వెళ్తున్నారు. రైవాడ రిజర్వాయరు అనకాపల్లి జిల్లాకు ఒక వైపు ఉంటే రిజర్వాయరుకు మరోవైపు అల్లూరి సీతారామరాజు జిల్లాలోని సోలబొంగు గ్రామం ఉంది. పడవ ఎక్కింది మొదలు తిరిగి ఒడ్డుకు చేరేదాకా బితుకుబితుకుమంటూ రానుపోనూ సుమారు ఆరు కిలోమీటర్లు విద్యార్థులు ప్రయాణాలు సాగిస్తున్నారు. వారి తల్లిదండ్రుల్లో నిత్యం ఆందోళన నెలకొంటోంది. గ్రామంలో పాఠశాల లేకపోవడంతో తమ పిల్లలను ప్రతిరోజూ అనకాపల్లి జిల్లాలోని తామరబ్బకు పంపిస్తున్నామని వారు చెబుతున్నారు.

కాలినడకన సుదూర ప్రాంతాలకు

అనంతగిరి మండలంలోని గుమ్మ పంచాయతీ పరిధి కల్యాణగుమ్మి, కడరేవు సహా మరో రెండు చిన్న గ్రామాల్లోని 35 మంది విద్యార్థులది ఇదే పరిస్థితే. వీరు తమ ప్రాంతాల నుంచి అనకాపల్లి జిల్లా దేవరాపల్లి మండలం బోడిగరువు పాఠశాలకు కొండలు, గుట్టలు, గెడ్డలు దాటి ఆరు కిలోమీటర్ల మేర రోజూ ప్రయాణించి చదువులు సాగిస్తున్నారు. పైన తెలిపిన సోలబొంగు, కల్యాణగుమ్మి, కడరేవు గ్రామాలకు చెందిన వారికి కడరేవులో ప్రత్యామ్నాయ పాఠశాల ఏర్పాటు చేస్తే సమస్య పరిష్కారమవుతుందని విద్యార్థుల తల్లిదండ్రులు చెబుతున్నారు. అనంతగిరి మండల కేంద్ర పరిధిలోని పాతకోట, మాలింగవలస గ్రామాలకు చెందిన 20 మంది విద్యార్థులు నాలుగు కిలోమీటర్ల దూరం నడిచి పెద్దూరు పాఠశాలకు వెళ్తున్నారు. అలాగే తేనెపుట్టు, నందిగుమ్మి, మద్దిగరువు గ్రామాలకు చెందిన 20 మంది మూడు కిలోమీటర్ల దూరంలోని రేగం పాఠశాలకు వెళ్తున్నారు. వాలసి పంచాయతీ పరిధి సీమగెడ్డ, పుట్టపాడు, తెల్లరప్పాడు, బొడ్డపాడు గ్రామాలకు చెందిన 40 మందికిపైగా విద్యార్థులు ఐదు కిలోమీటర్ల దూరం మేర నడిచి రాయపాడు పాఠశాలకు వెళ్తున్నారు. సుదూర నడక ప్రయాణాన్ని కొనసాగించలేక కొంత మంది విద్యార్థులు మధ్యలోనే చదువును ఆపేస్తున్నారు.

ఎన్నికల నాటికి విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తాం!

- విశాఖలో సూపర్ ఇసిబిసి కేంద్రం ప్రారంభోత్సవంలో మంత్రి రవికుమార్

సూపర్ ఇసిబిసి కేంద్రం ప్రారంభోత్సవ శిలాఫలకం వద్ద మంత్రి గొట్టిపాటి రవికుమార్ తదితరులు

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో/ మధురవాడ

విద్యుత్ ఛార్జీలు పెంచే ఆలోచన టిడిపి కూటమి ప్రభుత్వానికి లేదని, వచ్చే సాధారణ ఎన్నికల నాటికి ఛార్జీలను తగ్గించడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నామని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. ఎపిఇపిడిసిఎల్ ఆధ్వర్యంలో సాగర్‌నగర్‌లో రూ.14 కోట్ల వ్యయంతో నిర్మించిన సూపర్ ఇసిబిసి భవనాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. విద్యుత్ ఉద్యోగుల శిక్షణ కోసం ప్రత్యేకంగా నిర్మించిన ఈ భవనం దేశంలోనే అత్యుత్తమ శిక్షణ కేంద్రంగా నిలుస్తుందని ఆకాంక్షించారు. ఇసిబిసి నిబంధనలకు అనుగుణంగా నిర్మించిన ఈ భవనం ద్వారా సుమారు 40 శాతానికిపైగా విద్యుత్ ఈ భవనంలో ఆదా అవుతుండటం గొప్ప విషయమన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన 75 సంవత్సరాలు దాటిన తరువాత కూడా ఇంత వరకూ విద్యుత్ సౌకర్యం లేని తండాలు, చెంచు గూడేలకు రూ.120 కోట్ల వ్యయంతో విద్యుత్ అందించినట్లు తెలిపారు. విద్యుత్ స్తంభాలు, లైన్లు వేయలేని టైగర్ రిజర్వ్ ప్రాంతాల్లోని నివాసితులకు సోలర్ ప్యానెల్స్, బ్యాటరీ స్టోరేజ్ పద్ధతులలో నిరంతర విద్యుత్ అందిస్తున్నామన్నారు. 24 గంటలూ నాణ్యమైన గ్రీన్ ఎనర్జీని రాష్ట్ర ప్రజలకు అందించే లక్ష్యంతో ముందుకెళ్తున్నట్లు చెప్పారు.

కేంద్ర ప్రభుత్వ సహకారంతో 20 లక్షల సోలార్ విద్యుత్ కనెక్షన్లను ఇవ్వడానికి ప్రయత్నిస్తున్నట్లు వివరించారు. ప్రతి నియోజకవర్గంలో కనీసం పది వేల సోలార్ విద్యుత్ కనెక్షన్లు ఇచ్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, ఎంపి ఎం.శ్రీభరత్, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, ఎపిఇపిడిసిఎల్ సిఎమ్‌డి ఐ.పృథ్వీ తేజ్ పాల్గొన్నారు.

అయేషా హత్యపై సిబిఐ నివేదికను కింది కోర్టులో తీసుకోండి

- తల్లిదండ్రులకు హైకోర్టు ఆదేశం

ప్రజాశక్తి-అమరావతి

హత్య కేసులో సిబిఐ దాఖలు చేసి తుది నివేదిక కోసం కింది కోర్టును ఆశ్రయించాలని అయేషా మీరా తల్లిదండ్రులను హైకోర్టు ఆదేశించింది. తుది నివేదిక ఇచ్చేలా సిబిఐకి ఉత్తర్వులు జారీ చేయాలంటూ అయేషా తల్లిదండ్రులు వేసిన అనుబంధ పిటిషన్‌పై సిబిఐ కౌంటర్ దాఖలు చేసింది. దీంతో విచారణ వచ్చే నెల 4కి వాయిదా వేస్తూ జస్టిస్ సత్తి సుబ్బారెడ్డి శుక్రవారం ఆదేశాలిచ్చారు. బి-ఫార్మసీ విద్యార్థిని అయేషా మీరా విజయవాడ, ఇబ్రహీంపట్నంలోని ఓ ప్రైవేటు హాస్టల్‌లో 2007 డిసెంబర్ 27న హత్యకు గురయ్యారు. ఈ వ్యవహారంపై కేసు నమోదు చేసిన పోలీసులు పిడతల సత్యంబాబును నిందితుడిగా చేర్చారు. విజయవాడ మహిళా సెషన్స్ కోర్టు సత్యంబాబుకు జీవిత ఖైదు, అత్యాచార నేరం కింద పదేళ్ల జైలుశిక్ష విధిస్తూ 2010 సెప్టెంబర్లో తీర్పు ఇచ్చింది. ఈ తీర్పును సవాల్ చేస్తూ సత్యంబాబు 2010 అక్టోబర్‌లో దాఖలు చేసిన అప్పీల్‌ను హైకోర్టు ఆమోదిస్తూ సత్యంబాబును నిర్దోషిగా ప్రకటించింది. ఈ మేరకు 2017 మార్చి 31న తీర్పు ఇచ్చింది. ఆ తరువాత అయేషా మీరా తల్లిదండ్రులు వేసిన వ్యాజ్యంలో కేసు దర్యాప్తును సిబిఐకి అప్పగించాలని పిటిషన్‌ను 2018లో దాఖలు చేశారు. సిబిఐ దర్యాప్తును పూర్తి చేసి ఇటీవల హైకోర్టుకు నివేదించింది. ఈ నివేదిక కావాలని అయేషా తల్లిదండ్రులు వేసిన పిటిషన్‌పై విచారణను వాయిదా వేసింది.

ఎస్‌పి స్టేట్‌మెంట్ ఎలా మార్చారు?

- వైసిపి ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

గుంటూరు జిల్లాలో సింగయ్య మరణంపై ఎస్‌పి స్టేట్‌మెంట్ ఎలా మార్చారని వైసిపి ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ప్రశ్నించారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. తొలుత జగన్ కాన్వాయ్‌లో లేనికారు గుద్దిందని చెప్పిన ఎస్‌పి మూడు రోజుల తరువాత స్టేట్‌మెంట్ మార్చారని, అలా ఎందుకు చేశారని ప్రశ్నించారు. సోషల్ మీడియాలో వైరల్ అయిన వీడియో నిజమైనదేనా, ఫోరెన్సిక్ నిపుణులతో నిర్ధారించుకున్నారా? అని ప్రశ్నించారు. పంచనామా, ప్రత్యక్ష సాక్షుల వాంగ్మూలాలకు భిన్నంగా కేసు ఎలా నమోదు చేశారో అర్థం కావడం లేదని తెలిపారు. ఎస్‌పి మాట మార్చడం వెనుక సిఎం చంద్రబాబు పన్నిన కుట్ర ఉందని అన్నారు.

ఎన్నికల హామీలపై నిలదీద్దాం : వైసిపి

ప్రజాశక్తి-బుక్కరాయసముద్రం

ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా చంద్రబాబు నాయుడు మోసం చేస్తున్నారని, దీనిపై నిలదీయాలని ప్రజలను వైసిపి నాయకులు సజ్జల రామకృష్ణారెడ్డి కోరారు. రాజంపేట ఎంపి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డితో కలిసి అనంతపురం జిల్లా బుక్కరాయసముద్రం మండలం కేంద్రంలో పర్యటించారు. బుక్కరాయసముద్రంలో వైసిపి కార్యాలయాన్ని ప్రారంభించారు. 'రీకాలింగ్‌బాబు' మేనిఫెస్టోను ఆవిష్కరించారు. సజ్జల మాట్లాడుతూ.. రీకాలింగ్ చంద్రబాబు పేరిట చేపట్టిన కార్యక్రమంలో క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేస్తే చంద్రబాబు మ్యానిఫెస్టోను గుర్తుకు తెస్తూ.. కుటుంబానికి ఎంత మోసం జరిగిందో తెలుసుకోవాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లా వైసిపి అధ్యక్షులు ఉష శ్రీచరణ్, అనంత వెంకటరామిరెడ్డి, శింగనమల నియోజకర్గం సమన్వయకర్త సాకే శైలజనాథ్, గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు.

మెర్సిడజ్ బెంజ్ నుంచి ఎఎంజి జిటి 63

- ధర రూ.3 కోట్లు

న్యూఢిల్లీ : లగ్జరీ కార్ల తయారీ కంపెనీ మెర్సిడజ్ బెంజ్ కొత్తగా ఎఎంజి జిటి 63, జిటి 63 ప్రో‌ను భారత మార్కెట్లోకి విడుదల చేసింది. వీటి ప్రారంభ ధరలను రూ.3 కోట్లుగా నిర్ణయించింది. ఎవరైతే వేగం, స్టైల్, పనితీరును ప్రేమిస్తారో వారి కోసం ఈ మోడళ్లను ఆవిష్కరించామని మెర్సిడజ్ బెంజ్ ఇండియా ఎండి, సిఇఒ సంతోష్ అయ్యర్ పేర్కొన్నారు. కేవలం 3.2 సెకన్లలోనే 100 కిలోమీటర్ల వేగాన్ని పుంజుకుంటుందని.. గంటకు 315 కిలోమీటర్లు ప్రయాణించగల సామర్థ్యం వీటి సొంతమన్నారు.

కడప 'ఉక్కు' హామీ గాలికి!

- జూన్ 12 పనులు చేపడతాం
- టిడిపి మహానాడులో సిఎం హామీ
- నేటికీ అతిగతీ లేదు
- రూ.500 కోట్ల బకాయి చెల్లింపులూ పట్టని వైనం

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

వైఎస్ఆర్ కడప జిల్లా జమ్మలమడుగు నియోజకవర్గంలోని పెద్దదండ్లూరు- సున్నపురాళ్లపల్లి సమీపంలోని ఏర్పాటు చేసిన స్థలంలోనే జెఎస్‌డబ్ల్యూ ఆధ్వర్యంలో జూన్ 12న ఉక్కు పరిశ్రమ పనులు చేపడతామని టిడిపి జాతీయ అధ్యక్షుని హోదాలో 2025 మే 27, 28, 29వ తేదీల్లో కడప వేదికగా టిడిపి రాష్ట్ర మహానాడు చివరి రోజున నిర్వహించిన సభలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు హామీనిచ్చారు. మీడియా చిట్‌చాట్‌లోనూ మంత్రి లోకేష్ ఇదే విషయాన్ని చెప్పారు. అయితే తండ్రీకొడుకులు ఇచ్చిన గడువు ముగిసినప్పటికీ ఉక్కు నిర్మాణ పనుల్లో ఎటువంటి పురోగతి లేదు.

కడప జిల్లాలో సెయిల్ ఆధ్వర్యంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేస్తామన్న రాష్ట్ర విభజన చట్టంలో పేర్కొన్న హామీ అమలులో అంతులేని నిర్లక్ష్యం రాజ్య మేలుతోంది. 2014 సార్వత్రిక ఎన్నికల అనంతరం అధికారంలోకి వచ్చిన కేంద్రంలోని ఎన్‌డిఎ సర్కారు ఫీజుబులిటీ లేదనే పేరుతో డ్రామాలు ఆడిన సంగతి తెలిసిందే. ప్రభుత్వమే ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేస్తుందనే పేరుతో 2018 ఫిబ్రవరిలో జమ్మలమడుగు నియోజకవర్గం మైలవరం మండలం కంబాలదిన్నెలో అప్పటి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. 2019 సార్వత్రిక ఎన్నికల అనంతరం రాష్ట్రంలో వైసిపి అధికారంలోకి వచ్చింది. అనంతరం జిల్లాలోని జమ్మలమడుగు నియోజకవర్గం పెద్దదండ్లూరు- సున్నపురాళ్లపల్లి సమీపంలోని 3,200 ఎకరాల్లో వైఎస్ఆర్ స్టీల్ కార్పొరేషన్ అప్పటి వైసిపి సర్కారు శంకుస్థాపన చేసింది. అనంతరం దేశంలోనే ప్రముఖ ఉక్కు దిగ్గజ కంపెనీల్లో ఒకటైన జెఎస్‌డబ్ల్యూ ఆధ్వర్యంలో రూ.15 వేల కోట్ల వ్యయంతో ఉక్కు పరిశ్రమ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి కూటమి సర్కారు అధికారంలోకి వచ్చింది. వైసిపి సర్కారు హయాంలోని రూ.500 కోట్ల బడ్జెట్‌తో చేపట్టిన మౌలిక వసతుల నిర్మాణ పనుల్లో భాగమైన రూ.13 కోట్లతో చేపట్టిన 7.5 కిలోమీటర్ల రహదారి పనులకుగానూ 6.5 కిలోమీటర్ల మేర పూర్తి చేసిన ఫార్మేషన్ రోడ్డు పనులకు, కాంపౌండ్‌వాల్ నిర్మాణ పనులకు, నీటి సంపుల నిర్మాణ పనులకు, రైల్వేలైన్, రూ.150 కోట్లతో బ్రహ్మసాగర్ రిజర్వాయర్ నుంచి చేపట్టిన నీటి సరఫరా పైప్‌లైన్ పనులకు, ఎస్‌ఎస్ ట్యాంకుల నిర్మాణ పనులకు బిల్లుల చెల్లింపులకు నోచుకోలేదు. ఒకవైపు పెండింగ్ బకాయిలు, మరోవైపు రాజకీయ చిత్తశుద్ధి లోపించిన నేపథ్యంలో ఉక్కు పరిశ్రమ నిర్మాణ పనుల్లో పురోగతి కనిపించలేదు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీ అమలుకు చిత్తశుద్ధితో కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

సెయిల్ ఆధ్వర్యంలోనే 'ఉక్కు'ను ఏర్పాటు చేయాలి

సెయిల్ ఆధ్వర్యంలోనే కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేయాలి. కేంద్రంలోని ఎన్‌డిఎ సర్కారు మనుగడ టిడిపి, జనసేన పార్టీలపై ఆధారపడిన నేపథ్యంలో రాష్ట్రానికే జీవనాడిగా మారిన ఉక్కు పరిశ్రమ ఏర్పాటు పనుల్ని వేగవంతం చేయాలి.

- వీరనాల శివకుమార్, డివైఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి, కడప

పర్యాటక ప్రాజెక్టుల అభివృద్ధికి సహకరించాలి

- కేంద్ర మంత్రికి ఎపి ఛాంబర్స్ వినతి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఆంధ్రప్రదేశ్‌లో పర్యాటక ప్రాజెక్టుల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సంపూర్ణంగా సహకరించాలని కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్‌ను ఎపి ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ ఫెడరేషన్ కోరింది. శుక్రవారం మంత్రిని కలిసిన ఫెడరేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి భాస్కరరావు, బి రాజశేఖర్ రాష్ట్రంలో పర్యాటకాభివృద్ధికి ఉన్న అవకాశాలను మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా పలు ప్రతిపాదనలను మంత్రికి అందించారు. సుదీర్ఘ తీరప్రాంతం, సాంస్కృతిక వారసత్వం, ఆధ్యాత్మిక పర్యాటక క్షేత్రాలు ఎపిని దేశంలో ఒక ముఖ్యమైన కేంద్రంగా తీర్చిదిద్దుతాయని తెలిపారు. సూర్యలంక, ఓడరేవు మధ్య కోస్టల్ బీచ్ కారిడార్‌ను అభివృద్ధి చేయాలని సూచించారు. 10 కిలోమీటర్ల తీర ప్రాంతంలో ఇప్పటికే 50 వరకూ రిసార్టులు ఉన్నాయని, బీచ్‌రోడ్డు వేస్తే మరోగోవాలా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. విశాఖపట్నాన్ని గేట్‌వే ఆఫ్ ఎపిగా తీర్చిదిద్దాలని, ఎయిర్‌పోర్టుకు ఓపెన్ స్కైపాలసీ రూపొందిస్తే పర్యాటకుల రాక పెరుగుతుందని వివరించారు. గోవా కోవలం బీచ్‌తోపాటు విశాఖపట్నం బీచ్‌కు బీచ్ డెస్టినేషన్ హోదా కల్పించాలని కోరారు. బీచ్ ఫ్రంట్ టూరిజం డెస్టినేషన్‌గా మచిలీపట్నం బీచ్‌ను తీర్చిదిద్దాలన్నారు. విజయవాడలో ఇంద్ర కీలాద్రి బెరంపార్కు, అమరావతి ప్రాంతంతో అనుసంధానిస్తూ రివర్‌ఫ్రంట్ మెగా టూరిజం హబ్‌ను అభివృద్ధి చేయాలని సూచించారు. భీమిలి, భోగాపురం, కోనసీమ అగ్రిటూరిజం ఏర్పాటు చేయాలని కోరారు.

రాయలసీమ నీటి హక్కులకు ప్రమాదకరం

- బనకచర్లపై ముఖ్యమంత్రికి నిపుణుల లేఖ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

బనకచర్ల క్రాస్ రెగ్యులేటర్‌తో ముడిపెట్టే పోలవరం-బనకచర్ల పథకం కృష్ణా జలాలపై ఆంధ్రప్రదేశ్ హక్కులకు మరీ ప్రత్యేకంగా కరువు పీడిత రాయలసీమ నీటి హక్కులకు ప్రమాదకారిగా పరిణమిస్తుందని పలువురు నీటిపారుదల రంగ నిపుణులు పేర్కొన్నారు. దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు మాజీ డిజిపి ఎబి వెంకటేశ్వరరావు, తుంగా లక్ష్మీనారాయణ, కె పాపారావు, అక్కినేని భవానీ ప్రసాద్ ఉమ్మడిగా శుక్రవారం లేఖ రాశారు. పోలవరం-బనకచర్ల అత్యంత కీలకమైన ప్రాజెక్టని, వాటిపై ప్రభుత్వం ప్రతిపక్ష పార్టీలు, ప్రజా సంఘాలు, ఆయా రంగాలకు చెందిన నిపుణులు, అధ్యయనకారులతో సమావేశం ఏర్పాటుచేసి అభిప్రాయం కూడా తీసుకోవడం లేదని తెలిపారు. ప్రతినిధి బృందంగా సిఎంను కలిసి వివరిద్దామని అనుకున్నా అనుమతినివ్వడం లేదని పేర్కొన్నారు. బనచకర్ల ప్రాజెక్టు నిర్మాణంపై తగు జాగ్రత్తలు తీసుకోకపోతే ఎపి జల హక్కులకు నష్టం వస్తుందని తెలిపారు. తెలుగుగంగ నిర్మాణం అత్యధిక భాగం పూర్తికావడంతో బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్ 25 టిఎంసిల కృష్ణా జలాలను కేటాయించిందని తెలిపారు. 40 టిఎంసిల మిగులు జలాలతో నిర్మిస్తున్న హంద్రీ నీవా సుజల స్రవంతి, 38 టిఎంసిలతో చేపట్టిన గాలేరు నగరికి ఎపి పునర్వ్యవస్థీకరణ చట్టం రక్షణ కల్పించిందని తెలిపారు. వాటిని వెంటనే పూర్తి చేయాలని కోరారు. శ్రీశైలం రిజర్వాయర్‌కు వరద ప్రవాహ రోజులు తగ్గిన నేపథ్యంలో హంద్రీనీవా కాలువను 6,100 క్యూసెక్కుల సామర్థ్యంతో విస్తరించేందుకు గతంలో పరిపాలనా అనుమతులు ఇచ్చారని, ప్రస్తుతం ప్రధాన కాలువ విస్తరణ చేయకుండానే లైనింగ్ పనులు చేస్తున్నారని పేర్కొన్నారు. లైనింగ్ చేయడం మంచిదే అయినా భవిష్యత్‌లో విస్తరించాలంటే కాలువ గట్టును పగలకొట్టాల్సి వస్తుందని పేర్కొన్నారు. ప్రజాధనం వృథా అవుతుందని పేర్కొన్నారు. కడప కోడూరు భాగం నిర్మాణాన్ని పూర్తిగా అటకెక్కించారని పేర్కొన్నారు. శ్రీశైలం కుడి బ్రాంచి కాలువకు గుండెకాయ లాంటి గోరకల్లు నిర్మాణాన్ని అసంపూర్తిగా, నాసిరకంగా చేయడంతో గరిష్టస్థాయిలో నీటి నిల్వ చేయలేని దుస్థితి నెలకొన్నదని పేర్కొన్నారు. రిజర్వాయరు ప్రమాదపుటంచున ఉందన్న వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయని తెలిపారు. వినియోగంలో ఉన్న పురాతన ప్రాజెక్టు రిపేర్లు కూడా పూర్తి కాలేదన్నారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పథకం, వంశధార ప్రాజెక్టులు, నాగావళి అనుసంధానం, తోటపల్లి బ్యారేజీ నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని కోరారు.

గోదావరి బనకచర్ల పథకం కృష్ణా జలాల హక్కులకు ప్రమాదం తెచ్చిపెట్టేదిగా ఉందని భావిస్తున్నామని వివరించారు. గతంలో పోలవరం కాలువలో బుడమేరు నీరు ఎగదన్ని విజయవాడ మునిగిపోయిందని, అటువంటి విపత్తులు రాకుండా చూడాలని కోరారు. తెలంగాణ రాష్ట్రానికి కృష్ణానది జలాల్లో 500 టిఎంసిలు, గోదావరి జలాల్లో 1000 టిఎంసిలు కేటాయించాలంటూ అక్కడి ముఖ్యమంత్రి చేసిన డిమాండ్‌ను తిరస్కరించేలా కేంద్రాన్ని కోరాలని విజ్ఞప్తి చేశారు.

జెఎస్‌డబ్ల్యు పెయింట్స్ చేతికి అక్జోనోబెల్

న్యూఢిల్లీ : అక్జో నోబెల్ ఇండియాలోని మెజారిటీ వాటాను జెఎస్‌డబ్ల్యు పెయింట్స్ స్వాధీనం చేసుకోనుంది. అక్జో నోబెల్ ఇండియాలో 74.76 శాతం వాటాను రూ.8,986 కోట్లతో కొనుగోలు చేయడానికి ఒప్పందం కుదిరింది. దీంతో జెఎస్‌డబ్ల్యు పెయింట్స్ ఈ రంగంలో మరింత విస్తరించడానికి దోహదం చేయనుంది. ఈ ఒప్పందం తర్వాత అక్జో నోబెల్ కంపెనీ నుంచి డచ్ ప్రమోటర్లు పూర్తిగా వైదొలగనున్నారు. ఈ కొనుగోలుకు రెగ్యులేటరీ అనుమతులు లభించాల్సి ఉంది. 2019లో జెఎస్‌డబ్ల్యు గ్రూప్ పెయింట్స్ వ్యాపారంలోకి ప్రవేశించింది. అనాతి కాలంలోనే మార్కెట్‌లో గుర్తింపును తెచ్చుకుంది.

భారత్‌లో పెయింటింగ్స్, కోటింగ్స్ వ్యాపారం వేగంగా అభివృద్ధి చెందుతోందని.. తమ సంస్థ కూడా త్వరితగతిన వ్యాపార విస్తరణ చేసే సంస్థల్లో ఉందని జెఎస్‌డబ్ల్యు పెయింట్స్ ఎండి పార్థ్ జిందాల్ పేర్కొన్నారు.

దేశంలో అప్రకటిత ఎమర్జెన్సీ

- మోడీ పాలనలో వ్యవస్థలు నిర్వీర్యం
- పిసిసి అధ్యక్షులు వైఎస్ షర్మిల

ప్రజాశక్తి - ఏలూరు సిటీ

దేశంలో గత పదకొండు సంవత్సరాలుగా అప్రకటిత ఎమర్జెన్సీ నడుస్తోందని పిసిసి అధ్యక్షులు వైఎస్ షర్మిల తెలిపారు. ఏలూరులోని నేరెళ్ల రాజా కల్యాణ మండపంలో కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఎమర్జెన్సీ మీద మోడీ నిస్సిగ్గుగా మాట్లాడుతున్నారని, ఆ ఎమర్జెన్సీ కంటే ప్రస్తుత అప్రకటిత ఎమర్జెన్సీతో దేశంలో మొత్తం వ్యవస్థలన్నీ నాశనమయ్యాయని తెలిపారు. గోద్రా, మణిపూర్ ఘటనలకు ఎవరు కారణమని ప్రశ్నించారు. మతం పేరుతో బిజెపి ప్రజల మధ్య చిచ్చు పెడుతోందని, మంటలు పెట్టి చలి కాచుకుంటోందని, ఇది ఎమర్జెన్సీ కాదా? అని నిలదీశారు. దేశ సంపదను అదాని, అంబానికి దోచిపెడుతున్నారని విమర్శించారు. ఇడి, సిబిఐ, ఐటి, ఎన్నికల సంఘం అన్నీ బిజెపి గుప్పెట్లోనే ఉన్నాయని, ఎవరినీ స్వేచ్ఛగా మాట్లాడనివ్వడంలేదని విమర్శించారు. ఒకవేళ మాట్లాడితే అక్రమ కేసులు పెట్టి ప్రతిపక్షాల గొంతు నొక్కుతున్నారని అన్నారు. వైసిపి, బిఆర్ఎస్ లాంటి పార్టీలు కేసులకు భయపడి మోడీ గుప్పెట్లోకి వెళ్లాయని, మీడియాను కూడా గుప్పెట్లో పెట్టుకున్నారని, ఇది కాదా ఎమర్జెన్సీ అని ప్రశ్నించారు. పదకొండేళ్లుగా కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలో ఉండి విభజన హామీలను నెరవేర్చలేదని, రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వకుండా మోసం చేసిందని, పోలవరం ప్రాజెక్టు ఎత్తు తగ్గించి అన్యాయం చేస్తుందని తెలిపారు. మోడీకి యోగా మీద ఉన్న శ్రద్ధ రాష్ట్ర ప్రజల మీద లేదని మండిపడ్డారు. టిడిపి, వైసిపి, జనసేన పార్టీలు మోడీకి తొత్తులుగా మారి పని చేస్తున్నాయని విమర్శించారు. విభజన హామీలు నెరవేరాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని తెలిపారు.

విదేశీ మారకం నిల్వల్లో పతనం

- వారంలో 1.02 బిలియన్ల తగ్గుదల
- ఆర్‌బిఐ వెల్లడి

న్యూఢిల్లీ : భారతదేశ విదేశీ మారకం నిల్వల్లో మరోమారు తగ్గుదల చోటు చేసుకుంది. జూన్ 20తో ముగిసిన వారంలో 1.02 బిలియన్ డాలర్లు తగ్గి 697.93 బిలియన్లకు చేరుకున్నాయని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) తెలిపింది. ఇది ఇంతక్రితం వారం నమోదైన 698.95 బిలియన్లతో పోల్చితే తగ్గుదలను సూచిస్తుందని పేర్కొంది. ఈ తగ్గుదల విదేశీ కరెన్సీ ఆస్తుల (ఎఫ్‌సిఎ), బంగారం నిల్వలలో మార్పుల కారణంగా చోటు చేసుకుందని ఆర్‌బిఐ నివేదిక వెల్లడించింది. ఫారెక్స్ నిల్వలలో ప్రధాన భాగం అయినా విదేశీ కరెన్సీ ఆస్తులు 0.89 బిలియన్లు తగ్గి 618.22 బిలియన్లకు చేరుకున్నాయి. ఈ ఆస్తులలో యూరో, యెన్, పౌండ్ వంటి కరెన్సీలు డాలర్‌తో పోలిస్తే విలువలో స్వల్ప హెచ్చు తగ్గులు చెందడం ఈ తగ్గుదలకు కారణం. అదే సమయంలో బంగారం నిల్వలు 0.11 బిలియన్లు తగ్గి 54.76 బిలియన్లకు చేరాయి. స్పెషల్ డ్రాయింగ్ రైట్స్ (ఎస్‌డిఆర్) 0.02 బిలియన్లు తగ్గి 18.14 బిలియన్లకు, అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్)లో భారతదేశ నిల్వలు స్వల్పంగా తగ్గి 4.81 బిలియన్లుగా చోటు చేసుకున్నాయి. "ఫారెక్స్ నిల్వలలో ఈ తగ్గుదల సాధారణ మార్కెట్ హెచ్చుతగ్గుల కారణంగా సంభవించింది. ఇది ఆర్థిక స్థిరత్వంపై పెద్ద ప్రభావం చూపదు." అని ఆర్‌బిఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా తెలిపారు. భారతదేశ ఫారెక్స్ నిల్వలు ఇప్పటికీ దేశ దిగుమతులను సుమారు 14 నెలల పాటు భరించగల స్థాయిలో ఉన్నాయన్నారు. గత కొన్ని నెలలుగా ఫారెక్స్ నిల్వలలో స్వల్ప హెచ్చుతగ్గులు సాధారణమయ్యాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

నాలుగో రోజూ మార్కెట్లలో దూకుడు

ముంబయి : వరుసగా నాలుగో రోజూ భారత మార్కెట్లు పరుగులు పెట్టాయి. కొనుగోళ్ల మద్దతుతో శుక్రవారం బిఎస్‌ఇ సెన్సెక్స్ 303 పాయింట్లు లేదా 0.36 శాతం పెరిగి 84,058కి చేరింది. ఎన్ఎస్ఇ నిఫ్టీ 89 పాయింట్లు లేదా 0.35 శాతం లాభపడి 25,637.80 వద్ద ముగిసింది. నిఫ్టీలో మిడ్‌క్యాప్ 100, స్మాల్ క్యాప్ 100 సూచీలు వరుసగా 0.27 శాతం, 0.91 శాతం చొప్పున రాణించాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు, విదేశీ కొను గోళ్లు కొనసాగుతాయన్న అంచనాలతో మదుపర్లు కొనుగోళ్లకు మొగ్గు చూపారు.

భెల్‌కు అదానీ పవర్ భారీ ఆర్డర్

న్యూఢిల్లీ : ప్రభుత్వ రంగంలోని భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ (భెల్)కు అదానీ పవర్ లిమిటెడ్ నుంచి భారీ ఆర్డర్ దక్కింది. రూ.6,500 కోట్ల విలువైన ఆర్డర్‌ను పొందింది. అదానీ పవర్‌కు చెందిన రాయ్‌పూర్, మిర్జాపూర్‌లోని థర్మల్ పవర్ ప్లాంట్‌ల కోసం 800 మెగావాట్ సామర్థ్యం గల రెండు సూపర్‌క్రిటికల్ థర్మల్ పవర్ యూనిట్‌లను భెల్ తయారు, సరఫరా, నిర్మాణం చేసి ఇవ్వనుంది. ఈ ప్రాజెక్టులు అదానీ పవర్ శక్తి ఉత్పత్తి సామర్థ్యాన్ని మరింత పెంచడంతో పాటు, దేశంలో విద్యుత్ డిమాండ్‌ను తీర్చనుందని ఆ వర్గాలు తెలిపాయి. మరోవైపు ఈ ఆర్డర్ ఒప్పందంలో బాయిలర్లు, టర్బైన్లు, జనరేటర్లు, సంబంధిత ఇతర పరికరాల సరఫరాతో పాటు, వాటి స్థాపన, నిర్వహణ సేవలు కూడా ఉన్నాయి. ఈ ఒప్పందం భెల్‌కు ఆర్థికంగా బలమైన అవకాశంగా మారనుంది. ఇది కంపెనీ ఆదాయాన్ని పెంచడంతో పాటు తన మార్కెట్ స్థానాన్ని బలోపేతం చేస్తుంది. అదానీ పవర్‌తో ఈ భాగస్వామ్యం భెల్ సాంకేతిక నైపుణ్యం, నమ్మకమైన సేవలను మరోసారి రుజువు చేస్తుందని ఆ కంపెనీ అధికారులు పేర్కొన్నారు. ఈ ఆర్డర్ దేశీయ విద్యుత్ రంగంలో స్వదేశీ తయారీని ప్రోత్సహించే లక్ష్యాలకు అనుగుణంగా ఉందన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే ఇంధన భద్రతను మెరుగుపరచడంతో పాటు, స్థానిక ఉపాధి అవకాశాలను కూడా సృష్టించే అవకాశం ఉందన్నారు.

రూ.875 కోట్ల నిధుల సమీకరణలో సిగ్నేచర్ గ్లోబల్

న్యూఢిల్లీ : తమ రుణాన్ని రీఫైనాన్స్ చేయడానికి, వ్యాపారాన్ని విస్తరించడానికి వీలుగా నిధులు సమీకరించాలని నిర్ణయించినట్లు రియల్ ఎస్టేట్ సంస్థ సిగ్నేచర్ గ్లోబల్ వెల్లడించింది. ఇందుకోసం నాన్ కన్వర్టేబుల్ డిబెంచర్లను జారీ చేయడం ద్వారా రూ.875 కోట్ల మేర నిధులు సేకరించడానికి తమ కంపెనీ బోర్డు ఆమోదం తెలిపిందని సిగ్నేచర్ గ్లోబల్ ఛైర్మన్ ప్రదీప్ కుమార్ అగర్వాల్ పేర్కొన్నారు. ప్రస్తుత రుణాన్ని రీఫైనాన్స్ చేయడానికి రూ.450 కోట్లు, మిగిలిన మొత్తాన్ని వ్యాపార వృద్ధికి ఉపయోగించనున్నామన్నారు.

ప్రమాదంలో కాలిపోయిన ఎరువులు, విత్తనాలు, రసాయన ఎరువులు.

ఎరువుల దుకాణంలో షార్ట్ సర్క్యూట్

- ఎరువులు, విత్తనాలు, రసాయన మందులు దగ్ధం

ప్రజాశక్తి - బత్తలపల్లి

శ్రీ సత్యసాయి జిల్లా బత్తలపల్లి మండల కేంద్రంలోని ఓ ఎరువుల దుకాణంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో మంటలు వ్యాపించాయి. ఈ ప్రమాదంలో రూ.మూడు కోట్లు విలువజేసే ఎరువులు, రసాయనిక మందులు బూడిదయ్యాయి. బాధితులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు..మండల కేంద్రంలో మోహన్ ట్రేడర్స్ పేరుతో మోహన్‌రెడ్డి గత 30 సంవత్సరాలుగా ఎరువుల దుకాణం నిర్వహిస్తున్నారు. గురువారం రాత్రి యథావిధిగా దుకాణం మూసివేసి ఇంటికి వెళ్లారు. అర్ధరాత్రి సమయంలో దుకాణం నుంచి పొగలు వస్తుండడంతో గస్తీకి వెళ్లిన పోలీసులు గుర్తించి యజమానికి తెలిపారు. అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను అదుపు చేశారు. ఈ ప్రమాదంలో రూ.మూడు కోట్లు విలువజేసే ఎరువులు, విత్తనాలు, మందులు కాలిపోయాయంటూ బాధితుడు తెలిపారు. ప్రభుత్వం తరుపున ఆదుకుంటామని మంత్రి సత్యకుమార్ యాదవ్ భరోసా ఇచ్చారు.

పాడేరు ఐటిడిఎ ఎదుట ధర్నా చేస్తున్న గిరిజనులు

'పిఎం జన్‌మన్' బిల్లులు చెల్లించాలని గిరిజనుల ధర్నా

ప్రజాశక్తి - పాడేరు టౌన్ (అల్లూరి జిల్లా)

పిఎం జన్‌మన్ గృహ లబ్ధిదారులకు బిల్లు బకాయిలు చెల్లించాలని కోరుతూ ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం అల్లూరి జిల్లాలోని పాడేరు ఐటిడిఎ గేటు ఎదుట ఆదివాసీలు ధర్నా చేశారు. మన్యంలోని వివిధ మండలాలకు చెందిన లబ్ధిదారులంతా అధిక సంఖ్యలో తరలివచ్చారు. తొలుత స్థానిక ఆదివాసీ గిరిజన సంఘం కార్యాలయం నుంచి ఐటిడిఎ గేటు వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఐటిడిఎ ఎదుట రోడ్డుపై బైఠాయించి ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆదివాసీ అధికార్ రాష్ట్రీయ మంచ్ జాతీయ కార్యవర్గ సభ్యులు పి.అప్పలనర్స మాట్లాడుతూ పాడేరు డివిజన్ 11 మండలాల్లో రూ.21.54 కోట్ల మేర బిల్లులు చెల్లించకపోవడంతో ఇళ్ల నిర్మాణాలను లబ్ధిదారులు అర్ధాంతరంగా నిలిపివేశారన్నారు. వెంటనే బిల్లు బకాయిల చెల్లింపులకు నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బిల్లులు మంజూరు చేయాలంటే లబ్ధిదారులు ముడుపులు చెల్లించాల్సిన దుస్థితి ఏర్పడిందని తెలిపారు. పిఎం జన్‌మన్ పథకంలో అవినీతికి పాల్పడుతున్న గృహ నిర్మాణ శాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా రెవెన్యూ అధికారి కె.పద్మలత ధర్నా వద్దకు చేరుకొని నాయకులు, లబ్ధిదారులతో మాట్లాడారు. సమస్య పరిష్కారానికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు పొద్దు బాలదేవ్, పాలికి లక్కు, సుడిపల్లి కొండలరావు, కొర్రా బాలయ్య, కిల్లో సత్యనారాయణ, కొర్రా నర్సయ్య, కొర్రా త్రినాథ్ పాల్గొన్నారు.

సీమౌత్ ఆక్రమణ దుర్మార్గం

- కబ్జాదారులపై క్రిమినల్ కేసులు పెట్టాలి
- సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు డి.రమాదేవి

జిల్లా కలెక్టర్ వెంకట మురళితో మాట్లాడుతున్న సిపిఎం కేంద్ర కమిటీ సభ్యురాలు డి.రమాదేవి

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

బాపట్ల జిల్లా ఈపురుపాలెం స్ట్రెయిట్ కట్ సీ మౌత్ (సముద్ర ముఖ ద్వారం)ను ఆక్రమించిన భూ కబ్జాదార్లపై క్రిమినల్ కేసులు పెట్టాలని, అందుకు సహకరించిన అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు డి.రమాదేవి డిమాండ్ చేశారు. సీ మౌత్ ఆక్రమణపై తీర గ్రామాలకు చెందిన మత్స్యకారులు గత పది రోజులుగా ఆందోళనలు చేస్తున్న నేపథ్యంలో ఆ ప్రాంతాన్ని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఆండ్ర మాల్యాద్రి, జిల్లా కార్యదర్శి జి.గంగయ్యతో కలిసి ఆమె శుక్రవారం పరిశీలించారు. మత్స్యకారులతో చర్చించారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ భ్రమరా డెవలపర్స్ పేరుతో నిర్మాణం జరుగుతున్న ఆలోహ రిసార్ట్స్ కోసం ఇక్కడ సహజ సిద్ధంగా ఉన్న సీ మౌత్ ప్రాంత కాలువ భూమిని ఆక్రమించారన్నారు. అంతేకాకుండా కాలువకు సముద్రానికి మధ్య హైటైడ్ లైన్ పరిధిలో ఉన్న సహజసిద్ధమైన ఇసుక దిబ్బలు కూడా పూర్తిగా తొలగించి పెద్దమొత్తంలో ఇసుకను తరలించి చదును చేసినట్లు తెలిపారు. ఈ కారణంగా 9 గ్రామాలకు చెందిన మత్స్యకారులు తమ బోట్లను ఈపురుపాలెం స్ట్రయిట్ కట్‌లో నిలుపుకోవడం, సముద్రంలోనికి తెచ్చుకోవడంతో ఇబ్బందులు తలెత్తి వారి వత్తికి తీవ్ర ఆటంకం ఏర్పడుతోందని తెలిపారు. ఈ ప్రక్రియ గత వైసిపి ప్రభుత్వ హయాంలో ప్రారంభమైందని, టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ ఆక్రమణలను తొలగిస్తామని వాగ్దానం చేసిన బాపట్ల ఎమ్మెల్యే నరేంద్రవర్మ కబ్జాదారులతో కలిసి కుమ్మక్కయ్యారని స్థానికులు ఆరోపిస్తున్నట్లు చెప్పారు. సముద్రతీరంలో ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురై మత్స్యకార కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నా ప్రజాప్రతినిధులు కబ్జాదారులకు కొమ్ము కాయడం సిగ్గుచేటన్నారు. తక్షణమే ఆక్రమణకు గురైన సీమౌత్‌ను పూర్తిగా పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. కాలువను ఆక్రమించిన వారిపై అధికారులు క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మత్స్యకారులకు అండగా సిపిఎం ఉద్యమిస్తుందని హెచ్చరించారు.

ఆంధ్రప్రదేశ్ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ సొసైటీ
డి.నెం. 12-467-8, ..., గుంటూరుజిల్లా - 522 501
ఆర్.సి.నెం :APSWRE-ADL/1/2025, తేది : 27-6-2025
https://swreis.ap.gov.in Contact : 0863-2347445

వెలువడినది


వక్ఫ్ చట్ట సవరణ
మైనారిటీలపై దాడి
- హన్నన్ మొల్లా
రూ. 5.00/-
ప్రతులకు
ప్రజాశక్తి బుక్‌హౌస్
డోర్ నెం.27-1-54, కారల్‌మార్క్స్‌రోడ్, విజయవాడ - 2
ఫోన్ : 9490099061, 9490099057
బ్రాంచీలు
విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు, ఒంగోలు, నెల్లూరు

సంపాదకీయం

సముచిత అన్వయం

దేశంలో రాజ్యాంగమే సర్వోన్నతమని, ప్రజాస్వామ్యంలో కార్యనిర్వాహక, శాసన, న్యాయ వ్యవస్థలు కలిసి సమన్వయంతో పనిచేయాలని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్ గవాయ్ పేర్కొనడం రాజ్యాంగ స్ఫూర్తికి సముచిత అన్వయం. తన స్వస్థలమైన మహారాష్ట్రలోని అమరావతిలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన చెప్పిన ఈ మాటలు నేడున్న పరిస్థితిలో దేశమంతటికీ అన్ని పార్టీలు, శక్తులకు వర్తింపజేసుకోవడం అవసరం. ప్రఖ్యాతి చెందిన కేశవానంద భారతి కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును సిజెఐ ప్రస్తావిస్తూ.. రాజ్యాంగాన్ని సవరించేందుకు పార్లమెంట్‌కు అధికారాలున్నాయి కానీ రాజ్యాంగ ప్రాథమిక నిర్మాణాన్ని మార్చలేరని చెప్పడం రాజ్యాంగం ముందు పార్లమెంటుకున్న పరిమితిని వివరించడంగా భావించాలి. ప్రజాస్వామ్యంలో కార్యనిర్వాహక, శాసన మరియు న్యాయవ్యవస్థల్లో ఏ విభాగం అత్యున్నతమైనదో ఎప్పుడూ చర్చ జరుగుతూనే ఉంటుందని, కొందరు పార్లమెంట్ అత్యున్నతమైనదని చెబుతుంటారని కానీ రాజ్యాంగమే సర్వోన్నతమైనదని సిజె పేర్కొనడం ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌కఢ్ వంటి వారి వికృత వ్యాఖ్యానాలను దృష్టిలో వుంచుకునే అని సామాన్యులకు సైతం అర్ధమవుతుంది. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆదేశాలు జారీ చేసినంత మాత్రాన జడ్జి స్వతంత్రుడు కాదని, న్యాయమూర్తులు ఎల్లప్పుడూ ప్రజల హక్కులు, రాజ్యాంగ విలువలు, సూత్రాల సంరక్షకులన్నది గుర్తు పెట్టుకోవాలన్న ఆయన మాటలు న్యాయ వ్యవస్థలోని వారందరికీ శిరోధార్యమైనవి. ఆ విధంగా న్యాయమూర్తుల విధులు, బాధ్యతలను గుర్తు చేయడమేగాక పరిమితులనూ వివరించడం మంచి విషయం.

సరిగ్గా ఈ సమయంలోనే భారత రాజ్యాంగ ప్రవేశిక నుండి సోషలిస్టు, సెక్యులర్ పదాలను తొలగించాలని ఆర్‌ఎస్‌ఎస్ ప్రధాన కార్యదర్శి హసబోలే ప్రతిపాదించడం గర్హనీయం. రాజ్యాంగాన్ని నాశనం చేయాలన్న ఆర్‌ఎస్‌ఎస్ సుదీర్ఘ లక్ష్యం, తన హిందూత్వ ప్రాజెక్టుకు అనుగుణంగా భారతదేశాన్ని హిందూ రాష్ట్రగా మార్చాలన్న దాని లోగుట్టు ఈ ప్రతిపాదనతో బట్టబయలైంది. భారత రాజ్యాంగ ప్రవేశికలో లౌకిక తత్వం, సోషలిజం అన్న మాటలు, ఆ భావనలు ఊరికే రాలేదు. వలసవాద పాలన నుండి విముక్తి చేయడానికి అకుంఠిత త్యాగాలు గావించిన అసంఖ్యాక స్వాతంత్ర్య సమరయోధుల ఆకాంక్షలను భారత రాజ్యాంగం పుణికిపుచ్చుకుంది. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా హిందూ, ముస్లిం, క్రైస్తవ, సిక్కు, జైన మతాలవారందరూ కలిసి మెలిసి పాల్గొన్నారు. 'విభజించు-పాలించు' అన్న బ్రిటిష్ రాజనీతిలో భాగంగా బెంగాల్‌ను మత ప్రాతిపదికన విడదీయాలని కుట్ర చేస్తే ఊరూరా ముస్లిం సోదరీమణులు హిందూ సోదరులకు రాఖీలు కట్టిన ఘన చరిత్ర మనది. జాతీయోద్యమంలో అన్ని మతాలకు చెందిన భారతీయులూ పాల్గొని రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యానికి చెల్లుచీటీ ఇచ్చారు. షహీద్ భగత్ సింగ్, ఆయన సహచరులు చేసిన త్యాగం నిరుపమానమైనది. ఆ స్ఫూర్తితో కోట్లాదిమంది యువ కిశోరాలు స్వాతంత్ర్య పోరాటంలో దుమికారు. ఉరికంబం ఎక్కడానికి ముందరి క్షణం వరకు భగత్‌సింగ్ చదివింది, ఆలోచించిందీ సోషలిజం గురించే. ఆయన తన వీలునామాలో సైతం సోషలిజమే మానవాళికి విముక్తి మార్గమని పేర్కొన్నారు. చారిత్రాత్మక వలసవాద వ్యతిరేక పోరాటంలోని వివిధ స్రవంతుల నుండి వచ్చి తమ ప్రాణాలను త్యాగం చేసినవారి ఆశయాలను, కీలకమైన విలువలను రాజ్యాంగం ప్రతిబింబిస్తుంది. కనుక ఆ పదాలు ఆ గొప్ప వారసత్వాన్ని ధృవీకరిస్తాయి.

స్వాతంత్ర్యోద్యమంలో ఎలాంటి పాత్ర పోషించని ఆర్‌ఎస్‌ఎస్ ఇప్పుడు ఈ ప్రాథమిక సూత్రాలను తొలగించాలని కోరడం ఆశ్చర్యకరం కాదు. జాతీయోద్యమ అమరవీరులు పాటించిన విలువలను మితవాద, ప్రజా వ్యతిరేక, విచ్ఛిన్నకర సిద్ధాంతాలుగల ఆర్‌ఎస్‌ఎస్ ఎంత మాత్రమూ సహించలేదు. ఈ నేపథ్యంలోనే హసబోలే వ్యాఖ్యలన్న విషయం అందరూ గమనించాలి. రాజ్యాంగంలో పొందుపరిచిన మౌలిక విలువలను మార్చేందుకు జరిగే ఏ ప్రయత్నాన్నైనా భారతీయులందరూ దృఢంగా వ్యతిరేకించాలి. దేశ ప్రజలంతా అప్రమత్తంగా వుంటూ, విచ్ఛిన్నకుల కుట్రలను సమైక్యంగా తిప్పికొట్టాలి.

మహనీయుల మాట

సహచర భారతీయులారా,
మీరు ఏ మతానికి చెందినవారైనా...
ఏ వర్గానికి చెందిన వారైనా
కానివ్వండి. దేశ సేవలో మీరంతా
ఒక్కటవ్వండి. పరస్పరం
పోట్లాడుకోకండి. మీ దేశాన్ని
విముక్తం చేసేందుకు...
విదేశీ పాలకులపై పోరాడేందుకు
మీరంతా ఒక్కటి కండి.

- అష్ఫఖుల్లా ఖాన్,
స్వాతంత్ర్య సమరయోధుడు

వ్యాఖ్య

ట్రంప్ ప్రవేశం - పశ్చిమాసియా ఎటు?

గత పక్షం రోజుల పరిణామాలు చాలా నాటకీయంగా వున్నాయి. వాటిని ప్రళయాంతకంగా వున్నాయని కూడా ఎవరైనా అనొచ్చు. ఇరాన్‌లో లక్ష్యాలపైన ప్రత్యేకించి నటాంజ్, ఇస్ఫహన్ లలోని అణుశుద్ధి, ఉత్పత్తి స్థావరాలపైన ఇజ్రాయిల్ ఆశ్చర్యకరమైన రీతిలో దాడి చేయడంతో ఈ ఘట్టం ఆరంభమైంది. వీటిలో మూడోది అతి కీలకమైన స్థావరం ఫోర్డోను మాత్రం కనీసం స్పృశించింది లేదు. కొండలో బాగా లోతులో వుంటుంది ఫోర్డో. భూగర్భంలో సుమారు 80 మీటర్ల లోతున వుంటుంది గనక సంప్రదాయ ఆయుధాలతో దాన్ని ఛేదించడం సాధ్యమయ్యేది కాదు. ఇలాంటి కథనాలు ఎంత వరకూ వాస్తవమనేది ఇంకా పరీక్షించి తెల్చుకోలేదుగానీ నేరుగా అమెరికాయే రంగంలోకి దిగిపోవాలనే సంకేతం ఇందులో అంతర్లీనంగా వుంది.

ట్రంప్ రంగప్రవేశం

ఈ ఘర్షణలోకి నేరుగా అమెరికాను దింపాలనే ప్రచార కార్యక్రమం నేపథ్యం నెతన్యాహు ఇజ్రాయిల్ కోరుకుంటున్నదే. నెతన్యాహు ఎన్ని వీరాలాపనలు చేసినా, సైనిక పాటవాన్ని ప్రదర్శించడం మొదలు పెట్టినా ఇరాన్ ఆయుధ సామర్ధ్యాన్ని నిర్వీర్యం చేయడం కుదిరే పని కాదని అంతకంతకూ నిరూపితమవుతూ వచ్చింది. మరోవైపున ఇందుకు భిన్నంగా ఇరాన్ బలమైన ప్రతిఘటన ఇవ్వడమేగాక ఎదురుదాడులు కూడా చేయగలిగింది. దుర్భేద్యమైందిగా ఎంతగానో ఆకాశానికెత్తబడిన ఇజ్రాయిల్ గగనతల రక్షణ కవచం తేలిపోయింది. ఇరాన్ ఎంతో తెలివిగా హైపర్ సోనిక్ క్షిపణులను సంప్రదాయ ఇరాన్ క్షిపణులలో దాచి తీసుకొస్తుంటే అది నిరోధించడం కుదిరేపని కాదని రక్షణ నిపుణులు తేల్చిచెప్పారు. ఈ వ్యూహాత్మక దాడులు ఇజ్రాయిలీ రక్షణలను తోసిపుచ్చి చొచ్చుకుపోవడమే గాక, హయిఫా, టెల్‌అవీవ్‌లలో లక్ష్యాలను సూటిగా కొట్టడంలో కూడా జయప్రదమైనాయి.

ఇజ్రాయిల్ కూడా ఎదురుదెబ్బలు తింటున్నదనేది స్పష్టమైపోయింది. ఇజ్రాయిల్ గనక పూర్తిగా దెబ్బ తినిపోతే నష్టాలను అంచనా వేయడం కూడా కష్టమవుతుంది. కానీ దాని ఆకాశ రక్షణ కవచాన్ని ఎవరూ ఏమీ చేయలేరన్నట్టు చాలా కాలంగా ప్రచారంలో పెట్టిన మిథ్య పటాపంచలై పోయింది. ఈ కట్టుకథలు కుప్పకూలడమే ఇజ్రాయిల్‌కు కోలుకోలేని దెబ్బ. ఇక నెతన్యాహు అమెరికా దుందుడుకు దాడులతో గొంతు కలిపి గొప్పలు చెప్పడం తప్ప మరో మార్గం లేకుండా పోయింది.

ఇరాన్ అణ్వస్త్ర వ్యాప్తి నిరోధక ఒప్పందం (ఎన్‌పిటి) షరతులను ఉల్లంఘించిందనే ఆరోపణల మాటున తన దాడిని సమర్థించుకోవడానికి దాడి తొలి దశలో ఇజ్రాయిల్ ప్రయత్నించింది. గత రెండు దశాబ్దాలుగా అది వల్లెవేస్తున్న ఈ ఆరోపణలు కొత్తవేమీ కాదు. అయితే అంతర్జాతీయ అణుశక్తి సంస్థ (ఐఎఇఎ) ఎప్పటికప్పుడు తనిఖీలు చేస్తున్నా దొరికిందేమీ లేదు.

అణు సంస్థ కాదన్నా...

గతంలో ఇలాంటి విషాదకరమైన సందర్భాలు చరిత్ర చూపిస్తున్నది. మానవ విధ్వంసక ఆయుధాలు కలిగివున్నదనే నిరాధార ఆరోపణలలే ఇరాక్‌పై మహా వినాశకరమైన యుద్ధానికి, సద్దాం హుస్సేన్ పతనానికి దారితీశాయి. అలాంటివేమీ లేవని తర్వాత కాలంలో ప్రపంచం నిర్ధారించి చెప్పింది. కాని ఈ తప్పుడు వాదనల ఆధారంగా జరిగిందేమంటే ఊహకందనంత ఘోరమైన విషాదకాండ మాత్రమే.

అయినా ఖాతరు చేయకుండా ఇజ్రాయిల్ తన సైనిక చర్యలు కొనసాగిస్తున్నది. ఇరాన్ తమకు తగినంతగా సహకరించడం లేదని అంతర్జాతీయ అణుశక్తి సంస్థ (ఐఎఇఎ) ఇటీవల సందర్భవశాత్తూ చేసిన ఒక వ్యాఖ్యను పట్టుకుని అది ప్రమాదకరమైన అణుబాంబు కలిగివుండటాన్ని అనుమతించ రాదంటూ అమెరికా నాయకత్వంలో మొత్తం పాశ్చాత్య కూటమి కాకిగోల ప్రారంభించింది. ఇరాన్‌కు వ్యతిరేకంగా సాగుతున్న ఈ ప్రచార కాండ అసలు ఉద్దేశం వేరే వుంది. ఇజ్రాయిల్ స్వయంగా సాగిస్తున్న అణ్వస్త్ర కార్యక్రమాలను, ఆయుధీకరణను కప్పిపుచ్చే ముసుగు తెరగా ఉపయోగించడమే ఈ ప్రచార లక్ష్యం. పశ్చిమాసియాలో ఇజ్రాయిల్‌కు మాత్రమే అణ్వస్త్ర గుత్తాధిపత్యం వుండాలని అదీ, అమెరికా కోరుకుంటాయి. ఇజ్రాయిల్ అణ్వస్త్ర కార్యక్రమం పూర్తిగా అంతర్జాతీయ అణుశక్తి సంస్థ (ఐఎఇఎ) పరిధి వెలుపలే జరుగుతుంది గనక దానికి ఎలాంటి అంతర్జాతీయ తనఖీలూ వర్తించవు. ఎలాంటి ముమ్మర అణ్వస్త్ర కార్యక్రమాలు చేయని ఇరాన్ పరిస్థితి ఇందుకు పూర్తి భిన్నం. ఇది కేవలం ఇరాన్ చెప్పుకుంటున్న మాటే కాదు. ఐఎఇఎ డైరెక్టర్ జనరల్ రాఫేల్ గ్రాసీ, అమెరికా నిఘా విభాగం డైరెక్టర్ తులసి గబ్బర్డ్‌లు ధృవీకరించిన సత్యం.

> ఇరాన్ తమకు తగినంతగా సహకరించడం లేదని... అంతర్జాతీయ అణుశక్తి సంస్థ (ఐఎఇఎ) ఇటీవల సందర్భవశాత్తూ చేసిన ఒక వ్యాఖ్యను పట్టుకుని...అది ప్రమాదకరమైన అణుబాంబు కలిగివుండటాన్ని అనుమతించరాదంటూ అమెరికా నాయకత్వంలో మొత్తం పాశ్చాత్య కూటమి కాకిగోల ప్రారంభించింది. ఇరాన్‌కు వ్యతిరేకంగా సాగుతున్న ఈ ప్రచార కాండ అసలు ఉద్దేశం వేరే వుంది. ఇజ్రాయిల్ స్వయంగా సాగిస్తున్న అణ్వస్త్ర కార్యక్రమాలను, ఆయుధీకరణను కప్పిపుచ్చే ముసుగు తెరగా ఉపయోగించడమే ఈ ప్రచార లక్ష్యం. పశ్చిమాసియాలో ఇజ్రాయిల్‌కు మాత్రమే అణ్వస్త్ర గుత్తాధిపత్యం వుండాలని అదీ, అమెరికా కోరుకుంటాయి. ఇజ్రాయిల్ అణ్వస్త్ర కార్యక్రమం పూర్తిగా అంతర్జాతీయ అణుశక్తి సంస్థ (ఐఎఇఎ) పరిధి వెలుపలే జరుగుతుంది గనక దానికి ఎలాంటి అంతర్జాతీయ తనఖీలూ వర్తించవు. ఎలాంటి ముమ్మర అణ్వస్త్ర కార్యక్రమాలు చేయని ఇరాన్ పరిస్థితి ఇందుకు పూర్తి భిన్నం. ఇది కేవలం ఇరాన్ చెప్పుకుంటున్న మాటే కాదు. ఐఎఇఎ డైరెక్టర్ జనరల్ రాఫేల్ గ్రాసీ, అమెరికా నిఘా విభాగం డైరెక్టర్ తులసి గబ్బర్డ్‌లు ధృవీకరించిన సత్యం.

PEOPLE'S DEMOCRACY
THE WEEKLY PAPER OF THE COMMUNIST PARTY OF INDIA (MARXIST)

కనుక ఇరాన్‌కు వ్యతిరేకంగా సాగే దాడి నిజంగా ఎన్‌పిటి ఉల్లంఘనల గురించి కాదు. ఒక రాజకీయ, భౌగోళిక వ్యూహం మూల సూత్రం దానిలో దాగి వుంది. ఇంధన సంపన్నమైన పశ్చిమాసియా ప్రాంతం మొత్తం గుప్పిట్లోకి తెచ్చుకోవడానికి నడిపిస్తున్న ఒక వ్యూహాత్మక చర్య అది. అమెరికా వత్తాసుతో సాగిన షా ఆధిపత్యం కూలిపోయాక ఈ ప్రాంతంలో అమెరికా ఇజ్రాయిల్ దుష్ట కూటమి ఎజెండా అమలు చేయడానికి ఇరాన్ బలమైన ఆటంకంగా కొనసాగుతున్నది.

మరోవైపున చూస్తే ఇజ్రాయిల్ యూదు జాత్యహంకార నిజ స్వరూపం ఏమిటో ప్రపంచానికి అంతకంతకూ స్పష్టమై పోయింది. పాలస్తీనా ప్రాంతాలలో జాతి నిర్మూలనే యూదు జాత్యహంకార ఇజ్రాయిల్ రాజ్యం అసలైన లక్ష్యం. ఈ జాతి నిర్మూలన మారణహోమానికి ఇప్పటికి 56 వేల మంది అందులోనూ ప్రధానంగా పిల్లలూ మహిళలూ బలయ్యారు. ఇజ్రాయిల్ సైన్యం అదుపులో ఆహార సరఫరాలను కూడా ఆయుధాలుగా మార్చడంతో గాజా కనీవినీ ఎరుగని కరువు అంచులకు చేరింది.

...పశ్చిమాసియా పెత్తనానికే

కొన్ని పశ్చిమ దేశాలు కొద్దిగా అనంగీకార సంకేతాలు ఇచ్చాయి. ఈ మారణహోమం ఐక్యరాజ్యసమితి ప్రకటననే గాక అంతర్జాతీయ చట్టాలకు సంబంధించిన ప్రతి కొలబద్దనూ ఉల్లంఘించినట్టు గుర్తించాయి. అయినా సరే కపటత్వం ఘోరంగానే గోచరిస్తున్నది. జి7 కూటమి ప్రకటన ఇప్పటికీ జుగుప్సాకరంగా ఇజ్రాయిల్ ఆత్మరక్షణ హక్కును బలపరుస్తున్నది. యూదు జాత్యహంకారాన్ని గట్టిగా బలపర్చే కరుడుగట్టిన బాపతు కూడా సమర్థించలేని రీతిలో గాజాలో ఇజ్రాయిల్ వ్యవహరిస్తున్నా జి7 ఆత్మరక్షణ హక్కును ఆమోదిస్తున్నది.

ఈ నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పరిస్థితిని మరింత ఎగదోసేందుకు రంగంలోకి దిగాడు. ముందే చెప్పినట్టు ఇజ్రాయిల్ ఇరాన్‌పై భారీ బాంబు దాడుల తర్వాత కూడా తన సైనిక లక్ష్యాలను సాధించడంలో విఫలమైన పరిస్థితులలో ఆయన అడుగు పెట్టి నాటకీయ చర్య తీసుకున్నాడు. నిజంగానే భూగర్భ స్థావర విధ్వంసక ఆయుధాలను జారవిడిచినట్టు చేసిన ప్రకటన అదే.

ఏమైనా ఇప్పటికీ కూడా అమెరికా అధికార యంత్రాంగం ఇరాన్ అణ్వస్త్ర వ్యవస్థ సర్వస్వం పూర్ణంగా ధ్వంసమైనట్టు చెప్పగలిగిన పరిస్థితి లేదు. నిజానికి ఐఎఇఎ ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి ఎదుట ఇచ్చిన వాంగ్మూలంలో ఫోర్డోవ్‌లో ఇరాన్ శుద్ధి వ్యవస్థ మళ్లీ కోలుకోలేనంతగా నాశనమై పోయిందని చెప్పడానికి సాక్ష్యాధారాలు లభించలేదని పేర్కొంది. మామూలుగా అలాంటి దాడి జరిగినప్పుడు వెంటనంటి వచ్చే రేడియేషన్ అణుధార్మిక ప్రభావాల జాడలేమీ లేవు.

పూర్తిగా విఫలం

అయితే ఇజ్రాయిల్ ఇలాంటి పరిస్థితిని తట్టుకోవడం సాధ్యం కాకపోవచ్చు. ప్రపంచ వ్యాపితంగానూ అమెరికాలోనూ కూడా (రాయిటర్స్ సంస్థ తాజా సర్వే చెబుతున్న ప్రకారం) ప్రజాభిప్రాయం పెరుగుతున్నది. భిన్న రాజకీయ పక్షాలకు చెందిన నాయకుల సణుగుడులో అదే ప్రతిబింబిస్తున్నది. ఈ నేపథ్యంలోనే అధ్యక్షుడు ట్రంప్ ఏదో గొప్ప చొరవ తీసుకున్నట్టు చూపించాల్సిన అగత్యమేర్పడింది. తత్కారణంగానే కాల్పుల విరమణ ప్రకటన.

మొదట్లో దాడులు, ప్రతి దాడులతో దెబ్బ తిన్నా కాల్పుల విరమణ అమలవుతున్నట్టే కనిపిస్తుంది. ఇజ్రాయిల్ సైనిక సామర్థ్యం గురించి సందేహాలు పెరుగుతుండడంతో అంతకు ముందు దాని దాడులకు గురైన శక్తులు ప్రతీకార చర్యలు ప్రారంభించాయి. గాజాలో హమాస్, లెబనాన్‌లో హిజ్బుల్లా, యెమెన్‌లో హౌతీ వంటివి ఇజ్రాయిల్ మరోసారి కాల్పుల విరమణను ఇష్టానుసారం ఉల్లంఘించకుండా అడ్డుకోవాలని గట్టి పట్టుదలతో వ్యవహరిస్తున్నాయి.

ఏమైనా ఈ కాల్పుల విరమణకు కట్టుబడి వుండేలా చేసే ప్రాథమిక ఒప్పంద చట్రం ఏదీ లేదు. ట్రంప్ అదేపనిగా హడావుడితో ప్రకటించిన ఇజ్రాయిల్ ఇరాన్ ఒప్పందం కూడా ఏమీ లేదు. అందువల్ల లోలోపల ఉద్రిక్తతలు ఉడుకుతూనే వున్నాయి. తత్ఫలితంగా ఆ ప్రాంతం అనిశ్చితిలో కూరుకు పోయి వుంటోంది.

ప్రపంచాన్ని కుదిపేసిన ఈ ఘటనలో ప్రత్యేకించి నరేంద్ర మోడీ ఒక విచారకర విగ్రహంగా మిగిలిపోయారు. ఈ సర్వవ్యాపిత సంఘర్షణలో భారతదేశం వైఖరి ఏమిటో, ఎటో కూడా చెప్పడం కష్టం. గాజాలో ఇజ్రాయిల్ మారణహోమాన్ని భారత ప్రభుత్వం ఒక్కటంటే ఒక్కసారి కూడా గట్టిగా ఖండించింది లేదు. ఐరాస ప్రకటననూ అంతర్జాతీయ చట్టాలను అమెరికా ఇజ్రాయిల్ పచ్చిగా ఉల్లంఘించడాన్ని గాని నిరసిస్తూ గొంతు వినిపించింది లేదు.

విచారకర పాత్రలో మోడీ

చారిత్రకంగా భారతదేశ వారసత్వాన్ని దృష్టిలో పెట్టుకుని చూస్తూ ఈ మౌనం మరింత విచారకరంగా కనిపిస్తుంది. అలీనోద్యమంలో ఒకప్పుడు అది అగ్రవాణిగా వుండేది. వలసవాదానికి సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా సగర్వంగా నిలబడిన దేశం ఇది. ఐరాస చార్టర్‌ను చాలా బలంగా ఎత్తిచాటిన దేశం, అలాంటి దూశం మోడీ హయాంలో పూర్తి నిశ్శబ్దంలోకి, నిర్లిప్తత లోకి జారిపోయింది. మోడీ చూపిన ఒకే ఒక సుహృద్భావ చొరవ ఇరాన్ అధ్యక్షుడికి ఫోన్ చేసి ఉద్రిక్తతల ఉపశమనానికి పిలుపునివ్వడమే. ఈ పిలుపు నిరర్థక వ్యవహారమే గాక బూటకత్వాన్నే తలపిస్తుంది.

ఈ సందర్భంలో మనం ఏం చేయాలన్నది స్పష్టం. ఎల్లప్పుడూ శాంతి, ప్రజాస్వామ్యం, సామరస్యం విలువల కోసం నిలబడిన భారతీయ ప్రజానీకాన్ని సమీకరించడమే కర్తవ్యం. యుద్ధోన్మాదులు, దురాక్రమణ దారులను ముంచెత్తేలా శాంతినాదం మార్మోగేలా చేయడమే. ప్రజాస్వామ్యం, లౌకికతత్వంపై దాడులను ప్రతిఘటించడానికి భారత రాజ్యాంగం మన సంకేతమైనట్టే విశ్వవ్యాపితంగా శాంతి సామరస్యాలను పునరుద్ధరించడానికి ఐరాస ప్రకటన మన ప్రకటిత వాణి కావాలి.

('పీపుల్స్ డెమోక్రసీ' సంపాదకీయం)

విశ్లేషణ

సాగునీటి ప్రైవేటీకరణ దిశలో బనకచర్ల ప్రాజెక్టు

వి. రాంభూపాల్

ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ తోపాటు ఇతర హామీలు అమలు చేయడానికి ఖజానా ఖాళీ అని చెబుతున్న రాష్ట్ర ప్రభుత్వం రూ.80 వేల కోట్ల భారీ ఖర్చుతో బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేస్తానంటుంది. ఇది సాధ్యమేనా అని అనేకమంది సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. అఖిలపక్ష సమావేశం వేసి, నీటి రంగ నిపుణుల అభిప్రాయాలను, సూచనలను తీసుకోవడం ప్రభుత్వ కనీస బాధ్యత. అందుకు భిన్నంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ ప్రాజెక్టు గేమ్ చేంజర్, సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్టు, హైబ్రిడ్ యాన్యూటీ (హమ్) స్కీమ్ అని చెబుతున్నారు. ప్రాజెక్టులు కట్టి, నీటిపారుదల అభివృద్ధి చేస్తే ఎవరికి అభ్యంతరం వుంటుంది! కానీ గత కొన్ని దశాబ్దాలుగా ఆంధ్రప్రదేశ్‌లో ఎంతో ఆర్భాటంగా ప్రారంభించిన అనేక సాగు నీటి ప్రాజెక్టులు వ్యవసాయాభివృద్ధికి తోడ్పడకపోగా కాంట్రాక్టర్లకు, అధికార పార్టీల నాయకులకు ప్రధాన ఆదాయ వనరులుగా మారాయి. విభజిత ఆంధ్రప్రదేశ్ తర్వాత పోలవరం ఆంధ్రకు వరం అంటూ హంగామా చేసిన నేతలే నేడు బనకచర్ల గురించి హడావుడి చేయడం వెనుక రహస్యం ఏమిటనే సందేహం కలిగితీరుతుంది. ఈ ప్రాజెక్టు కూడా కాంట్రాక్టర్ల, రాజకీయ నాయకుల ఆదాయం కోసమా? లేదా ప్రమాదకరమైన సాగునీటి ప్రైవేటీకరణ కోసమా?

బనకచర్ల ప్రాజెక్టు ఎందుకు?

గోదావరి వరద నీటిని రాయలసీమలోని పెన్నా బేసిన్‌కు మళ్లించి తద్వారా రాయలసీమ, ఉమ్మడి నెల్లూరు, ప్రకాశం జిల్లాలకు సాగునీరు ఇవ్వడం లక్ష్యంగా టిడిపి కూటమి ప్రభుత్వం చెబుతుంది. గోదావరి నుండి ప్రతి సంవత్సరం సుమారుగా రెండు వేల టిఎంసీల నీరు వృధాగా సముద్రంలో కలిసిపోతుంది. ఈ నీటిలో పదో వంతు కనీసం 200 టిఎంసిల నీటిని వెనుకబడిన జిల్లాలకు మళ్లిస్తే రాష్ట్ర అభివృద్ధి పరుగులు పెరుగుతుందంటూ నేతలు చెబుతున్నారు. ఇందుకోసం రూ.80,112 కోట్లు ఖర్చు అవుతుందని ప్రాథమికంగా అంచనా వేసి, జల హారతి కార్పొరేషన్ ఏర్పాటుకు రాష్ట్ర కేబినెట్ అంగీకరించింది. ఈ ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్రం సహాయం చేయాలని ప్రధానమంత్రిని, కేంద్ర ఆర్థికమంత్రిని రాష్ట్ర ముఖ్యమంత్రి కోరారు. రాష్ట్ర ఉన్నత స్థాయి అధికారులు ఢిల్లీ వెళ్లి కేంద్ర ఆర్థిక శాఖ, జలశక్తి శాఖ అధికారులకు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. మూడు లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరు ఇవ్వడానికి 48 వేల ఎకరాల భూమిని సేకరించడం, సుమారు 27 కిలో మీటర్ల సొరంగం (టన్నెల్) తవ్వడం, రూ.80 వేల కోట్లు పైగా ఖర్చు పెట్టడం, పొరుగు రాష్ట్రాలతో వివాదాలు తెచ్చుకోవడం అవసరమా? అంటూ కేంద్ర అధికారులు ఆదిలోనే అడ్డువేసినట్లు వార్తలు వస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వ మనగడకు నిత్యం ఆక్సిజన్ అందిస్తున్న తెలుగుదేశం, జనసేన పార్టీలు కేంద్రం నుండి నిధులను రాబట్టకుండా ఈ ప్రాజెక్టును ఎలా పూర్తి చేస్తారు?

బనకచర్ల ప్రాజెక్టును మూడు దశల్లో నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. మొదటి దశలో ప్రస్తుతం వున్న పోలవరం కుడి కాలువ సామర్థ్యాన్ని 17,500 నుండి 38,000 క్యూసెక్కులకు పెంచుతారు. పోలవరం ఎత్తును 45.72 మీటర్ల నుండి 41.15 మీటర్ల ఎత్తుకు కుదిస్తూ కేంద్ర కేబినెట్ గత ఆగస్టులో తీర్మానించింది. ఈ నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం వ్యతిరేకించలేదు. 41 మీటర్ల వరకే నీరు వుంటే 42 మీటర్ల నుంచి బనకచర్ల ప్రాజెక్టుకు నీరు తరలిస్తామనడం ఎలా సాధ్యం? అలాగే రెండో దశలో కొత్తగా పల్నాడు జిల్లాలోని బొల్లాపల్లి దగ్గర 150 టిఎంసీల నీటిని నిల్వ చేసే రిజర్వాయర్ నిర్మించాలి. దీనివల్ల బొల్లాపల్లి మండలంలో 15 గ్రామాలు నీటి మునుగుతాయి. వీరికి పునరావాసం కల్పించాలి. రెండు దశాబ్దాల క్రితం ప్రారంభించిన పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకే ఇప్పటికీ పరిహారం, మౌలిక సౌకర్యాలు కల్పించకపోవడంతో వారు పోరాడుతున్నారు. కొత్తగా ఈ 15 గ్రామాల పునరావాసం ఎప్పటికి తీరుతుంది? మూడో దశలో బొల్లాపల్లి రిజర్వాయర్‌లో 172 మీటర్ల నుండి 300 మీటర్లకు ఎత్తిపోసి, నల్లమలలో తవ్వే టన్నెళ్ల ద్వారా బనకచర్ల రెగ్యులేటర్‌కు తరలించాలి. బనకచర్ల మొత్తం ప్రాజెక్టు ఖర్చులో ఈ మూడో దశ పనులకే దాదాపు సగం ఖర్చు అవుతుంది. మొదటి, రెండు దశలతో పోలిస్తే మూడో దశ పని క్లిష్టమైంది. బనకచర్ల ప్రాజెక్టు ఎత్తిపోతల ప్రాజెక్టు. కింది నుండి పైకి నీటిని ఎత్తిపోయడానికి 4,125 మెగావాట్ల విద్యుత్ అవసరం అవుతుంది. ఇందుకు ప్రతి సంవత్సరం భారీగా ఖర్చు చేయాలి. నిపుణుల అంచనా ప్రకారం కొత్తగా సాగులోకి వచ్చే మూడు లక్షల ఎకరాల ఆయకట్టుకు ప్రతి సంవత్సరం ఒక ఎకరానికి రూ.50 వేలు ఖర్చు అవుతుంది. ఇంత ఖర్చును ఎవరు భరించాలి?

సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్టు అంటే?

మనం కాలేజీలలో, యూనివర్శిటీలలో సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులు అనే మాట వింటుంటాము. దీనర్థం ఈ కోర్సుల్లో చేరే విద్యార్థులు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందికి, భవనాల నిర్వహణకు, ఇతరత్రా అయ్యే ఖర్చు మొత్తాన్నీ భరించాలి. బనకచర్ల ప్రాజెక్టును సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్టు అంటే నీటిపారుదల శాఖ సిబ్బంది వేతనాలు, ప్రాజెక్టు నిర్వహణకు అయ్యే ఖర్చును రైతులే భరించాలేమో! ప్రస్తుత ఖర్చుల ప్రకారం ఎకరాకు యాభై వేల రూపాయలను రైతులు చెల్లించాలి. ఇది ఏ సంవత్సరానికి ఆ సంవత్సరం పెరగడమే తప్ప తగ్గే సమస్యే లేదు. దాదాపు ఉచితంగా సాగునీరు ఇస్తేనే పండిన పంట గిట్టుబాటు కాక ప్రాజెక్టులో నీరు వున్న ధాన్యం పడించడానికి రైతులు సిద్ధపడని స్థితిలో ఇంత ఖర్చును భరించడం వ్యవసాయదారులకు సాధ్యమా? ఈ మాత్రం ఆలోచన పాలకులకు తెలియక కాదు. దేశంలోని అన్ని రంగాలను కార్పొరేట్ కంపెనీలకు అప్పగించిన నరేంద్ర మోడీ కన్ను వ్యవసాయం మీద పడి చాలా కాలమైంది. అందుకే మూడు నల్ల చట్టాలు తెచ్చారు. రైతాంగం సుదీర్ఘ కాలం ఢిల్లీలో పోరాడి ఆ చట్టాలను ప్రతిఘటించారు. అయినా దొడ్డి దారిన ఆర్డినెన్స్ రూపంలో, డిజిటల్ అగ్రి మిషన్ పేరుతో కార్పొరేట్ కంపెనీలకు వ్యవసాయాన్ని అప్పగించేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇప్పటికే విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరించి వ్యవసాయ మోటర్లకు మీటర్లు బిగించే విధానాన్ని గతంలో జగన్ మోహన్ రెడ్డి, ప్రస్తుతం చంద్రబాబు నాయుడు ద్వారా అమలు చేయించడానికి అన్ని ప్రయత్నాలు చేస్తున్నారు. అటు విద్యుత్ చార్జీలు, ఇటు సాగునీటి ఖర్చులను పేద రైతులే కాదు, మధ్యతరగతి రైతులు కూడా భరించడం సాధ్యం కాదు కాబట్టి వారు వ్యవసాయం నుండి దూరం అవుతారు. అప్పుడు కార్పొరేట్ కంపెనీలు రంగ ప్రవేశం చేసి వ్యవసాయాన్ని హస్తగతం చేసుకుంటాయి.

మన రాష్ట్రంలో సోలార్ విద్యుత్ ఉత్పత్తి పేరుతో 11 లక్షల ఎకరాల భూమి కార్పొరేట్ కంపెనీల చేతుల్లోకి పోతుంది. రానున్న రోజుల్లో బనకచర్ల లాంటి సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్టుల ద్వారా మరికొన్ని లక్షల ఎకరాల భూమి ఈ కంపెనీల చేతుల్లోకి వెళ్తుంది.

పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయాలి

పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేస్తే ఇప్పటికే పెట్టిన ఖర్చుకు ఫలితం దక్కుతుంది. వాటిని వదిలేసి భారీ ఖర్చులతో కొత్త ప్రాజెక్టులు ప్రకటిస్తున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వై.ఎస్.రాజశేఖరరెడ్డి జలయజ్ఞం పేరుతో అనేక ప్రాజెక్టులను ఏకకాలంలో చేపట్టి అవి కాంట్రాక్టర్లకు, రాజకీయ నాయకులకు ధనయజ్ఞం లాగా మారిన అనుభవం ఉంది. అలాగే 2014-15 నుండి 2018-19 మధ్య కాలంలో తెలుగుదేశం ప్రభుత్వం 56 సాగునీటి ప్రాజెక్టులను (పోలవరంతో కలిపి) రూ.80,792 కోట్లతో పూర్తి చేస్తామని చెప్పి వేల కోట్లు ఖర్చు చేసి ఒక్క ప్రాజెక్టు కూడా పూర్తిచేయలేదు. గత వైసిపి ప్రభుత్వం కొత్తగా మరో 37 ప్రాజెక్టులను ఒకేసారి ప్రారంభించి 4 సంవత్సరాల్లో పూర్తిచేస్తామని ప్రకటించి రూ.61,573.15 కేటాయించి, అందులో రూ.32,059,61 కోట్లు కూడా ఖర్చు చేయలేదు. రాష్ట్రంలో పెండింగ్‌లో వున్న లేదా నిర్మాణంలో వున్న ప్రాజెక్టులు పూర్తయితే భారీ ప్రాజెక్టుల ద్వారా 580.692 టిఎంసీల నీటితో 50,95,394 ఎకరాలు, మధ్యతరహా ప్రాజెక్టుల ద్వారా 25.111 టిఎంసీల నీటితో 2,82,238 ఎకరాలు, చిన్నతరహా ప్రాజెక్టుల ద్వారా 3.742 టిఎంసీల నీటితో 58,052 ఎకరాలు మొత్తం 54,35,684 ఎకరాలకు సాగునీరు అందే అవకాశం ఉంది. ఈ ప్రాజెక్టులు పూర్తి చేయకుండా బనకచర్ల ప్రాజెక్టు గురించి అధికార పార్టీ మాట్లాడినా, ప్రతిపక్షం ప్రశ్నించకపోయినా మోడీ కార్పొరేట్ అనుకూల వ్యవసాయ విధానాలను మన రాష్ట్రంలో అమలు చేయడానికి అంగీకరించడమే. ఇప్పటికే విద్యుత్ ప్రైవేటీకరణ వల్ల నడ్డివిరిగిపోతున్న రాష్ట్ర ప్రజలు, సాగునీటికి భారీగా చార్జీలు చెల్లించి వ్యవసాయం చేయడం అసాధ్యం. కార్పొరేట్ అనుకూల విధానాలు మోడీ మన్ననలు పొందుతాయేమోకానీ ప్రజల వ్యతిరేకతను మాత్రం పెంచడం ఖాయం!

(వ్యాసకర్త సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు)

> రాష్ట్రంలో పెండింగ్‌లో వున్న లేదా నిర్మాణంలో వున్న ప్రాజెక్టులు పూర్తయితే భారీ ప్రాజెక్టుల ద్వారా 580.692 టిఎంసీల నీటితో 50,95,394 ఎకరాలు, మధ్యతరహా ప్రాజెక్టుల ద్వారా 25.111 టిఎంసీల నీటితో 2,82,238 ఎకరాలు, చిన్నతరహా ప్రాజెక్టుల ద్వారా 3.742 టిఎంసీల నీటితో 58,052 ఎకరాలు మొత్తం 54,35,684 ఎకరాలకు సాగునీరు అందే అవకాశం ఉంది. ఈ ప్రాజెక్టులు పూర్తి చేయకుండా బనకచర్ల ప్రాజెక్టు గురించి అధికార పార్టీ మాట్లాడినా, ప్రతిపక్షం ప్రశ్నించకపోయినా మోడీ కార్పొరేట్ అనుకూల వ్యవసాయ విధానాలను మన రాష్ట్రంలో అమలు చేయడానికి అంగీకరించడమే. ఇప్పటికే విద్యుత్ ప్రైవేటీకరణ వల్ల నడ్డివిరిగిపోతున్న రాష్ట్ర ప్రజలు, సాగునీటికి భారీగా చార్జీలు చెల్లించి వ్యవసాయం చేయడం అసాధ్యం. కార్పొరేట్ అనుకూల విధానాలు మోడీ మన్ననలు పొందుతాయేమోకానీ ప్రజల వ్యతిరేకతను మాత్రం పెంచడం ఖాయం!

మీ వ్యాసాలను పంపాల్సిన మెయిల్ :
editpageps @ gmail.com

BEFORE THE RECOVERY TRIBUNAL AT VISAKHAPATNAM
Gr. & 1st Floor, Sri Narayana Bhawan, D.No.31-31-21,
Sai Baba Street, Daba Gardens, Visakhapatnam-530020

O.A No.364 / 2025

Between: UNION BANK OF INDIA represented by its Branch Manager, Ibrahimpatnam, Krishna District —Applicant
And :
Mrs. Pathan Syeda Banu
Mr. Pathan Mahaboob Khan —Defendants

SUMMONS BY WAY OF PAPER PUBLICATION

Defendants 1 & 2
1) Mrs. Pathan Syeda Banu W/o. Pathan Mahaboob Khan, residing at Flat No.215, 2nd Floor, C-Block, SRI LAKSHMI NARASIMHA HOMES, Near Ganesh Temple, Gajulapeta, Ibrahimpatnam, Kondapalli Muncipality, NTR Dist, AP-521456
2) Mr. Pathan Mahaboob Khan, S/o. Share Khan Pathan, residing at Flat No.215, 2nd Floor, C-Block, SRI LAKSHMI NARASIMHA HOMES, Near Ganesh Temple, Gajulapeta, Ibrahimpatnam, Kondapalli Muncipality, NTR Dist, AP-521456
WHEREAS the Applicant has instituted an application Under Section 19 of the Recovery of Debts Due to Banks and Financial Institutions Act 1993 against the above defendants for the recovery of loan amount together with current and future intrest,costs and other reliefs.The above mentioned defendant/s are therefore hereby directed to appear before this Tribunal in person or through an advocate or duly authorized agent, in support of your defense to show cause on 11-07-2025 at 10.30 A.M as to why relief's prayed for should not be granted. Take notice that in case of default the application will be heard and determind in your absence.
Given under my hand and the seal of this tribunal on this the day of 11th June 2025 at Visakapatnam.

SIGNATURE OF THE OFFICER AUTHORISED TO ISSUE SUMMONS

BEFORE THE RECOVERY TRIBUNAL AT VISAKHAPATNAM
Gr. & 1st Floor, Sri Narayana Bhawan, D.No.31-31-21,
Sai Baba Street, Daba Gardens, Visakhapatnam-530020

O.A No.362 / 2025

Between:UNION BANK OF INDIA (Erstwhile Andhra Bank) represented by its Branch Manager, Ibrahimpatnam, Krishna District ---Applicant
And :
Mr. Karimullah Shaik
Mrs. Nazeroon Shaik —Defendants

SUMMONS BY WAY OF PAPER PUBLICATION

Defendants 1 & 2
1) Mr. Karimullah Shaik, S/o.Nanne Saheb, residing at RS No.91/B, Ground Floor, Flat No.103, Karthikeya Residency, West Ibrahimpatnam, Krishna District, Andhra Pradesh-521456.
2) Mrs. Naziroon Shaik, W/o. Karimullah, residing at RS No.91/B, Ground Floor, Flat No.103, Karthikeya Residency, West Ibrahimpatnam, Krishna District, Andhra Pradesh-521456.
WHEREAS the Applicant has instituted an application Under Section 19 of the Recovery of Debts Due to Banks and Financial Institutions Act 1993 against the above defendants for the recovery of loan amount together with current and future intrest,costs and other reliefs.The above mentioned defendant/s are therefore hereby directed to appear before this Tribunal in person or through an advocate or duly authorized agent, in support of your defense to show cause on 11-07-2025 at 10.30 A.M as to why relief's prayed for should not be granted. Take notice that in case of default the application will be heard and determind in your absence.
Given under my hand and the seal of this tribunal on this the day of 11th June 2025 at Visakapatnam.

SIGNATURE OF THE OFFICER AUTHORISED TO ISSUE SUMMONS

కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) సిండికేట్ Syndicate
ఎఆర్ఎమ్ బ్రాంచ్ (13591)
మెలోడీ సినిమా థియేటర్ ఎదురుగా, సూర్యాభాగ్, విశాఖపట్నం. ఫోన్: 8332956773

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు సెక్షన్ 13(8) క్రింద
REDEMPTION NOTICE

టు:
ఋణగ్రహీత: మెస్సర్స్ మారుతీ కాటన్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రాతినిధ్యం వహిస్తున్న డైరెక్టర్ **శ్రీ పచ్చల శ్రీనివాసరావు, తండ్రి: పి. శివ శంకరరావు,** ఎస్.నెం. 172/4, 172/5 & 172/6, గ్రరాజుచీపురుపల్లి, రాజాం మండలం, శ్రీకాకుళం జిల్లా, ఆంధ్రప్రదేశ్-535128. **డైరెక్టర్/హామీదారు: 1. శ్రీ పచ్చల శ్రీనివాసరావు, తండ్రి: పి. శివ శంకరరావు,** డి.నెం. 5-72-75, పండరీపురం, 1వ లేన్ కట్ రోడ్డు, గుంటూరు సిటీ, ఆంధ్రప్రదేశ్-522002, **2. శ్రీమతి పచ్చల సునీత, భర్త: శ్రీ పచ్చల శ్రీనివాసరావు,** డి.నెం. 5-72-75, పండరీపురం, 1వ లేన్ కట్ రోడ్డు, గుంటూరు సిటీ, ఆంధ్రప్రదేశ్-522002.
డియర్ సర్/మేడమ్,

విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ అఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 సెక్షన్ 13(8) క్రింద తిరిగి పొందు హక్కు ఉపయోగించుకోవాల్సిందిగా కోరుతూ నోటీసు (ఇక మీదట "చట్టం"గా రిఫర్ చేయబడును).

కెనరా బ్యాంక్, ఎఆర్ఎమ్ బ్రాంచ్, విశాఖపట్నం యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు (ఇకపై "సెక్యూర్డ్ క్రెడిటార్" గా రిఫర్ చేయబడును), సదరు సర్ఫేసీ చట్టంలోని సెక్షన్ 13 (8) క్రింద చదవబడు రూల్ 8(6) అనుసరించి మీ అందరికీ ఈ నోటీసును జారీచేయడమైనది.

ఋణగ్రహీత/సంస్థ మెస్సర్స్ మారుతీ కాటన్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్, తనఖాదారు మరియు హామీదారులు (పైన తెలిపిన పేర్లు) వారిని లోను అకౌంట్‌కు సంబంధించిన బకాయి **రూ.13,34,73,975.66/- (అక్షరాల పదమూడు కోట్లు ముప్పై నాలుగు లక్షల డబ్బై మూడు వేల తొమ్మిది వందల డబ్బై ఐదు రూపాయలు మరియు అరవై ఆరు పైసలు)** మరియు వడ్డీతో కలిపి మొత్తం చెల్లించవలసినదిగా కోరుతూ **కెనరా బ్యాంక్** యొక్క అధీకృత అధికారి **చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద 07.07.2023 తేదిన మీకు డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.**

పైన తెలిపిన డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో ఋణగ్రహీత/సంస్థ తనఖాదారు మరియు హామీదారులు (పైన తెలిపిన పేర్లు) విఫలమైనందున **కెనరా బ్యాంక్** యొక్క అధీకృత అధికారి **తేది. 22.09.2023** న మీ సెక్యూర్డ్ ఆస్తులను సదరు చట్టం నందలి సెక్షన్ 13(4) క్రింద లాంఛనాత్మక **స్వాధీనం తీసుకున్నారు** మరియు చట్ట ప్రకారం సదరు స్వాధీనత నోటీసును **సాక్షి & ది హిందూ** వార్తాపత్రికలలో తేది.23.09.2023 న ప్రచురించడమైనది.

ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా మీరు తేది. **25.06.2025** నాటికి చెల్లించవలసిన బకాయి **రూ.18,80,13,077.79/- (అక్షరాల పద్దెనిమిది కోట్ల ఎనభై లక్షల పదమూడు వేల డెబ్బై ఏడు రూపాయల డెబ్బై తొమ్మిది పైసలు మాత్రమే)** + వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు కలిపి మొత్తంను చెల్లించి బ్యాంకు వారు స్వాధీనం చేసుకున్న మీ ఆస్తులను విడిపించుకొనుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల గౌరవనీయ హైకోర్టు, హైదరాబాద్ న్యాయవ్యవస్థ నిర్దేశించిన రిట్ పిటీషన్ నెం. 8155/2018 ప్రతిపాదనకు అనుగుణంగా ఆఖరి మరియు చివరి అవకాశం ఇవ్వబడినది. ఒకవేళ మీరు చెల్లించుటలో విఫలమైనట్లయితే, దిగువ వివరించిన ఏదేని విధానాల ద్వారా అమ్మకం జరుపుటకు దినపత్రికలో అమ్మకం ప్రకటన ప్రచురితమవుతుంది.(ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయువారినుండి లేదా సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు ఆసక్తి గల వారినుండి కొటేషన్లు ఆహ్వానించుట లేదా (బి) ప్రజలనుండి టెండరు ఆహ్వానించుట లేదా సి) ఇ-వేలం పద్ధతిలో బహిరంగ వేలంను నిర్వహించుట లేదా (డి) ప్రైవేట్ ట్రీటీ. దిన పత్రికలలో అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 13(8) ప్రకారం మీరు మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనే హక్కు కలిగి ఉంటారు, ఒకవేళ విఫలమైనచో సెక్షన్ 13(8) ప్రకారం ఆస్తిని విడిపించుకొనే హక్కును కోల్పోవుదురు.

చట్టం నందు / అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో బ్యాంకునకు ఎలాంటి ఇతర హక్కులకు భంగం వాటిల్లకుండా లేకుండా ఈ నోటీసు జారీ చేయడమైనది.

తేది: 25.06.2025, ప్రదేశం: విశాఖపట్నం — **సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్**

ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్
(గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్ మరియు ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో విలీనమైనది)
IDFC FIRST Bank
CIN : L65110TN2014PLC097792
రిజిష్టర్డు ఆఫీసు: కెఆర్ఎం టవర్స్, 8వ అంతస్తు, హ్యారింగ్టన్ రోడ్, చెట్పెట్, చెన్నై-600031.
TEL: +91 44 4564 4000 | FAX: +91 44 4564 4022.

అనుబంధం 4 (రూల్ 8(1))
స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

ఏదైతే, క్రింది సంతకందారు **ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్ మరియు ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ తో విలీనమైనది)** యొక్క అధీకృత అధికారిగా, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, తేది: **12.04.2025** నాటి డిమాండ్ నోటీసు జారీచేసి, రుణగ్రహీత, సహ-రుణగ్రహీతలు మరియు హామీదారులు **1. మెసర్స్ నకోదా కార్పొరేషన్, 2. దిలీప్ కుమార్ ఛౌహాన్, 3. శోభా చౌహాన్** లను సదరు డిమాండ్ నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొనబడిన మొత్తాలు **09.04.2025** నాటికి గల మొత్తాలు **రూ.57,53,121/- (రూపాయలు యాభై ఏడు లక్షల యాభై మూడు వేల నూటా ఇరువై ఒకటి మాత్రమే)** లను తిరిగి చెల్లించవలసిందిగా కోరబడినది.
రుణగ్రహీతలు మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలం చెందియున్నందున, ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సర్వజనులకు ప్రకటన ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు ది సెక్యూరిటీ ఇంటరెస్టు (ఎన్ఫోర్సుమెంటు) రూల్సు, 2002 యొక్క రూలు 8తో చదువబడే చట్టం యొక్క సెక్షను 13 యొక్క సబ్-సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, ఇందు దిగువ వివరించిన ఆస్తిని **21 జూన్, 2025న స్వాధీనంచేసుకున్నారు.**
ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు సర్వజనులను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, ఆస్తితో లావాదేవీలు జరుపరాదని మరియు ఆస్తితో ఏవేని లావాదేవీలు జరుపుట అనునది, **ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్ మరియు ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ తో విలీనమైనది)**నకు డిమాండ్ నోటీసు తేదీ నుండి తదుపరి వడ్డీ& ఇతర చార్జీలతోసహా డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాలు **రూ.57,53,121/- (రూపాయలు యాభై ఏడు లక్షల యాభై మూడు వేల నూటా ఇరువై ఒకటి మాత్రమే)** లను మరియు దానిపై వడ్డీతోసహా చెల్లింపులుచేయుటకులోబడి ఉంటుంది.
సెక్యూర్డ్ అసెట్స్‌ను విడిపించుకొనుటకు, అందుబాటులోగల సమయంకు సంబంధించి, చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) యొక్క నియమాలపై రుణగ్రహీతలు శ్రద్ధవహించవలసిందిగా కోరబడుచున్నది.

స్థిరాస్తుల వివరణ:
ఎస్.ఆర్.ఓ ఇబ్రహీంపట్నం, కృష్ణా జిల్లా, ఆం.ప్ర పరిధిల్లో గొల్లపూడి లోగల ఆర్.ఎస్ నం. 511, డోర్ నం.20-149/సి 505 లో "చలమయ్య & తెలప్రోలు టవర్స్" పేరు& స్టైల్‌తో నిర్మించిన ఏదైతే అపార్టుమెంట్ లో రోడ్డుకు వదిలిన తరువాత మరియు మిగతా విస్తీర్ణం 4522.26 చ.గ.లు లేదా 3781.197చ.మీ.లు, ఏదైతే 100.0చ.గ.లకుగాను పూర్తి విస్తీర్ణం 4623.37చ.గ.ల కుగాను 41.0చ.గ.లు లేదా 34.28చ.మీ.ల విస్తీర్ణంతో విడదీయలేని వాటా మరియు అన్ని ఇతర ఉమ్మడి వసతులు (ఫ్లాట్ 940చ.అ.లు మరియు కార్ పార్కింగ్ 100చ.అ.ల పూర్తి విస్తీర్ణం)తో పాటు, 840.0చ.అ.లు, 100.0చ.అ.లు ఉమ్మడి ఏరియా, 100.0చ.అ.ల కార్ పార్కింగ్ యొక్క ప్లింత్ ఏరియాతో 4వ అంతస్తు "సి" బ్లాక్ లో ఫ్లాట్ నం.505 యొక్క మొత్తం భాగం. మరియు **సరిహద్దులు: ఫ్లాట్ యొక్క సరిహద్దులు: తూర్పు:** ఫ్లాట్ నం.504, **పడమర:** ఒపెన్ టు స్కై, **ఉత్తరం:** కారిడార్ & మెట్లు, **దక్షిణం:** ఒపెన్ టు స్కై, **సైటుకు సరిహద్దులు: తూర్పు:** యెనిగల్ల పూర్ణచంద్ర రావు & ఇతరుల నుండి కొనుగోలుచేసిన ఇతరుల ఆస్తి, **పడమర:** కామటి నాగేశ్వర కు చెందిన ల్యాండ్, **ఉత్తరం:** ముప్ప నారాయణకు చెందిన ల్యాండ్, **దక్షిణం:** పంచాయతి రోడ్డు.

సం/-
అధీకృత అధికారి
ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్
(గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్ మరియు ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో విలీనమైనది)
తేది: 21.06.2025
ప్రదేశం: ఆం.ప్ర.
Loan Account No: 10051908858

ఆఖరులో హడావుడి..!

- మూడు రోజుల్లో ముగియనున్న గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల బదిలీలు
- హడావుడిగా ఉద్యోగులను పిలిచి తూతూమంత్రంగా ప్రక్రియ
- ఇప్పటికే నేతలు చెప్పినట్లు బదిలీల జాబితా సిద్ధం చేసినట్లు ప్రచారం
- గ్రేడ్-5, 6 సచివాలయ కార్యదర్శులను పిలిచి ఆప్షనల్ ఫారం స్వీకరణ
- నేడు, రేపు మరిన్ని శాఖల ఉద్యోగులకు జిల్లా కేంద్రానికి పిలుపు
- డిఎస్‌సి పరీక్షల నేపథ్యంలో ఉద్యోగులు సతమతం

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల బదిలీల ప్రక్రియలో ఏమాత్రం పారదర్శకత లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గతంలో ఎన్నడూ లేనివిధంగా సచివాలయ ఉద్యోగుల బదిలీలు పూర్తిగా రాజకీయ నాయకుల కనుసన్నల్లో సాగుతోంది. దీంతో ఉద్యోగులకు అసలు ఏం జరుగుతుందో కూడా తెలియని పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికే రాజకీయ నాయకులు చెప్పినట్లు బదిలీల జాబితాలు తయారైపోయాయని, ఇప్పుడు జరుగుతున్న తతంగమంతా తూతూమంత్రమే అనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. బదిలీకి సంబంధించిన ఉత్తర్వులు వెలువడి దాదాపు 20 రోజులు కావొస్తున్నా పట్టించుకోని ఆయా శాఖల అధికారులు, మూడు రోజుల్లో గడువు ముగుస్తుందనగా హడావుడి చేస్తున్న పరిస్థితి ఉంది. దీంతో గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల బదిలీలపై తీవ్ర విమర్శలు నెలకొన్నాయి. ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాలో దాదాపు 1100 వరకూ గ్రామ, వార్డు సచివాలయాలు ఉన్నాయి. 8,500 మంది వరకూ ఉద్యోగులు పని చేస్తున్నారు. ఐదేళ్లు పూర్తయిన ప్రతి సచివాలయ ఉద్యోగి బదిలీ కావాల్సిందేనని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో మూడొంతులు మంది ఉద్యోగులకు బదిలీలు తప్పనిసరిగా మారింది. ఈ నెల 12న బదిలీల ఉత్తర్వులు వెలువడ్డాయి. ఇప్పటి వరకూ బదిలీల ప్రక్రియను అధికారులు ప్రారంభించలేదు. మరో మూడు రోజుల్లో గడువు ముగుస్తుందనగా ఇప్పుడు సచివాలయ ఉద్యోగులను జిల్లా కేంద్రానికి పిలిచి హడావుడి చేస్తున్న పరిస్థితి ఉంది. ఈ నెల 27న శుక్రవారం సచివాలయాల్లోని గ్రేడ్-5, 6 కార్యదర్శులకు ఏలూరు జిల్లా పరిషత్ సమావేశపు హాలులో బదిలీల ప్రక్రియ ప్రారంభించారు. దీంతో గ్రేడ్-5 కార్యదర్శులు 88 మంది, గ్రేడ్-6 కార్యదర్శులు 304 మంది తరలొచ్చారు. డిపిఒ కె.అనురాధ ఆధ్వర్యంలో పంచాయతీ అధికారులు ఉద్యోగుల నుంచి ఆప్షన్ ఫారాలు తీసుకున్నారు. ఉద్యోగులకు ఒక ఫారం ఇచ్చి అందులో ఉద్యోగి వివరాలతోపాటు, మూడు స్థానాలకు సంబంధించి ఆప్షన్లు రాయించి తీసుకున్నారు. 28వ తేదీ శనివారం ఇంజినీరింగ్, సర్వేయర్ ఉద్యోగులను, 29న ఆదివారం వెల్ఫేర్ ఉద్యోగులను సైతం ఏలూరు రావాలని పిలిచినట్లు తెలుస్తోంది. మహిళా పోలీసులు, అగ్రికల్చర్, ఫిషరీస్ అసిస్టెంట్లకు సంబంధించి ఇంకా పిలుపు రాలేదని తెలిసింది. శుక్రవారం రాత్రి, లేదా శనివారం వారికి పిలుపు రావొచ్చని తెలుస్తోంది. మరోపక్క డిఎస్‌సి పరీక్షలు జరుగుతున్నాయి. వచ్చే నెల రెండో తేదీ వరకూ పరీక్షలు జరగనున్నాయి. ఎంతోమంది సచివాలయ ఉద్యోగులు ఈ పరీక్ష రాస్తున్నారు. ఈ పరిస్థితుల్లో బదిలీల పిలుపు రావడంతో ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఉద్యోగులు ఇస్తున్న ఆప్షనల్ ఫారాల ఆధారంగా బదిలీలు జరుగుతాయా.. లేక రాజకీయ నాయకులు చెప్పినట్లు జరుగుతాయా అని ఉద్యోగుల్లో పెద్దఎత్తున చర్చ సాగుతోంది.

ఆప్షన్లు ఇచ్చేందుకు ఏలూరు జిల్లాపరిషత్ సమావేశం హాలుకు వచ్చిన గ్రేడ్-5,6 కార్యదర్శులు

ఇప్పటికే బదిలీల జాబితా సిద్ధం..?

సచివాలయ ఉద్యోగుల బదిలీల ఉత్తర్వులు వెలువడగానే గతంలో ఎన్నడూ లేనివిధంగా గందరగోళం నెలకొంది. గ్రామంలోని అధికార పార్టీ నాయకునితో అనుమతిపత్రం తెచ్చుకుంటే.. ఎంఎల్‌ఎ లేఖ ఇస్తారని, అందుకు అనుగుణంగా బదిలీలు ఉంటాయని నాయకులు తెలిపారు. దీంతో సచివాలయ ఉద్యోగులంతా అధికార పార్టీ నాయకులు, ఎంఎల్‌ఎ కార్యాలయాలకు క్యూ కట్టిన పరిస్థితి నెలకొంది. గ్రామాల్లోని రాజకీయ నాయకుల అనుమతి పత్రాలు తీసుకుని ఎంఎల్‌ఎ కార్యాలయాలకు సమర్పించారు. ఎంఎల్‌ఎల నుంచి సంబంధిత లేఖలు ఆయా శాఖల ఉన్నతాధికారుల కార్యాలయాలకు చేరినట్లు తెలుస్తోంది. ఇప్పటికే రాజకీయ నాయకుల లేఖల ఆధారంగా బదిలీల జాబితా తయారైపోయిందని, అధికారులు చేస్తున్న ఆప్షనల్ ప్రక్రియ హడావుడంతా వట్టి బూటకమనే విమర్శలు విన్పిస్తున్నాయి. కొన్నిచోట్ల సచివాలయాల ఉద్యోగుల నుంచి రాజకీయ నాయకులు సొమ్ము కూడా వసూలు చేసినట్లు ఆరోపణలు విన్పిస్తున్నాయి. సచివాలయ ఉద్యోగుల బదిలీల ప్రక్రియను అత్యంత దారుణంగా మార్చారనే చర్చ ఉద్యోగుల్లో నెలకొంది. వికలాంగులు, స్పౌజ్ కేటగిరీలకు సంబంధించిన నిబంధనలు పరిగణనలోకి తీసుకుంటారా.. ఏకపక్షంగా రాజకీయ నాయకులు చెప్పినట్లు బదిలీలు చేసేస్తారా అనేది తేలాల్సి ఉంది. రేషనలైజేషన్ చేయకుండా బదిలీల ప్రక్రియ జరుగుతుండటంతో తీవ్ర గందరగోళం నెలకొంది. కూటమి ప్రభుత్వం బదిలీల వ్యవహారంలో ఏమాత్రం పారదర్శకత పాటించడం లేదనే విమర్శలు విన్పిస్తున్నాయి.

శ్రీశైలానికి కొనసాగుతున్న వరద ప్రవాహం

- 865 అడుగులకు జలాశయం నీటిమట్టం

ప్రజాశక్తి - శ్రీశైలం ప్రాజెక్టు

కృష్ణ ఎగువ పరివాహక ప్రాంతాలైన మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా శ్రీశైలం జలాశయానికి వరద నీటి ప్రవాహం కొనసాగుతుంది. శుక్రవారం సాయంత్రం ఆరు గంటల సమయానికి జూరాల నుండి విద్యుత్ ఉత్పాదన ద్వారా 86, 406 క్యూసెక్కులు,(స్పిల్వే) గేట్ల ద్వారా 21,919 క్యూసెక్కులతో 1,08,325 క్యూ సెక్కుల నీరు జలాశయానికి చేరుతున్నాయి. ప్రస్తుతానికి సుంకేసుల నుండి నీటి ప్రవాహం నిలిచిపోయింది. అదే సమయానికి జలాశయ నీటి మట్టం క్రమంగా పెరుగుతూ 865.70 అడుగులకు చేరగా, నీటి నిలువ సామర్థ్యం 215 టిఎంసిలకు గాను ప్రస్తుతం 125.1322 టిఎంసిలుగా నమోదు అయింది. శ్రీశైలం బ్యాక్ వాటర్ నుండి మహాత్మా గాంధీ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్‌కు 1,0 72 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. తెలంగాణ పరిధిలోని ఎడమ గట్టు భూగర్భ జల విద్యుత్తు కేంద్రంలో గడచిన 24 గంటలూ విద్యుత్ ఉత్పత్తి చేయలేదు. కుడిగట్టు జల విద్యుత్ కేంద్రంలో నామమాత్రపు 336 క్యూసెక్కుల నీటితో 0.178 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తిని చేశారు.

సినీ పక్కిలో రూ.7 లక్షలు అపహరణ

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

ఆళ్లగడ్డ పట్ట ణంలోని విశ్వ శాంతి స్కూల్ వద్ద శు క్రవారం పట్ట గలే గుర్తు తెలియని ఆగంతకులు కారు అద్దాలు పగలగొట్టి చోరీకి పాల్పడ్డాడు. శనివారం అహోబిలంలో జరిగే వేలం పాట కోసం అనగొండ నరసింహ అనే వ్యక్తి ఆళ్లగడ్డలోని ఒక బ్యాంకులో గోల్డ్ లోన్ పెట్టి రూ.7 లక్షలు బ్యాంకు నుండి విత్‌డ్రా చేశాడు. బైక్ పై వచ్చిన వ్యక్తులు కారును ఫాలో అయి విశ్వశాంతి స్కూల్ వద్ద కారు అద్దాలను పగలగొట్టి చోరీకి పాల్పడ్డారు. బాధితుడు టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

ప్రొవిజనల్ మెరిట్ జాబితా విడుదల అభ్యంతరాలు స్వీకరణ

ప్రజాశక్తి-కంటోన్మెంట్ (విజయనగరం)

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ఆధ్వర్యాన 20 కేటగిరీలలో మొత్తం 91 ఉద్యోగాలను భర్తీకి నోటిఫికేషన్ ఇచ్చామని, 1 కేటగిరికి సంబందించిన ప్రొవిషనల్ మెరిట్, 5 కేటగిరీలకు సంబందించిన స్పీకింగ్ ఉత్తర్వులు విడుదల చేశామని మెడికల్ కాలేజి ప్రిన్సిపాల్ కె.పద్మలీల తెలిపారు. 1వ కేటగిరికి సంబందించిన ప్రొవిషనల్ మెరిట్, 5 కేటగిరీలకు సంబందించిన స్పీకింగ్ ఆర్డర్స్ http://vizianagaram.ap.gov.in, http://vizianagaram. nic.in వెబ్‌సైట్‌లో గవర్నమెంట్ మెడికల్ కాలేజీ, విజయనగరం gmcvizianagaram.ap.gov.in లో పొందుపర్చినట్లు తెలిపారు. సైకియాట్రీ సోషల్ వర్కర్, ఓటీ టెక్నీషియన్, డెంటల్ టెక్నీషియన్, ల్యాబ్-అటెండెంట్, ఎలక్ట్రికల్ హెల్పర్, స్టోర్ అటెండెంట్పోస్ట్ లలో 1 కేటగిరీ ప్రొవిషనల్ మెంట్ జాబితాలో అభ్యంతరాలను జూన్ 28, జూన్ 30 నుండి జూలై 5 తేదీ లోగా మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్‌కు లిఖిత పూర్వకముగా సరైన ఆధారాలతో సమర్పించాలని తెలిపారు.

మూలపేటలో ప్లాస్టిక్ పరిశ్రమ

- స్థల పరిశీలన చేసిన అమెరికా కంపెనీ

ప్రజాశక్తి - నౌపడ (శ్రీకాకుళం జిల్లా)

శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళి మండలం మూలపేట పోర్టు సమీపంలో ఎగ్జాన్‌మొబిల్ ప్లాస్టిక్ పరిశ్రమ స్థాపనకు అనువైన స్థలాన్ని గుర్తించేందుకు అమెరికా కంపెనీ ప్రతినిధుల బృందం శుక్రవారం పర్యటించింది. గ్రోత్ వెంచర్స్ ఆపర్చునిటీ మేనేజర్ జాయ్ వెస్ట్‌కాట్, సప్లై చైన్ మేనేజర్ సే లింలా, ప్రాజెక్టు ఇంజనీరు డిపి ప్రసన్న, ఫెసిలిటీ ఇంజనీర్ శ్రీజ్ రామచంద్రన్‌తో కూడిన బృందానికి టెక్కలి ఆర్‌డిఒ ఎం.కృష్ణమూర్తి వివరాలు అందించారు. ఈ పరిశ్రమ కోసం 1250 ఎకరాల స్థలం అవసరమని, దీని విలువ సుమారు రూ.83,500 కోట్లు ఉంటుందని అధికారులు చెప్పారు. ఈ ప్లాంట్‌లో పాలీ ఇథిలిన్, పాలీ ప్రొపిలిన్ వంటి ఉత్పత్తులు చేయనున్నట్లు తెలిపారు. పోర్టు నిర్మాణం, రోడ్డు, రైల్వే లింకులు, పరిసర ప్రాంత భూముల వివరాలను బృంద సభ్యులు అడిగి తెలుసుకున్నారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మూలపేట పోర్టు అభివృద్ధి దశలను అధికారులు వారికి వివరించారు. పోర్టు పనులు శరవేగంగా సాగుతున్నాయని తెలిపారు. అనంతరం కంపెనీ ప్రతినిధుల బృందం శ్రీకాకుళంలో కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌ను మర్యాదపూర్వకంగా కలిసింది. పరిశ్రమల స్థాపనకు పూర్తి సహకారం అందిస్తామని కలెక్టర్ భరోసానిచ్చారు. కార్యక్రమంలో ఎపి ఇడిబి ప్రతినిధి రంజిత్ కుమార్, సంతబొమ్మాళి తహశీల్దార్ హేమసుందరరావు తదితరులు పాల్గొన్నారు.

ఆశా కార్యకర్తల పోస్టులకు నోటిఫికేషన్ జారీ

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

తూర్పుగోదావరి జిల్లాలోని వైద్య ఆరోగ్య శాఖలో ఆశా కార్యకర్తల పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదలైంది. అనపర్తి-3, బిక్కవోలు-1, రంగంపేట-2, రాజమహేంద్రవరం రూరల్-4, కడియం-3, రాజానగరం-2, కోరుకొండ-2, సీతానగరం 2, గోకవరం-1, దేవరపల్లి-3, నల్లజర్ల-2, తాళ్ళపూడి-1, కొవ్వూరు రూరల్-1, చాగల్లు-1, పెరవలి-1, ఉండ్రాజవరం-1, మండలాల్లో 30 ఆశా కార్యకర్తలు పోస్టులకు దరఖాస్తులు స్వీకరించనున్నారు. ఈ నెల 28 నుంచి జులై 5వరకూ స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకటేశ్వరరావు తెలిపారు. దరఖాస్తు ప్రక్రియ, అర్హతలు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో లేదా, www.eastgodavari.nic.inలో పొందుపరిచాన్నారు.

equitas Equitas Small Finance Bank
ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో ఈక్విటాస్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పిలువబడేది)
కార్పొరేట్ కార్యాలయం : నెం. 769, స్పెన్సర్స్ ప్లాజా, 4వ అంతస్తు, ఫేజ్-II, అన్న సలై, చెన్నై-600002.

(సెక్షన్ రూలు 8 (1) క్రింద-స్థిరాస్తి కొరకు) స్వాధీనతా నోటీసు

ఏదైతే, దిగువసంతకందారు అయిన మెస్సర్స్. ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి, సెక్యూరిటైజేషన్ అండ్ రీఎన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 (2002 యొక్క 54) క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క (రూల్ 3)తో చదువుతూ సెక్షన్ 13(12) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ డిమాండ్ నోటీసును జారీ చేయడమైనది. సదరు నోటీసు రసీదు తేదీ నుండి 60 రోజులలోగా నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని చెల్లించమని క్రింద పేర్కొన్న రుణగ్రహీలను పిలువడమైనది. రుణగ్రహీతలు సదరు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, ఈ క్రింద పేర్కొనబడిన రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలకు తెలియజేయునది ఏమనగా, దిగువసంతకందారు సెక్యూరిటీ ఇంట్రస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 యొక్క రూలు 8 తో చదువుతూ సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (4) క్రింద దిగువ వివరించిన ఆస్తులను స్వాధీనం చేసుకోవడమైనది. ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదు మరియు ఏవైనా లావాదేవీలు మెసెర్స్. ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్‌కు దానిపై వడ్డీతో సహా చెల్లించి జరుపవచ్చు. రుణగ్రహీత జాగ్రత్త వహించవల్సింది ఏమనగా సెక్యుర్డ్ అసెట్స్‌ను విడిపించుకొనుటకు మీకు లభించిన సమయం మేరకు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనలను అహ్వానించడమైనది.

క్ర. సం.	రుణగ్రహీతలు/ హామీదారుల పేరు	సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ	డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం	స్వాధీనత తీసుకున్న తేది
1.	శాఖ : విజయవాడ ఎల్ నెం.: **SEVJAWD0298765** రుణగ్రహీతలు : శ్రీ. షేక్ జిలాని, సహ రుణగ్రహీత : శ్రీమతి. షేక్ షాహిన	**అంశం-1 :** కృష్ణాజిల్లా రిజిస్ట్రేషన్, నూజివీడు ఎస్ఆర్ఓ, జి.కొండూరు మండలం, చెవుటూరు గ్రామం మరియు గ్రామ పంచాయతీ వద్ద ఉన్న ఆర్.ఎస్.నం.171/3 లో రెసిడెన్షియల్ ఇంటి బేరింగ్ డో.నం.3-17, మూల్యాంకనం నం.628, కొలత 145.2 చ.గ.లు. లేదా 121.40 మీ.లు. క్రింది విధంగా ఉన్న **సరిహద్దులు : ఉత్తరం :** రోడ్డు, **దక్షిణం:** ఉమ్మడి కొండ ఆస్తి, **తూర్పు:** పంచాయతీ షేక్ ఖాజాబీ, **పడమర :** రోడ్డు. కొలతలు : కృష్ణ రిజిస్ట్రేషన్ జిల్లా, నూజివీడు సబ్ రిజిస్ట్రేషన్ పరిధిలో ఉన్న కొలత 145.2 చ.గ.లు. లేదా 121.40 మీ.లు.	**20.11.2024 & 536922**	**24.06.2025**

తేది : 28.06.2025, ప్రదేశం : కృష్ణ — అధీకృత అధికారి, ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
స్పెషల్ కలెక్టరు (భూసేకరణ) వారి కార్యాలయము, పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

ఫారం నెం.VI (ఎ)

Ref: B1/30/2025 — ది.27-06-2025

(2013 భూసేకరణ, పునరావాసం, పున:స్థాపనలలో నిష్పాక్షిక నష్టపరిహారం పొందే హక్కు పారదర్శకత చట్టం నందలి సెక్షన్ 11(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014లో రూల్ 19, సబ్ రూల్(1) ననుసరించి)

ప్రాథమిక ప్రకటన

ఈ దిగువ షెడ్యూల్‌లో చూపబడిన అల్లూరి సీతారామరాజు జిల్లా, గంగవరం మండలం, దొరమామిడి గ్రామం నందలి భూమి ప్రజాహిత కార్యాలకు అనగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు క్రింద వి.ఆర్.పురం మండలం, చొప్పల్లి గ్రామంలోని గిరిజన రైతుల నుండి సేకరించిన భూమికి బదులుగా పునరావాస, పునస్థాపనల క్రింద వారికి భూమిని కేటాయించు నిమిత్తము భూమి అవసరమైనట్లు ప్రాజెక్ట్ అధికారి, చింతూరు, అల్లూరి సీతారామరాజు జిల్లా వారు భావించినందున 2013, భూసేకరణ, పునరావాసం, పున:స్థాపనలలో నిష్పాక్షిక నష్టపరిహారం పొందే హక్కు, పారదర్శకత చట్టం నందలి 11వ విభాగపు 1వ ఉప విభాగములోని నిబంధనల ననుసరించి ఈ విషయం గురించి ఇందుకు సంబంధించిన యావన్మందికి తెలియజేయడం కొరకు ఇందుమూలముగా నోటీసు జారీ చేయబడినది.

పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టుకు సంబంధించి పర్యావరణ ప్రభావం మదింపు (ఇఐఏ) క్లియరెన్స్ భారత ప్రభుత్వం వారి అటవీ మరియు పర్యావరణ మంత్రిత్వ శాఖ వారి లేఖ నెం. జె-12011/74/2005-1ఎ1, తేది.25-10-2005 ప్రకారం జారీ చేయబడినది. చట్టంలోని విభాగం 43(1) క్రింద ప్రభావిత కుటుంబాలకు పునరావాసం మరియు పున:స్థాపన కొరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సాధారణ పరిపాలన శాఖ ది. 10-05-2020వ తేదీన జారీ చేసిన జి.ఓ.యం.యస్. నెం. 42 ప్రకారం ప్రాజెక్టు నిర్వాహకులు నియమించబడినారు. ప్రత్యేక కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా వారు చట్టంలోని విభాగము 12 క్రింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించేందుకు స్పెషల్ డిప్యూటీ కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, వి.ఆర్.పురం యూనిట్-II, చింతూరు వారికి, వారి సిబ్బందికి ఇందుమూలముగా అధికారము ఇచ్చియున్నారు.

పై చట్టంలోని సెక్షన్ 11(4) ననుసరించి, ఈ ప్రాథమిక ప్రకటన వెలువడిన తేదీ నుంచి ప్రత్యేక కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం/ స్పెషల్ డిప్యూటీ కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, వి.ఆర్.పురం యూనిట్-II, చింతూరు వారి ముందస్తు అనుమతి లేనిదే ఏ వ్యక్తి ఈ ప్రకటనలో తెలిపిన భూమిని ఏవిధమైన అమ్మకం/ కొనుగోలు (క్రయ, విక్రయాలు) లేదా ఏవిధమైన లావాదేవీలు జరపరాదని తెలియజేయడమైనది. పై చట్టంలోని సెక్షన్-15 ననుసరించి భూసేకరణపై ఏమైనా అభ్యంతరములు/ ఆక్షేపణలు ఉన్న యెడల సంబంధించిన వ్యక్తి/ వ్యక్తులు ఈ ప్రకటనను ప్రచురించబడిన తేదీ నుండి 60(అరువది) దినములలోగా కలెక్టరు/ ప్రత్యేక కలెక్టరు, పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారి ఎదుట అభ్యర్ధనలు దాఖలు చేసుకొనవచ్చును.

షెడ్యూలు

జిల్లా: అల్లూరి సీతారామరాజు — మండలం: గంగవరం — గ్రామం: దొరమామిడి

క్రమ సంఖ్య	సర్వే నెం./ స.డి.నెం.	వర్గీకరణ	మొత్తం విస్తీర్ణం య.సెంట్లు	భూసేకరణ క్రింద విస్తీర్ణం య.సెంట్లు	సంబంధించిన ఆసామి పేరు మరియు చిరునామా	సరిహద్దులు ఉత్తరం	దక్షిణం	తూర్పు	పడమర	చెట్లు/కట్టడములు వగైరా వివరములు
(1)	(2)	(3)	(4)	(5)	(6)	(7)	(8)	(9)	(10)	(11)
1	128/1	మెట్ట	10.82	10.82	1. శారపు వెంకటేశ్వరరావు తండ్రి: చిన్నలు దొర 2. శారపు రమన్నా దొర తండ్రి: చిన్నాలు దొర	గంగవరం, లక్కొండ	127	129	125	తాటి చెట్లు, నిమ్మకాయ చెట్లు, వెదురు చెట్లు, జీడిమామిడి చెట్లు
2	129/1	మెట్ట	10.00	10.00	పండా గంగరాజు	లక్కొండ	133, 131	129 పార్ట్	127	
మొత్తం విస్తీర్ణం				20.82						

సం/- **కె.ఆంజనేయులు,** భూసేకరణాధికారి మరియు స్పెషల్ డిప్యూటీ కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, వి.ఆర్.పురం యూనిట్-2, చింతూరు

సం/- **యస్.సరళావందనం,** భూసేకరణాధికారి మరియు స్పెషల్ కలెక్టరు (భూసేకరణ) పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్
మీ కుటుంబ బ్యాంక్, భారతదేశం అంతటా

అస్సెట్ రికవరీ మేనేజ్‌మెంట్ బ్రాంచ్, 1వ అంతస్తు, ప్లాట్ నెం. 50, శ్రీనగర్ కాలనీ, రోడ్ నెం. 3, బంజారాహిల్స్, హైదరాబాద్-500073,
ఫోన్: 040-23755686/23745686
ఇ-మెయిల్: hyd.arm@ktkbank.com
వెబ్‌సైట్: www.karnatakabank.com
CIN: L85110KA1924PLC001128

స్థిరాస్తుల యొక్క అమ్మకపు ప్రకటన

స్థిరాస్తుల అమ్మకానికి 2002 నాటి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలలోని నిబంధన 8(6) అంశాలతో చదువుకొనేలా 2002 నాటి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ క్రింద ఇవ్వబడిన ఇ-వేలం అమ్మకం ప్రకటన.
రుణదాతకు మార్ట్‌గేజి చేసిన/చార్జి చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను **కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్,** అధీకృత అధికారిచే స్వాధీనం చేసుకోబడినదని, సదరు ఆస్తులను రుణదాతచే **"ఎక్కడ ఉన్నది అక్కడే" "ఉన్నది ఉన్నట్లే"** మరియు **"యదాతథం"** ప్రాతిపదికపై **30.07.2025** అమ్మకానికి తెలిపిన తేదీన విక్రయించబడునని దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతలు/హామీదారులు/సహపూచీదారులు బకాయిపడిన మొత్తాన్ని వసూలు చేయుటకై సదరు ఆస్తులు విక్రయించబడుచున్నవని సాధారణప్రజలకు మరియు ముఖ్యంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)లకు ఇందుమూలముగా నోటీసు ఇవ్వడమైనది.

బ్రాంచ్: గుంటూరు బ్రాంచ్, ఫోన్: 0863-2222444 (జి), 9985202444 (బిఎం), 9676444469 (ఎబిఎం)

వ.సం. 1: ఋణగ్రహీతలు/తనఖాదారులు/హామీదారులు యొక్క పేరు & చిరునామా, స్వాధీనతా యొక్క తేది మరియు సెక్యూర్డ్ ఆస్తుల యొక్క వివరములు: (1) మెస్సర్స్ ఓం సాయినాథ్ ట్రేడర్స్ ప్రతినిధిగా దాని **ప్రొప్రైటర్ శ్రీ శ్రీధర్ పద్మనాభుని,** డోర్ నెం. 19-10-143, ఏటుకూరు రోడ్, గుంటూరు-522003, **(2) శ్రీ శ్రీధర్ పద్మనాభుని తండ్రిశ్రీ కాశి విశ్వనాథం,** నివాసం: డి.నెం. 25-17-298, చిన జండ చెట్టు, 2వ లైన్, శ్రీనివాస్ రావ్ పేట, 60 అడుగుల రోడ్డు, గుంటూరు-522004, **(3) శ్రీమతి రాజ్య లక్ష్మి పద్మనాభుని భర్త శ్రీ శ్రీధర్ పద్మనాభుని,** డి.నెం. 25-17-298, చిన జండా చెట్టు, 2వ లైన్, శ్రీనివాస్ రావ్ పేట, 60 అడుగుల రోడ్డు, గుంటూరు-522004, **(4) శ్రీ రాజగోపాల్ రావ్ జల్ల తండ్రి శ్రీ జె కృష్ణ మూర్తి,** నివాసం: నెం. 15-18-52, క్రేన్ కంపెనీ దగ్గర, సంపత్ నగర్, గుంటూరు-522004. **నిర్మాణాత్మక స్వాధీనతా తేది: 06.07.2022. బకాయి మొత్తం: 1) PS(SSI)OD ఖాతా నెం. 2557000700087601** క్రింద **రూ. 87,09,590.62 (రూపాయలు ఎనభై ఏడు లక్షల తొమ్మిది వేల ఐదు వందల తొంభై మరియు పైసలు అరవై రెండు మాత్రమే)** ప్లస్ **01.05.2025** నుండి తదుపరి వడ్డీ ప్లస్ ఖర్చులు, **2) PSTL ఖాతా నెం. 2557001801151001** క్రింద **రూ. 18,44,671.87 (రూపాయలు పద్దెనిమిది లక్షల నలభై నాలుగు వేల ఆరు వందల డెబ్బై ఒక్కటి మరియు పైసలు ఎనభై ఏడు మాత్రమే)** ప్లస్ **01.05.2025** నుండి తదుపరి వడ్డీ ప్లస్ ఖర్చులు. **(1) & (2)** లు **మొత్తం కలిపి రూ. 1,05,54,262.49 (రూపాయలు ఒక కోటి ఐదు లక్షల యాభై నాలుగు వేల రెండు వందల అరవై రెండు మరియు పైసలు నలభై తొమ్మిది మాత్రమే).**

స్థిరాస్తుల యొక్క వివరణ:
ఐటం నెం. 1: శ్రీ శ్రీధర్ పద్మనాభుని పేరున ఉండి గుంటూరు, జి టి రోడ్డు, పెదకాకాని-పిహెచ్‌సి దగ్గర, జయ కోఆపరేటివ్ సొసైటీ ప్లాట్స్ ప్రక్కన, పెదకాకాని లోని డి.నెం. 481 వద్ద 302 చ॥గ॥ల విస్తీర్ణములోని నివాస ఖాళీ స్థలం ఆస్తి యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** ఎం. హిమావతి యొక్క ఆస్తి, **పడమర:** 30 అడుగు వెడల్పు రోడ్డు, **ఉత్తరం:** ప్లాట్ నెం. 40, మరియు **దక్షిణం:** ప్లాట్ నెం. 38.
రిజర్వు ధర: రూ. 21,14,000.00 (రూపాయలు ఇరవై ఒక్క లక్ష పద్నాలుగు వేలు మాత్రమే)
ధరావత్తు: రూ. 2,11,400.00 (రూపాయలు రెండు లక్షల పదకొండు వేల నాలుగు వందలు మాత్రమే)

ఐటం నెం. 2: శ్రీ శ్రీధర్ పద్మనాభుని పేరున ఉండి గుంటూరు, కపర్ది కాలనీ, సులేమాన్‌కంపెనీ ప్రక్కన, షాప్ ఎంప్లాయిస్ కాలనీ రోడ్డు దగ్గర, డి.నెంలు. 15-14-140/5 మరియు 15-14-140 దగ్గర డి.నెం. 493 వద్ద 101 చ॥గ॥ల విస్తీర్ణములోని నివాస ఖాళీ స్థలం యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** 33 వెడల్పు రోడ్డు & డి కేశవ నారాయణ యొక్క ఆస్తి, **పడమర:** సులేమాన్ కంపెనీ యొక్క ఆస్తి, **ఉత్తరం:** ఎం. శ్రీనివాస రావ్ యొక్క ఆస్తి మరియు **దక్షిణం:** డి కేశవ నారాయణ యొక్క ఆస్తి & వెంకటేశ్వర్లు యొక్క ప్లాట్ నెం. 70.
రిజర్వు ధర: రూ. 13,13,000.00 (రూపాయలు పదహూడు లక్షల పదమూడు వేలు మాత్రమే)
ధరావత్తు: రూ. 1,31,300.00 (రూపాయలు ఒక లక్ష ముప్పై ఒక్క వేల మూడు వందలు మాత్రమే)

వ.నెం. 2: ఋణగ్రహీతలు/తనఖాదారులు/హామీదారులు యొక్క పేరు & చిరునామా, స్వాధీనతా యొక్క తేది మరియు సెక్యూర్డ్ ఆస్తుల యొక్క వివరములు: (1) మెస్సర్స్ స్వర్ణలత ఎంటర్‌ప్రైజెస్ ప్రతినిధిగా దాని **భాగస్వాములు 1) శ్రీ వెంకట సత్యనారాయణ గజవెల్లి, 2) శ్రీమతి శారద గజవెల్లి,** చిరునామా: డి.నెం. 24-11-191, 1వ అంతస్తు, ఎ పట్నం బజార్, గుంటూరు-522003, ఆంధ్రప్రదేశ్ ఇంకా ఇక్కడ కూడా చిరునామా: డోర్ నెం. 24-2-35/ఎఫ్1, అమ్మ కాంప్లెక్స్, చపరాలవారి వీధి, గుంటూరు-522003, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం. **(2) శ్రీ వెంకట సత్యనారాయణ గజవెల్లి తండ్రి శ్రీ వెంకటేశ్వర్లు,** చిరునామా: డి.నెం. 25-4-131, 5వ లేన్, రమణమ్మక్షేత్రం, గుంటూరు-522003, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఇంకా ఇక్కడ కూడా చిరునామా: డోర్ నెం. 4-5-61/16, శాంతి నగర్, 2వ లేన్, సాయి బాబా రోడ్డు, గుంటూరు-522007, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మరియు **(3) శ్రీమతి శారద గజవెల్లి భర్త శ్రీ వెంకట సత్యనారాయణ గజవెల్లి,** చిరునామా: డి.నెం. 25-4-131, 5వ లేన్, రామణమ్మక్షేత్రం, గుంటూరు-522003, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం. **నిర్మాణాత్మక స్వాధీనతా తేది: 21.05.2025. బకాయి మొత్తం: PSOD ఖాతా నెం. 2557000600466501** క్రింద **రూ. 2,05,01,322.14 (రూపాయలు రెండు కోట్ల ఐదు లక్షల ఒక వెయ్యి మూడు వందల ఇరవై రెండు మరియు పైసలు పధ్నాలుగు మాత్రమే)** ప్లస్ **01.06.2025** నుండి తదుపరి వడ్డీ ప్లస్ ఖర్చుల క్రింద వర్తించును.

స్థిరాస్తుల యొక్క వివరణ:
ఐటం నెం. 1: శ్రీమతి శారద గజవెల్లి కి చెందిన ఆస్తి. గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్ జిల్లా, మేడికొండూరు మం॥, పోలేరమ్మ దేవాలయం దగ్గర, కైలాస్‌గిరి రోడ్డు, పెరెచెర్ల పంచాయతీ వద్ద డి.నెం. 583/3 గల 2197 చ॥గ॥లు లేదా 1836.95 చ॥మీ॥ల విస్తీర్ణము గల నివాస ఖాళీ స్థలం యావదాస్తి. **ఆస్తి యొక్క సరిహద్దులు: తూర్పు:** మల్లెల హరేంద్రనాథ్ చౌదరి కు చెందిన భూమి, **పడమర:** అంకిరెడ్డి కి చెందిన స్థలం, **ఉత్తరం:** పాలడుగు నారాయణ రోడ్డు కోసం వదిలిపెట్టిన ఆస్తి మరియు దక్షిణం: అహ్మద్ కు చెందిన భూమి. **లొకేషన్: అక్షాంశము & రేఖాంశము: 16.301724 & 80.359123.**
రిజర్వు ధర: రూ. 2,44,10,000.00 (రూపాయలు రెండు కోట్ల నలభై నాలుగు లక్షల పది వేలు మాత్రమే) (1% టిడిఎస్ కలుపుకొని)
ధరావత్తు: రూ. 24,41,000.00 (రూపాయలు ఇరవై నాలుగు లక్షల నలభై ఒక్క వేలు మాత్రమే)

ఐటం నెం. 2: శ్రీమతి శారద గజవెల్లి కి చెందిన ఆస్తి. గుంటూరు జిల్లా, తాడికొండ రెవెన్యూ మం॥, దామరపల్లి గ్రా॥ మరియు గ్రామ పంచాయతీ, ఆంజనేయస్వామి దేవాలయం దగ్గర ఒక్కొక్కటి 30 సెంట్ల విస్తీర్ణము (మొత్తం విస్తీర్ణం 60 సెంట్లు), దామరపల్లిలో మార్చబడిన భూమి డి.నెం. 110/1ఎ & 110/1సి యావదాస్తి. **ఆస్తి యొక్క సరిహద్దులు: డి.నెం. 110/1ఎ కొరకు: తూర్పు:** ఎన్ఎస్‌పి కెనాల్, **పడమర:** ఆర్ & బి రోడ్డు, **ఉత్తరం:** ఆళ్ళ సాంబ్రాజ్యం కు చెందిన భూమి మరియు **దక్షిణం:** కాకర్ల అంకమ్మ రావ్ కు చెందిన భూమి. **డి.నెం. 110/1సి కొరకు: తూర్పు:** కొర్రపాటి సుబ్బారావ్ కు చెందిన భూమి, **పడమర:** ఎన్ఎస్‌పి కెనాల్, **ఉత్తరం:** ఆళ్ళ సాంబ్రాజ్యం కు చెందిన భూమి మరియు **దక్షిణం:** కాకర్ల అంకమ్మ రావ్ కు చెందిన భూమి. **లొకేషన్: అక్షాంశము & రేఖాంశము: 16.385016 & 80.394712.**
రిజర్వు ధర: రూ. 72,72,000.00 (రూపాయలు డెబ్బై రెండు లక్షల డెబ్బై రెండు వేలు మాత్రమే) (1% టిడిఎస్ కలుపుకొని)
ధరావత్తు: రూ. 7,27,200.00 (రూపాయలు ఏడు లక్షల ఇరవై ఏడు వేల రెండు వందలు మాత్రమే)

(సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8) చట్టం ప్రకారము ఋణగ్రహీతలు/తనఖాదారులు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాల వ్యవధిని వినియోగించుకోగలరు). (సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 యొక్క రూల్ (8) సబ్ రూల్ (6) క్రింద ఋణగ్రహీత/హామీదారులకు దీనిని నోటీసుగా కూడా పరిగణించబడుతుంది). అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్ అనగా www.karnatakabank.com లో "mortgaged assets for sale/Mega" హెడ్ క్రింద సందర్శించండి.
ఇ-వేలము **30.07.2025**న **ఉ. 11.00 గం॥ల నుండి ఉ. 11.20 ని॥ల వరకు** www.auctionbazaar.com పోర్టల్ ద్వారా 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో నిర్వహించబడును. ఉద్దేశించిన బిడ్డర్ తమ పేరును మెస్సర్స్ ఆర్కా ఈమార్ట్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్ www.auctionbazaar.com నందు నమోదు చేసుకొని, యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను ఉచితంగా పొందండి మరియు ఇ-వేలంపై శిక్షణను (తాత్కాలికంగా 29.07.2025న) ఆన్‌లైన్ ద్వారా మెస్సర్స్ ఆర్కా ఈమార్ట్ ప్రైవేట్ లిమిటెడ్, 7-1-28/1/ఎ/1, పార్క్ ఎవెన్యూ 1, అమీర్‌పేట, సికింద్రాబాద్, తెలంగాణ-500016, వెబ్‌సైట్: www.auctionbazaar.com. సంప్రదించవలసిన మొబైల్ నెం.లు. 9603716999, 9581498999, 8370969696, ఇ-మెయిల్ ఐడి: contact@auctionbazaar.com, support@auctionbazaar.com నుండి పొందవచ్చును.

వ.నెం. 1 యొక్క అమ్మకము ప్రకటన తేది: 27.06.2025
వ.నెం. 2 యొక్క అమ్మకము ప్రకటన తేది: 26.06.2025

ప్రదేశం: హైదరాబాద్, — సం/- అధీకృత అధికారి, కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్

వామపక్ష లౌకిక శక్తులు ఏకం కావాలి

మోడల్ స్కూల్ సిబ్బంది రెన్యువల్‌కు ఉత్తర్వులు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో మోడల్ స్కూళ్లలో పనిచేస్తున్న కాంట్రాక్టు సిబ్బందిని రెన్యువల్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేసింది. ఒక నెల విరామంతో ఈ ఉత్తర్వులను పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ శుక్రవారం విడుదల చేశారు. కాంట్రాక్టు సిబ్బందితో పాటు ఫిజికల్ డైరెక్టర్, కంప్యూటర్ టీచర్లను ఈ నెల ఒకటో తేదీ నుంచి 2026 ఏప్రిల్ 30వ తేదీ వరకు 11 నెలలపాటు ప్రభుత్వం రెన్యువల్ చేసింది.

దీపావళికి టిడ్కో ఇళ్లు

- మంత్రి నారాయణ

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

రాష్ట్రంలోని టిడ్కో ఇళ్లకు సంబంధించిన పెండింగ్ పనులను పూర్తి చేసి దీపావళి నాటికి లబ్ధిదారులకు అందిస్తామని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి.నారాయణ తెలిపారు. ఒంగోలులో విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. టిడ్కో ఇళ్లను 300, 365, 430 చదరపు అడుగుల విస్తీర్ణంలో మూడు కేటగిరీలుగా చేపట్టినట్లు తెలిపారు. వీటిలో 365, 430 చదరపు అడుగుల ఇళ్లను ముందుగా పూర్తిచేసి దీపావళి నాటికి లబ్ధిదారులకు అందిస్తామని ప్రకటించారు. గత ప్రభుత్వంలో ఇల్లు ఇవ్వకపోగా లబ్ధిదారుల పేరుతో బ్యాంకు రుణం తీసుకుందని, ఈ రుణం రీపేమెంట్ కాకపోవడంతో బ్యాంకు ఖాతాలు ఎన్‌పి అయ్యాయన్నారు. ఈ విషయాన్ని బ్యాంకర్లు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకురావడంతో ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు బ్యాంకర్లకు రూ.140 కోట్లను చెల్లించామన్నారు. తద్వారా లబ్ధిదారులకు రుణాలు ఇచ్చేందుకు బ్యాంకర్లు ముందుకు వచ్చినట్లు మంత్రి తెలిపారు. నాలుగేళ్లలో రాష్ట్రంలోని ప్రతి ఇంటికి కొళాయి ద్వారా రక్షిత మంచినీటిని సరఫరా చేస్తామన్నారు. బోర్లు నుండి కాకుండా నదుల వంటి ఉపరితల నీటి వనరుల నుంచి సరఫరా చేస్తామన్నారు.

- మార్క్సిస్టు ఆలోచనా పరుల వేదిక

ప్రజాశక్తి - విజయవాడ

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అవలంబిస్తోన్న మతతత్వ ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా దేశంలోని వామపక్ష లౌకిక శక్తులు ఏకం కావాలని పలువురు నేతలు అభిప్రాయపడ్డారు. మార్క్సిస్టు ఆలోచనా పరుల వేదిక ఆధ్వర్యాన శుక్రవారం విజయవాడలో జరిగిన రౌండ్‌టేబుల్ సమావేశంలో సిపిఎం, సిపిఐ, ఎమ్ఎల్ పార్టీల రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు. వేదిక కన్వీనర్, ఎస్‌యు విశ్రాంత ఆచార్యులు అబ్దుల్ నూర్ బాషా అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ మాట్లాడుతూ వామపక్ష ప్రజాతంత్ర లౌకిక శక్తుల పునరేకీకరణకు తాము మొదటి నుండీ కట్టుబడి ఉన్నామన్నారు. గత పదకొండేళ్లలో కేంద్రంలోని బిజెపి పాలకులు మేధావులపై, ప్రశ్నించే వారిపై నిర్బంధాలు, అక్రమ కేసులు బనాయిస్తున్నారని విమర్శించారు. పోరాడి సాధించుకున్న హక్కులను సైతం కాలరాస్తున్నారని, మతం పేరుతో విభేదాలు సృష్టిస్తూ.. ఉన్మాదాన్ని రెచ్చగొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్ బాబూరావు మాట్లాడుతూ పాలక బిజెపి తన ఆర్‌ఎస్‌ఎస్ అజెండానే అమలు చేస్తోందన్నారు. దీనిని ఐక్యంగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కూటమి రూపంలో బిజెపి పాలన సాగిస్తోందన్నారు. పవన్ కల్యాణ్ వంటి వారిని అడ్డం పెట్టుకుని మత రాజకీయాలు చేస్తోందన్నారు. ఈ నేపథ్యంలో కార్మిక, రైతాంగ సమస్యలపై వామపక్ష శక్తులు ఐక్యంగా ముందుకు వెళుతున్నాయని తెలిపారు. ఎంసిపిఐ నాయకులు వెంకట రెడ్డి, రెడ్ ఫ్లాగ్ నాయకులు మన్నవ హరి ప్రసాద్, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు కె.పొలారి, ఎస్‌యుసిఐ(సి) నాయకులు డి.స్వామి, సుధీర్ బాబు, ప్రజాపోరు నాయకులు పి.కోటేశ్వరరావు ఈ కార్యక్రమంలో మాట్లాడారు. వేదిక కన్వీనర్ నూర్ బాషా మాట్లాడుతూ.. ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా సామ్రాజ్యవాద, నయా ఉదారవాద ఆర్థిక విధానాలు అవలంబిస్తున్నాయని, ఈ నేపథ్యంలో ఎన్నికల సమయంలో ఏదో ఒక పార్టీతో పొత్తు కాకుండా బెంగాల్, కేరళ, త్రిపుర వంటి రాష్ట్రాల్లో మాదిరిగా తెలుగు రాష్ట్రాల్లో కూడా బిజెపి, కాంగ్రెస్ వంటి పాలక పార్టీలకు ప్రత్యామ్నాయంగా లెఫ్ట్‌ఫ్రంట్ ఏర్పడి ముందుకు సాగాల్సిన అవసరముందని తెలిపారు. ఆలోచన వేదిక కో కన్వీనర్ చిగురుపాటి భాస్కరరావు మాట్లాడుతూ దేశంలో వామపక్ష లౌకిక శక్తులే ప్రత్యామ్నాయమని తెలిపారు. ఈ సమావేశంలో వేదిక ప్రతినిధులు బండ్ల శ్రీనివాస్, చంద్రశేఖర్, మోతుకూరి అరుణకుమార్, నేలమాటి లక్ష్మణరావు, మార్పు శరత్, ఎస్ఆర్ వేమన పాల్గొన్నారు.

రౌండ్‌టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు

'ఎంఎస్‌ఎంఇ'లతో మెరుగైన ఉపాధి

- మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సమీక్ష

ప్రజాశక్తి-తిరుపతి (మంగళం)

'ప్రపంచవ్యాప్తంగా 'ఎంఎస్‌ఎంఇ'ల వలన 60 నుండి 70 శాతం ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడానికి ప్రత్యేక ప్రణాళికను కూటమి ప్రభుత్వం అమలు చేస్తుంది' అని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. ప్రపంచ ఎంఎస్‌ఎంఇ దినోత్సవాన్ని తిరుపతి రూరల్ పరిధిలోని తాజ్ హోటల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగానే కాకుండా భారత దేశ ఆర్థిక వ్యవస్థలో ఎంఎస్‌ఎంఇల పాత్ర చాలా కీలకమైనదని అన్నారు. రివర్స్ బయ్యర్స్ అండ్ సెల్లర్స్ వేదిక ద్వారా ప్రపంచవ్యాప్తంగా ఎగుమతులు, దిగుమతులకు సంబంధించి ప్రపంచ ఎంఎస్‌ఎంఈల దినోత్సవాన్ని పురస్కరించుకొని 130 ఎంఎస్‌ఎంఇ కంపెనీలు ఒప్పందాలు చేసుకున్నాయన్నారు. 2029 నాటికి ప్రతి ఇంటిలో ఒక పారిశ్రామికవేత్త తయారవ్వాలన్న ముఖ్యమంత్రి సంకల్పానికి అనుగుణంగా రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ నాలెడ్జ్ సెంటర్లను రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఐదు జోన్లలో ఏర్పాటుచేసి వాటికి కార్పొరేట్ సంస్థలతో అనుసంధానం చేసే ప్రక్రియ త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. ఈ నాలెడ్జ్ సెంటర్స్ ద్వారా స్టార్ట్ అప్ కంపెనీలకు ఐపిఆర్, ప్రభుత్వం ఎంఎస్‌ఎంఇల పాలసీకి సంబంధించిన వివరాలు, జెడ్ సర్టిఫికేషన్ ద్వారా గ్లోబల్ మార్కెటింగ్ చేసుకోవడానికి వీలు కల్పిస్తామన్నారు. 175 నియోజకవర్గాల్లో ఉన్న మైక్రో స్మాల్ మీడియం ఎంటర్‌ప్రైజెస్‌కు సంబంధించి ఆయా జిల్లా కలెక్టర్లు వాటి పురోగతికి అవసరమైన అన్ని సేవలను అందివ్వనున్నారన్నారు. జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు జిల్లా నుండి తగిన సహకారాన్ని అందిస్తున్నామన్నారు. ప్రభుత్వ పాలసీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచనల మేరకు నైపుణ్యత తరగతులను, పరిశ్రమల నిర్వహణకు సంబంధించి అవగాహన కార్యక్రమాలను విడతల వారీగా నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలో లక్ష 50 వేలకు పైగా ఉపాధి అవకాశాలు ఎంఎస్‌ఎంఇ సెక్టార్ నుండి పొందుతున్నారన్నారు. రానున్న కాలంలో మరిన్ని ఉపాధి అవకాశాలు కల్పించడానికి కృషి చేస్తామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా నేషనల్ ఎంఎస్‌ఎంఈ ఇంపాక్ట్ అవార్డులు 2025ను ప్రకటించారు. మహారాష్ట్రకు స్వర్ణ పతకం, ఆంధ్రప్రదేశ్‌కు రజత పతకం, ఉత్తర ప్రదేశ్ కు కాంస్య పతకం లభించింది. అనంతరం సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం, ఎమ్మెల్యేలు సునీల్ కుమార్, ఆరణి శ్రీనివాసులు, మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ తదితరులు ఔత్సాహిక పారిశ్రామికవేత్తల ప్రోత్సాహకాలకు సంబంధించి మాట్లాడారు.

మీ బడి... మీకే..?

- 'విలీనం'పై పోరాట విజయం

ప్రజాశక్తి - తిరుపతి

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పాఠశాలల విలీన విధానం పై అటు విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రజా సంఘాల నేతలు, ప్రజా ప్రతినిధుల విజ్ఞప్తులు, విద్యార్థి ఉపాధ్యాయ సంఘాల పోరాట ఫలితం... విలీనంపై విజయం సాధించింది. ' మా బడి ...మాకే కావాలి' అంటూ ప్రతిఘటన ఎదురైన చోట విలీనం వద్దంటూ ప్రభుత్వానికి అధికారులు సైతం సిఫార్సులు చేయాల్సిన పరిస్థితి వచ్చింది. దీంతో ప్రభుత్వం ఎట్టకేలకు దిగి రాక తప్పలేదు. తిరుపతి జిల్లాలో ప్రధానంగా రామచంద్రాపురం మండలం పివిపురం, ఏర్పేడు మండలం పల్లంపేట, నారాయణవనం మండలం గోవిందప్ప కండ్రిగ, పీలేరు మండలంలోని పాపట్లపల్లె, కేబీవీపురం మండలం ఓ.నగత్తూరు, చిత్తూరు నగరం ఎం. అగ్రహారం, పుత్తూరు మండలం చెర్లోపల్లె, పలమనేరు మండలం పాలమాకులపల్లె, గంగాధర నెల్లూరు మండలం పీ అగ్రహారం, పీలేరు లోని పెద్దిరెడ్డిపల్లె , మాగనవల్లెల్లో తీవ్ర ప్రతిఘటన ఎదురైంది. ఎట్టి పరిస్థితుల్లోనూ పాఠశాలల విలీనంకు తాము ఒప్పుకోమంటూ ఎదురు తిరిగారు. అవసరమైతే నిరాహార దీక్షలకు సిద్ధమంటూ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో తిరుపతి జిల్లాలో 9, చిత్తూరు జిల్లాలో 11చోట్ల విలీన ప్రక్రియ రద్దు చేసుకుంటేనే మంచిదని అభిప్రాయానికి విద్యాశాఖ అధికారులు వచ్చినట్లు తెలుస్తోంది. ఇదే సందర్భంలో ప్రభుత్వం నుంచి కూడా సానుకూలత వ్యక్తమైనట్లు సమాచారం.

IN THE DEBTS RECOVERY TRIBUNAL AT GR. & 1st FLOOR, SRI NARAYANA BHAWAN, SAI BABA STREET, DABAGARDENS VISAKHAPATNAM- 530 020
O.A. NO. 81 OF 2025

BETWEEN:-
ICICI BANK LTD., Represented by its Manager, Door No. 10-50-81/ A & B, Waltair Main Road, Block No. 53, Opposite Lazarus Hospital, Ram Nagar, Visakhapatnam - 530002 ...Applicant
AND :
Sri Uppukonda Rama Krishna Padamata Bazar, Krishna and 2 others ...Defendants

SUMMONS TO 1st, 2nd and 3rd DEFENDANTS BY PAPER PUBLICATION

To,
D-1) Sri Uppukonda Rama Krishna S/o. Sri Uppukonda Satyanarayana, House No. 1-57, Chandralapadu, Padamata Bazar, Krishna, Andhra Pradesh, Krishan - 521182.
D-2) Sri Uppukonda Satyanarayana, Sri U. Venkateswarlu, House No. 1-57, Chandralapadu, Padamata Bazar, Krishna, Andhra Pradesh, Krishan - 521182.
D-3) Smt. Uppukonda Kasturi W/o. Sri Uppukonda Satyanarayana, House No. 1-57, Chandralapadu, Padamata Bazar, Krishna, Andhra Pradesh, Krishan - 521182

WHEREAS O.A. No. 81 of 2025 was listed before the Honourable Presiding Officer/Registrar on 01/07/2025.
WHEREAS this Hon'ble Tribunal is pleased to issue summons/notice on the said Application under U/S 19(4) of the Act, (OA) filed against you for the recovery of Rs. 22,25,437/- (Rupees Twenty Two Lakhs Twenty Five Thousand Four Hundred and Thirty Seven Rupees Only). (Application along with copies of documents etc. Annexed)
In accordance with sub section (4) of section 19 of the Act, you the defendants are directed as under :-
(i) To show cause within 30 days of the service of summons as to why relief prayed for should not be granted;
(ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application.
(iii) You are restrained from dealing with or disposing of secured assets the original application, pending hearing and disposal of the application or such other assets and properties disclosed under serial number 3A of for attachment of properties;
(iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest is created and / or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without prior approval of the tribunal;
(v) You shall not be liable to account for the sale proceeds realized by I sale of secured assets or other properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institution holding security interest over such assets.
You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appeal before Presiding Officer/ Registrar on 01/07/2025 at 10:30 A.M. failing the application shall be heard and decided in your absence.
Given under my hand and the seal of this Tribunal on this date: 05/06/2025.

Signature of the Officer
Authorizea to issue Summons.

రాష్ట్రాభివృద్ధికి ఎన్ఆర్ఐల కృషి

- సొసైటీ అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించిన రవికుమార్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రాభివృద్ధిలో ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు ఎన్ఆర్ఐల కృషి ఎంతో ఉందని ఆంధ్రప్రదేశ్ నాన్ రెసిడెంట్ తెలుగు సొసైటీ (ఎపిఎన్ఆర్‌టిఎస్) అధ్యక్షులు వేమూరు రవికుమార్ తెలిపారు. ఎన్ఆర్‌టి కార్యాలయంలో శుక్రవారం అధ్యక్షులుగా రవికుమార్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రవాసాంధ్రుల అభ్యున్నతికి, రాష్ట్రాభివృద్ధికి దోహదపడేలా ఎపిఎన్ఆర్‌టిని తీర్చిదిద్దుతానని చెప్పారు. రవికుమార్‌కు టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్యేలు నక్కా ఆనందబాబు, ఇంటూరి నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్, స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎమ్‌డి గణేష్ బాబు తదితరులు కలిసి అభినందించారు.

డిఎస్‌సి సోషల్‌కు 85.20 శాతం హాజరు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి సంబంధించిన డిఎస్‌సి పరీక్షకు నిర్వహించిన టిజిటి సోషల్ స్టడీస్ పరీక్షకు 85.20 శాతం హాజరయ్యారు. శుక్రవారం జరిగిన టిజిటి (నాన్ లాంగ్వేజ్), సోషల్ స్టడీస్ (ఇంగ్లీష్ మీడియం) పరీక్షకు 24,739 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా, 21,079 మంది హాజరయ్యారని మెగా డిఎస్‌సి కన్వీనర్ ఎంవి కృష్ణారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం విజయనగరం జిల్లాలో జరిగిన పరీక్షకు 89.37 శాతం, మధ్యాహ్నం కృష్ణా జిల్లాలో 92.68 శాతం అభ్యర్థులు అత్యధికంగా హాజరయ్యారని వెల్లడించారు.

గవర్నర్‌ను కలవడం విడ్డూరం

- వైసిపి నేతలపై టిడిపి ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన వ్యక్తులు రాష్ట్ర గవర్నర్‌ను కలిసి ఫిర్యాదు చేయడం విడ్డూరంగా ఉందని వైసిపి నేతలపై టిడిపి ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. టిడిపి కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఒక వ్యక్తి ప్రాణం పోతున్నా పట్టించుకోకుండా ముళ్లపొదల్లో పడేసి వెళ్లిపోయిన వైసిపి నేతలకు ప్రజాస్వామ్యం గురించి మాట్లాడే హక్కు ఎక్కడిదని ప్రశ్నించారు. జడ్‌ప్లస్ సెక్యూరిటీ కల్పించేది కేంద్ర ప్రభుత్వమని, ఇది తెలియకుండా జగన్ భద్రతపై వైసిపి నేతలు నానాయాగి చేస్తున్నారని విమర్శించారు. భద్రత విషయంలో మాజీ ముఖ్యమంత్రికి ఇవ్వాల్సిన ప్రొటోకాల్‌ను రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. సింగయ్య మృతిపై వైసిపి నేతలు నిజాన్ని పక్కదారి పట్టిస్తున్నారని విమర్శించారు.

హడలెత్తిస్తున్న ఒంటరి ఏనుగు..!

ప్రజాశక్తి- రామకుప్పం: చిత్తూరు జిల్లా రామకుప్పం మండలంలోని ననియాల అటవీ శివార్లలోని పంటలపై ఒంటరి ఏనుగు వరుస దాడులు చేస్తోంది. గురువారం రాత్రి నారాయణప్ప, శంకరప్ప, నాగరాజులకు చెందిన మామిడి, టెంకాయ చెట్లు, అరటి తోటలను ధ్వంసం చేసింది. రాత్రి సమయం కాగానే అటవీ లోతట్టు ప్రాంతం నుంచి ఒంటరి ఏనుగు యథేచ్ఛగా ఏదో ఒక గ్రామం పై పడి రైతుల పంటలను నాశనం చేస్తోంది. దీంతో రైతులు రాత్రి వేళల్లో పొలాల వద్దకు వెళ్లేందుకు హడలిపోతున్నారు.

అధికారులు, ట్రాకర్లు అటవీ దూర ప్రాంతానికి మళ్లించేందుకు టపాకాయలు, బాణాసంచా పేల్చి విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. ఏనుగుల దాడులను నివారించేందుకు కందకాలు పూర్తి చేసి, సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటుతో పటిష్టమైన చర్యలు తీసుకుని పంటలకు నష్ట పరిహారం అందించాలని రైతులు కోరుతున్నారు.

మామిడి పంటను అడ్డుకున్న అటవీ అధికారులు

- అటవీ భూమిలో చెట్లు వున్నాయని వాదన
- 30 ఏళ్లుగా భూమి తమదే అంటున్న రైతులు

ప్రజాశక్తి -సోమల: తాము 30 సంవత్సరాలుగా పండించుకుంటున్న మామిడి కాయలను అమ్ముకోవడానికి తీసుకొస్తున్న లోడ్‌ను అటవీ అధికారులను అడ్డుకున్నారు. మామిడి చెట్లు అటవీ ప్రాంతంలో ఉన్నాయని, కాయలు కోయవద్దని అడ్డుకోవడం అన్యాయమని నిరసిస్తూ రైతులు శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. చిత్తూరు జిల్లా సోమల మండల కేంద్రమైన సోమల నుండి దాదాపు 90 కిలోమీటర్ల దూరంలోని సోమల మండలానికి చెందిన ముచ్చు కాలువ గ్రామంలోని రైతులు తాము పండించిన మామిడి పంటను కోసి ట్రాక్టర్లలో నింపి మండీకి తరలిస్తూ ఉండగా అటవీశాఖ అధికారులు అడ్డుకున్నారు. 30 సంవత్సరాలుగా తమ అనుభవంలోనే ఉంటూ తమ సొంత డబ్బులతో బోరు, విద్యుత్ కనెక్షన్ మోటారు బిగించి ఉపాధి హామీ ద్వారా మామిడి మొక్కలు నాటి ప్రతి ఏడాది పంటను కోసుకుంటూ వస్తున్నామని, గతంలో ఒకసారి అటవీ శాఖ అధికారులు 'మామిడి చెట్లు అటవీ భూమిలో ఉన్నాయని మామిడికాయలు కోయవద్దు' అంటూ ఆదేశించడంతో కోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకున్నామని రైతులు తెలిపారు. అయినా అటవీశాఖ అధికారులు కోర్టు స్టేను ఖాతరు చేసి మామిడికాయలను కోయనీయకుండా అడ్డుకుంటున్నారని, కోసిన మామిడికాయలను ట్రాక్టర్లలో నింపి మండీలకు తరలించకుండా అడ్డుకుంటున్నారని రైతులు సోమశేఖర్, రామయ్య, నీరజాక్షి, భాస్కర్, నాగరాజా , మొగిలప్ప, సిద్ధప్ప, వెంకటరమణ, శ్రీనివాసులు గౌడ్, పలువురు రైతులు ఆరోపించారు. అసలే మామిడి పంటకు ధరలు లేక గిట్టుబాటు ధర రాక ఇబ్బందులు పడుతుంటే అటవీ శాఖ వారు కొత్త సమస్యను తెచ్చిపెట్టి తమకు ఇబ్బందులు కలిగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు న్యాయం చేసి తాము పంట కోసుకుని అమ్ముకునే వీలు కల్పించాలని ఇందుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

పోలవరం కాలువకు భూములిచ్చేది లేదు

అధికారులకు తేల్చిచెప్పిన రైతులు

ప్రజాశక్తి-శృంగవరపుకోట (విజయనగరం)

పోలవరం కాలువకు తమ భూములు ఇచ్చేది లేదని అధికారులకు రైతులు తేల్చిచెప్పారు. విజయనగరం జిల్లా శృంగవరంపుకోట మండలంలోని వీరనారాయణం గ్రామ సచివాలయంలో ఉత్తరాంధ్ర సుజన స్రవంతి కాలువ భూసేకరణ గ్రామసభను శుక్రవారం ఏర్పాటుచేశారు. ఈ గ్రామసభకు డిప్యూటీ కలెక్టర్ కళావతి, అధికారులు హాజరయ్యారు. ఈ గ్రామసభను సుజల స్రవంతి పోరాట కమిటీ కన్వీనర్ చల్లా జగన్ ఆధ్వర్యాన రైతులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ఎకరాకు రూ.12.50 ప్రభుత్వం పరిహారం ఇస్తుందని, ప్రస్తుతం బహిరంగ మార్కెట్‌లో ఎకరా రూ.50 లక్షల నుంచి రూ.70 లక్షలు ధర ఉందని, మీరిచ్చిన రూ.12.5 లక్షలతో 10 సెంట్లు కూడా రాదని చెప్పారు. కాలువ తప్పనిసరి అయితే తమ భూమికి బదులు భూమి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంతవరకు భూములు ఇచ్చేది లేదని స్పష్టంచేశారు. ఈ సందర్భంగా చల్లా జగన్ మాట్లాడుతూ మూడేళ్ల క్రితమే అన్ని గ్రామాల్లో గ్రామసభలు జరిగాయని, ఆ గ్రామసభలో చేసిన తీర్మానాలు ఏం చేశారని నిలదీశారు. కాలువ పరిధిలో ఉన్న 58 గ్రామాల నిర్వాసితులతో కలెక్టర్ మాట్లాడి ఆ గ్రామంలో ఉన్న బహిరంగ మార్కెట్ ధర అయినా ఇవ్వాలని లేదా భూమికి బదులు భూమి ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో ముమ్ములూరి సత్యనారాయణ, ముమ్ములూరి సోంబాబు తదితరులు పాల్గొన్నారు.

nidm నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్
(హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం)

ఖాళీల ప్రకటన

డిప్యూటేషన్ (ఐఎస్‌టిసి) ప్రాతిపదికన ఆంధ్రప్రదేశ్‌లోని సదరన్ క్యాంపస్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ (ఎన్ఐడిఎం)లో కింది పోస్టులను భర్తీ చేయడానికి దరఖాస్తుల స్వీకరణకు చివరి తేదీని 07.07.2025 వరకు పొడిగించారు:

క్ర.సం.	పోస్ట్ పేరు	పోస్ట్ సంఖ్య	పే లెవల
1	అకౌంట్స్ ఆఫీసర్	10	10

పైన పేర్కొన్న పోస్ట్ మరియు సూచించిన దరఖాస్తు ఫార్మాట్ వివరాలు https://nidm.gov.in లో అందుబాటులో ఉన్నాయి.

ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, NIDM

CBC 19107/11/0019/2526

ANDHRA PRADESH CAPITAL REGION DEVELOPMENT AUTHORITY(APCRDA)
Lenin Center, Governerpet, Vijayawada – 520002 (A.P.)
E Procurement Short Tender Notice
NIT No. 55/MAU61-ADMN0IS(INPN)/8/2025-IS Dt:26/06/2025
Name of Work: APCRDA -"Providing Networking Services and AV Peripherals @ Block-1, AP Secretariat, Amaravati".
The bid can be downloaded on AP e-procurement portal from 28.06.2025 to 07.07.2025 up to 14.00 Hrs. Due date for submission of Bid is 07.07.2025 up to 15.00 Hrs, Technical bid opening 07.07.2025 @16.00 Hrs. For further details Please refer to www.apeprocurement.gov.in and www.crda.ap.gov.in
Sd/- Commissioner, APCRDA,Vijayawada.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
గ్రామీణ నీటి సరఫరా & పారిశుధ్య శాఖ
ఇ-ప్రొక్యూర్మెంట్ టెండరు ప్రకటన
నం.15/ఎ.టి.ఓ/నిట్ నెం.569-572/2025-26, తేది :25.06.2025
కార్యపాలక ఇంజనీరు, గ్రా.నీ.స.&పా.డివిజన్, బాపట్ల పరిధిలో వివిధ గ్రాంట్ల ద్వారా మంజూరైన 3 పనులకు విలువ రూ. 75.03 లక్షలతో ఇ-పొక్యూర్‌మెంట్ ద్వారా ఆన్‌లైన్ టెండర్లు కోరబడుచున్నవి. టెండరు డాక్యుమెంట్లు www.apeprocurement.gov.in నందు 02.07.2025 నుండి అందుబాటులో ఉండును.
సం/- కార్యపాలక ఇంజనీరు,
DIPRNo.16840/CL/ADVT/1/1/2021-22 గ్రా.నీ.స & పారిశుధ్య డివిన్, బాపట్ల

క్యాన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్
Can Fin Homes Ltd (Sponsor: CANARA BANK)
బ్రాంచి చిరునామా: 4-1-1, గాయత్రి ప్లాజా, 1వ అంతస్తు, కొరిటిపాడు మెయిన్ రోడ్, హరిహర మహల్ థియేటర్ ప్రక్కన, గుంటూరు-522007. ఫోన్ నం.: 0863-2333064, మొబైల్: 7625079146.
Email: guntur@canfinhomes.com, CIN: L85110KA1987PLC008699

అమ్మకానికి ఆవశ్యకతగల ప్రకటన
సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) క్రింద.
టు, 1. శ్రీ ఆల్ల సురేశ్ (రుణగ్రహీత), ఇ.నం.5-29-9/2, కింగ్స్ షూ మార్ట్, మెయిన్ రోడ్, రేపల్లె-522265. 2. శ్రీమతి ఆల్ల శ్రవంతి (సహ-రుణగ్రహీత), ఇ.నం.5-29-9/2, కింగ్స్ షూ మార్ట్, మెయిన్ రోడ్, రేపల్లె-522265.
నం.1&2 ఐన మీరందు మీలో నెం.1కు చెందిన దిగువ ఆస్తిని హామీగా తాకట్టుపెట్టుట ద్వారా మా బ్రాంచి నుండి హౌసింగ్ లోన్ పొందియున్నారు. సదరు ఖాతా 29.01.2025న ఎన్‌పిఏ గా వర్గీకరించబడినది మరియు కావున తేది: 03.02.2025 నాటి డిమాండ్ నోటీసు ఆధారంగా, బకాయి మొత్తాలను మీరు తిరిగి చెల్లించవలసిందిగా కోరబడుచున్నది.
తాకట్టుపెట్టిన ఆస్తి షెడ్యూలు
షెడ్యూలు-ఎ: గుంటూరు జిల్లా, రేపల్లె సబ్-డిస్ట్రిక్ట్, రేపల్లె టౌన్, వార్డు నం.12, బ్లాక్ నం.18 లో డోర్ నం.12-18-52 దగ్గరలో రేపల్లె మున్సిపల్ పరిధుల్లో రేపల్లె టౌన్ యొక్క డోర్ నం.199/6 లో గల 0.25 సెంట్లకుగాను 489చ.గ.లు లేదా 406.56చ.మీ.ల విస్తీర్ణంలోని సైటులో ల్యాండ్ మరియు అపార్టుమెంట్ భవనము యొక్క మొత్తం భాగం. మరియు సరిహద్దులు: తూర్పు: యడ్లపల్లి చిసంబరం యొక్క కొంత విస్తీర్ణం ఆస్తి మరియు కొంత విస్తీర్ణపు రోడ్డు, దక్షిణం: మున్సిపల్ రోడ్డు, పడమర: జనగాం కోటేశ్వర రావు ఆస్తి, ఉత్తరం: కొంత విస్తీర్ణంతో మున్సిపల్ రోడ్డు & కొంత విస్తీర్ణంతో యడ్లపల్లి కోటేశ్వర్ ఆస్తి. ఈ పై సరిహద్దుల్లో 489చ.గ.లు లేదా 406.56చ.మీ.ల విస్తీర్ణపు సైటులో ల్యాండ్ & అపార్టుమెంట్ భవనము.
షెడ్యూలు-బి: పై షెడ్యూలు "ఎ" సైటులో, ప్లింత్ & ఉమ్మడి ఏరియాలు మరియు కార్ పార్కింగ్ ఏరియాతో కలిపి 835.5చ.అ.ల్లో వేంకటేశ్వర రెసిడెన్సీ అపార్టుమెంట్ యొక్క రెండవ అంతస్తులో గల నం. 302 గల ఫ్లాట్‌తోపాటు 489చ.గ.లకుగాను 32.6చ.గ.ల విస్తీర్ణంతో సైటులో విడదీయలేని& సూచించజాలని 1/15వ భాగం. సరిహద్దులు: తూర్పు: బహిరంగ కారిడార్, దక్షిణం: స్టిల్ట్ ఫ్లోర్‌లో ఒపెన్ ఏరియా, పడమర: ఒపెన్ టు స్కై, ఉత్తరం: ఒపెన్ కారిడార్. పై సరిహద్దుల్లో, స్టిల్ట్ ఫ్లోర్‌లో ఈజిమెంట్స్ మొ॥నవి మరియు కార్ పార్కింగ్ ఏరియాతో కలిపి అన్ని ఉమ్మడి & ఉమ్మడి హక్కులతో సహా ఫ్లాట్ నం.302.
నిర్ణీత కాలంలోగా డిమాండ్ నోటీసు ప్రకారం చెల్లింపులుచేయుటలో మీరు విఫలం చెందియున్నందున, అధీకృత అధికారియైన క్రింది సంతకందారు, ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8తో చదువబడే, సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) యొక్క నియమాల ప్రకారం, హామీచూపిన స్థిరాస్తిని 21.04.2025న స్వాధీనంచేసుకున్నారు. మరియు సదరు నోటీసును 24.04.2025న స్థానిక దినపత్రికలు ఇండియన్ ఎక్స్‌ప్రెస్ & ప్రజాశక్తిలో కూడా ప్రచురించబడినది.
ఇందుమూలంగా మిమ్ములను కోరునది ఏమనగా, రుణ ఖాతాలో చెల్లించాల్సిన పూర్తి బకాయి మొత్తాలు కాంట్రాక్చువల్ రేటున తదుపరి వడ్డీ& చార్జీలతోసహా 03.02.2025 నాటికి రూ.11,45,852/-గా ఉన్నది. ఈ విషయంలో గతంలో తెలిసిన మీ చిరునామాకు రిజిస్టర్డు పోస్టు ద్వారా నోటీసు పంపబడినది కాని అది మీకు బట్వాడా కాకుండానే వెనుదిరిగినది. అందుకు గాను ఈ నోటీసు ప్రచురించుట జరుగుతుంది.
ఈ నోటీసు తేది నుండి 30 రోజుల కాలవ్యవధిలోగా పూర్తి బకాయిలను చెల్లించవలసిందిగా కోరుతూ, సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) యొక్క రూల్ 8(6) క్రింద ఇది మీకు చివరి నోటీసు, విఫలం చెందిన ఏదైతే, క్రింది సంతకందారు వేలం తేది, వేలం ప్రకటన ప్రచురణ నిర్ణయించి మరియు సెక్యూర్డ్ డెట్ యొక్క రియలైజేషన్ కొరకు ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 యొక్క నియమాల క్రింద స్థిరాస్తిని విక్రయించెదరు.
తేది: 27.06.2025 సం/- అధీకృత అధికారి
ప్రదేశం: గుంటూరు. క్యాన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్

ఇ-వేలం విక్రయ నోటీసు
ఈడెల్‌వీస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్
సిఐఎన్ : U67100MH2007PLC174759
రీటైల్ సెంట్రల్ మరియు నమోదిత కార్యాలయం : ఈడెల్‌వీస్ హౌజ్, ఒయఫ్‌యఫ్ సి.ఎస్.టి రోడ్ , కలిన, ముంబై- 400098
సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ("రూల్స్") యొక్క రూల్ 8(6)కి సంబంధించిన నిబంధనతో చదువుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002, (ఇకపై "సర్ఫాసీ యాక్ట్" గా సూచించబడుతుంది) క్రింద స్థిర సెక్యూర్డ్ అసెట్స్ అమ్మకం కొరకు ఇ-వేలం విక్రయ నోటీసు.
సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క ఆర్థిక సౌకర్యాలు అందించిన కాలమ్‌లో స్పష్టంగా పేర్కొన్న వివిధ ట్రస్టుల ట్రస్టీ హోదాలో ఈడెల్‌వీస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్ (ఇకపై ("అసైనర్/ ఒరిజినల్ లెండర్") సూచించబడుతుంది) కి కేటాయించబడ్డాయి. పేర్కొన్న అసైన్‌మెంట్‌కు అనుగుణంగా ఇఎఆర్‌సి అసైనర్ షూస్‌లోకి అడుగుపెట్టింది మరియు సెక్యూర్డ్ క్రెడిటార్‌గా దాని హక్కులను వినియోగించుకుంటుంది. ఆ ఇఎఆర్‌సి, సెక్యూర్డ్ క్రెడిటార్ హోదాలో, క్రింద పేర్కొన్న స్థిరమైన సెక్యూర్డ్ అసెట్స్‌ను సర్ఫాసీ యాక్ట్ మరియు నిబంధనల క్రింద 13(4) కింద స్వాధీనం చేసుకుంది.
15 రోజుల నోటీసు దీని ద్వారా సాధారణ ప్రజలకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీత మరియు హామీదారు(లు)కి ఇవ్వబడింది, క్రింద వివరించిన స్థిరమైన సెక్యూర్డ్ అసెట్స్, సెక్యూర్డ్ క్రెడిటార్‌కి అనుకూలంగా తనఖా పెట్టబడ్డాయి, దాని భౌతిక స్వాధీనాన్ని సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క ఆధీకృత అధికారి (ఎఓ) తీసుకున్నారు. "ఎక్కడ ఉందో అలాగే" "ఉన్నట్లే" మరియు "ఏదైనా ఉంది" ఆధారంగా రుణగ్రహీత మరియు హామీదారు నుండి ఇఎఆర్‌సి ద్వారా స్వీకరించబడిన ఏదైనా డబ్బు కోసం తీసివేయబడిన తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు / ఖర్చులతో పాటు ఇఎఆర్‌సి కారణంగా దిగువ పేర్కొన్న మొత్తాలను తిరిగి పొందడం కోసం. ప్రతి ఆస్తికి రిజర్వ్ ధర మరియు బయానా మొత్తం క్రింద పేర్కొనబడ్డాయి.
వేలానికి ఉంచిన సెక్యూర్డ్ అసెట్స్ వివరాలు:

క్ర. సం.	లోన్ అకౌంట్ నెం.	రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత పేరు	ట్రస్ట్ పేరు	27.06.2025 నాటికి మొత్తం బకాయి ఐఎన్ఆర్	రిజర్వ్ ధర (రూ. లో)	బయానా(ఇఎమ్‌డి) రూ. లో	వేలం యొక్క తేదీ మరియు సమయం	స్వాధీనతా విధానం
1.	LVIJ0HL00000717 24/ EHFL	1) శ్రీమతి. మన్నె నాగమణి ("రుణగ్రహీత") 2) శ్రీ.మన్నె లక్ష్మణ్ ("సహ-రుణగ్రహీత")	ఇఆర్‌సి ట్రస్ట్ ఎస్‌సి 459	Rs. 44,87,209.26	Rs. 15,00,000	Rs. 1,50,000	22-07-2025 at 11:30 AM	భౌతికం

తనఖా ఆస్తి వివరణ : గుంటూరు జిల్లా, తెనాలి రిజిస్ట్రేషన్ జిల్లా, తెనాలి ఉపజిల్లా, తెనాలి మున్సిపల్ ఏరియా, తెనాలి గ్రామం డో.నం.501-1, ఆస్తి ఫ్లాట్ నం.10, 11, 12 తూర్పు : ఫ్లాట్ నం.9 మిగిలిన సైట్, ఫ్లాట్ నం.7 మిగిలిన సైట్ 183-6 అ.లు., దక్షిణం : వేమూరి శేషగిరి రావుకు చెందిన ఆస్తి 230-0 అ.లు., పడమర : ఫ్లాట్ నం.13 సైట్ 183-6 అ.లు., ఉత్తరం : 40 అ.లు. వెడల్పు రోడ్డు 230-0 అ.లు. పై సరిహద్దుల స్థలం అవిభక్త వాటా పరిధి 4689-44 చ.గ.లు. సైట్ 45-43 చ.గ.లు. 37-99 చ.మీ.లు. డో.నం.27-4-4, అంశం నం.2 : శ్రీనివాసం హిల్స్ బ్లాక్-1, నాలుగవ అంతస్తు ఫ్లాట్ నం.507. హద్దులు : తూర్పు : మెట్లు మరియు ఓపెన్ టు స్కై, దక్షిణం : టాట్ లాట్, పడమర : కామన్ కారిడార్, ఉత్తరం: కామన్ కారిడార్. పై సరిహద్దు ఫ్లాట్‌తో ప్లింత్ ఏరియా 1065 చ.అ.లు. తో సాధారణ ఏరియా కార్ పార్కింగ్ ఏరియా 100 చ.అ.లు.
గమనిక : 17-06-2025న నిర్వహించిన ఇ-వేలం బిడ్డరుదారుల కొరత కారణంగా విఫలమైంది.

వేలం ప్రక్రియకు సంబంధించిన ముఖ్యమైన సమాచారం:

1	అన్ని డిమాండ్ డ్రాఫ్టులు (డిడి) పైన పేర్కొన్న విధంగా ట్రస్ట్ పేరుకు అనుకూలంగా డ్రా చేయబడతాయి మరియు ముంబైలో చెల్లించబడతాయి.	
2	ఆర్‌టిజిఎస్ ద్వారా చేసిన ఇఎమ్‌డి చెల్లింపులు :	అకౌంట్ నం. పేరు : ఈడల్‌వీస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్- ఇఎమ్‌డి అకౌంట్" అకౌంట్ నం.: 000405158602 ; బ్యాంక్ పేరు : ఐసిఐసిఐ బ్యాంక్ ; ఐఎఫ్‌సిఎస్ కోడ్ : IFSC ICIC0000004
3	ఇఎమ్‌డి సమర్పణ కొరకు చివరి తేది	వేలం తేదికి 1 రోజు వ్యవధి ముందు స్వీకరించబడుతుంది
4	బిడ్స్ సమర్పణ కొరకు ప్రదేశం	1వ అంతస్తు, ఈడల్‌వీస్ హౌస్, ఓఎఫ్‌ఎఫ్ సిఎస్‌టి రోడ్డు, కలిన, ముంబై-400098
5	వేలం స్థలం (వేలం కొరకు వెబ్‌సైట్)	ఇ-వేలం (https://auction.edelweissarc.in)
6	సంప్రదింపు వివరాలు	టోల్ ఫ్రీ నంబరు 18002666540 https://auction.edelweissarc.in/
7	ఆస్తి తనిఖీ తేదీ మరియు సమయం	ముందస్తు నియామకం ప్రకారం

విక్రయానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కొరకు, దయచేసి ఇఎఆర్‌సి వెబ్‌సైటలో అందించిన లింక్‌ను https://auction.edelweissarc.in చూడండి.
ప్రదేశం : ముంబై సం/- అధీకృత అధికారి
తేదీ : 27.06.2025 ఈడెల్‌వీస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్ తరపున
Edelweiss Asset Reconstruction

यूनियन बैंक ऑफ इंडिया Union Bank of India
అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ, 4వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్ ఆర్ అప్పారావు వీధి, విజయవాడ, ఎ.పి.-520001,
Email: arb.vijayawada@unionbankofindia.bank

ఇ-వేలం అమ్మకం ప్రకటన
సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం పూర్వపు ఆంధ్రాబ్యాంక్/ కార్పొరేషన్ బ్యాంక్ ఇప్పుడు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇప్పుడు ఈ ఖాతాలు అస్సెట్ రికవరీ బ్రాంచి, విజయవాడకు బదలాయించబడినది.
అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సదరు చట్టం నందలి రూలు 8(6) ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ సాధారణ ప్రజానీకమునకు ముఖ్యంగా ఋణగ్రహీత(లు)/ సహపూచీదారు(లు)/ తనఖాదారు(లు)/ హామీదారు(లు) లకు నోటీసు ఇచ్చి తెలియజేయునదేమనగా బ్యాంకు వారు దిగువ పేర్కొన్న బకాయిలను, తదుపరి వడ్డీ, ఛార్జీలు మొ॥నవి తిరిగి రాబట్టుకొనుటకు వారికి హామీగా ఉంచి స్వాధీనత చేసుకోబడిన స్థిరాస్తులను క్రింద సూచించిన విధంగా ఇ-వేలం ద్వారా బ్యాంకు వారిచే అమ్ముటకు నిర్ణయించటమైనది. దిగువ స్థిరాస్తి అమ్మకం "ఎక్కడ ఏది ఉన్నదో అది", "ఎలా ఉన్నది అలా" మరియు "అక్కడ ఏది ఉంటే అది" ప్రాతిపదికన దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతలు మరియు హామీదారుల నుండి రావలసిన బకాయి మొత్తము, కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో రాబట్టుకొనేందుకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి, విజయవాడ వారిచే ఇ-వేలం" ద్వారా ది.30-07-2025న ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించటమైనది. బిడ్లు సమర్పించుటకు ఆఖరు తేది, రిజర్వుధర, ధరావత్తు మొత్తము ఈ క్రింది విధముగా ఉన్నవి.

ఇ-వేలం తేది మరియు సమయం : 30-07-2025 ఉ॥12.00 గం॥ల నుండి సా॥ 5.00 గం॥లు

ఋణగ్రహీత(లు) : 1) మెస్సర్స్ బాలాజి కాటన్ ఆగ్రోస్, రిజిస్టర్ ఆఫీస్ : ఫ్లాట్ నెం.10, నాల్గవ అంతస్థు, యోగేష్ ఏస్టేట్, డి.నెం.5-90-57, 5వ లైను, చంద్రమౌళినగర్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522007, 2) శ్రీ బండ్ల వెంకటేశ్వరరావు, తండ్రి : నాగేశ్వరరావు (యజమాని), ఫ్లాట్ నెం.504, పల్లవి హైట్స్, జెకెసి కాలేజి రోడ్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్, 3) శ్రీమతి మంచికలపూడి రజని, భర్త : శ్రీనివాసరావు, ఫ్లాట్ నెం.109, బొమ్మరిల్లు అపార్ట్‌మెంట్స్, రాజేంద్రనగర్, 5వ లైను, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522007, 4) శ్రీ ఆలపాటి గోపాలకృష్ణ, తండ్రి : నాగేశ్వరరావు, ఫ్లాట్ నెం.ఎ-బి2, హని హోమ్స్, సత్యనారాయణపురం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522006, 5) శ్రీమతి బండ్ల రాధిక, భర్త : వెంకటేశ్వరరావు, ఫ్లాట్ నెం.504, పల్లవి హైట్స్, జెకెసి కాలేజి రోడ్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్, 6) శ్రీమతి ఆలపాటి లక్ష్మి సంయుక్త, భర్త : రవి కుమార్, ఫ్లాట్ నెం.ఎ4, నారాయణ విస్టా, డి.నెం.3-29-32, కృష్ణా నగర్ పార్క్ దగ్గర, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522006, 7) శ్రీ ఆలపాటి రవి కుమార్, తండ్రి : నాగేశ్వరరావు, ఫ్లాట్ నెం.ఎ4, నారాయణ విస్టా, డి.నెం.3-29-32, కృష్ణా నగర్ పార్క్ దగ్గర, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522006.
బకాయి మొత్తం: ది.30-09-2024 నాటికి రూ.21,79,87,538.45 (అక్షరాల ఇరవైఒక్క కోట్ల డెబ్భైతొమ్మిది లక్షల ఎనభైఏడు వేల ఐదు వందల ముప్పైఎనిమిది రూపాయలు మరియు నలభైఐదు పైసలు మాత్రమే) మరియు కాంట్రాక్టు రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
ఆస్తి వివరములు: (తేది.25-10-2014 నాటి రిజిస్టర్డ్ విక్రయ దస్తావేజు నెం.14278/2014 ప్రకారం) ఆంధ్రప్రదేశ్, గుంటూరు, చంద్రమౌళినగర్, 5వ లైను, కొత్త అసెస్‌మెంట్ నెం.1021156379, యోగేష్ ఏస్టేట్, 4వ అంతస్థు, డి.నెం.5-90-57 నందు శ్రీమతి బండ్ల రాధిక, భర్త : వెంకటేశ్వరావుకు చెందిన ప్లింత్ ఏరియా 2000.00 చ॥అ॥లు (ఉమ్మడి ఏరియా కలుపుకొని) మరియు కారు పార్కింగ్ ఏరియా 500.00 చ॥అ॥లు విస్తీర్ణముగల (ట్రిబుల్ బెడ్‌రూమ్ రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం.10కు సంబంధించి న్యాయసమ్మతంగా తనఖావుంచబడిన యావదాస్తి. రెసిడెన్షియల్ ఫ్లాట్‌కు హద్దులు : తూర్పు: శూన్యాకాశము, పడమర : శూన్యాకాశము, ఉత్తరం : శూన్యాకాశము, దక్షిణం : ఉమ్మడి మెట్లమార్గం, ఉమ్మడి వరండా మరియు ఉమ్మడి లిఫ్ట్. భూమికి హద్దులు : తూర్పు: ఇతరుల ఆస్తి, పడమర : మిట్టపల్లి రమేష్‌కు చెందిన ఆస్తి, ఉత్తరం : గోకులం అపార్ట్‌మెంట్‌కు చెందిన ఆస్తి, దక్షిణం : రోడ్డు. అక్షాంశ-రేఖాంశములు : 16.312890, 80.426440
రిజర్వు ధర: రూ.95,79,500/- ధరావత్తు: రూ.9,57,950/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.95,800/-
వేలం అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం https://baanknet.com మరియు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెబ్‌సైట్ : www.unionbankofindia.co.in/auction-property/view-auction-property.aspx నందు చూడగలరు. అధీకృత అధికారి/ చీఫ్ మేనేజర్ గారికి తెలిసిన సమాచారము ప్రకారం స్థిరాస్తిపై ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్ లేదు, ఆసక్తిగల బిడ్డర్లు ఆస్తి పరిశీలన కోసం Mail ID : arb.vijayawada@unionbankofindia.bank లతో సంప్రదించవచ్చు.
ప్రదేశం : విజయవాడ, తేది : 26-06-2025 సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచ్, విజయవాడ.

ప్రజాశక్తి
www.prajasakti.com

మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డికి ఊరట

ప్రజాశక్తి-అమరావతి

అసెంబ్లీ ఎన్నికలప్పుడు బాణసంచా కాల్చినప్పుడు తాను గాయపడ్డానంటూ లోకేష్ అనే యువకుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అన్నమయ్య జిల్లా, లక్కిరెడ్డిపల్లెలో నమోదు చేసిన కేసులో కఠిన చర్యలు తీసుకోవద్దని పోలీసులను హైకోర్టు ఆదేశించింది. కుర్నూతుల అగ్రహారానికి చెందిన లోకేష్ అనే యువకుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నమోదైన కేసును కొట్టేయాలంటూ వైసిపి మాజీ ఎమ్మెల్యే జి శ్రీకాంత్ రెడ్డి సహా 18 మందిపై చర్యలు తీసుకోవద్దని ఆదేశించింది. విచారణను రెండు వారాలకు వాయిదా వేస్తూ జస్టిస్ కె శ్రీనివాసరెడ్డి శుక్రవారం ఉత్తర్వులిచ్చారు.

చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి పిటిషన్‌పై విచారణ వాయిదా

ప్రజాశక్తి-అమరావతి

మద్యం కేసును కొట్టివేయాలంటూ వైసిపి నేత చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కుమారుడు, తుడా మాజీ ఛైర్మన్ మోహిత్‌రెడ్డి వేసిన పిటిషన్‌పై విచారణ వచ్చే నెల 2కు వాయిదా పడింది. కౌంటర్ దాఖలు చేయాలని సిఐడి అధికారులను హైకోర్టు ఆదేశించింది. అప్పటి వరకు తమపై తొందరపాటు చర్యలు తీసుకోకుండా సిఐడి ఉత్తర్వులు ఇవ్వాలన్న మోహిత్‌రెడ్డి వినతిని తిరస్కరించింది. ముందస్తు బెయిల్ కోసం విజయవాడ కోర్టులో పిటిషన్ విచారణలో ఉందని, ఈ వ్యవహారాన్ని కింది కోర్టులో తేల్చుకోవాలంది. ఈ మేరకు జస్టిస్ కె శ్రీనివాసరెడ్డి శుక్రవారం ఉత్తర్వులిచ్చారు. మద్యం అక్రమాలపై మంగళగిరి సిఐడి పోలీసులు తనపై పెట్టిన కేసును కొట్టేయాలని, తుది ఉత్తర్వులు వెలువరించాలంటూ క్వాష్ పిటిషన్ వేశారు. క్వాష్ పిటిషన్‌లో మధ్యంతర ఉత్తర్వులు కోరడానికి వీల్లేదని సిఐడి పేర్కొంది.

అమెరికాతో చర్చలకు అవకాశమే లేదు : ఇరాన్

టెహ్రాన్ : అమెరికాతో చర్చలకు అవకాశమే లేదని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చి పేర్కొన్నారు. వచ్చేవారం ఇరాన్‌తో చర్చలు జరపాలని యోచిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేసిన ప్రకటనను ఖండించారు. స్థానిక మీడియాతో ఆయన మాట్లాడుతూ అమెరికాతో చర్చలు తమకు ప్రయోజనకరంగా ఉన్నాయో లేదో అంచనా వేస్తోందని అన్నారు. దాడులతో అణుకేంద్రాలకు జరిగిన నష్టం తక్కువేమీ కాదని అరాఘ్చి పేర్కొన్నారు. సంబంధిత అధికారులు అక్కడి పరిస్థితిని అంచనా వేస్తున్నారని అన్నారు. ఇది ఇరాన్ భవిష్యత్తు దౌత్య వైఖరిని స్పష్టం చేస్తుందని ఆయన పేర్కొన్నారు. ఇజ్రాయిల్, అమెరికాలు ఇరాన్ అణుస్థావరాలపై దాడిచేయడంతో గతంలో జరిగిన ఐదు రౌండ్ల చర్చలను రద్దు చేసిన సంగతి తెలిసిందే. ఇరాన్ అణ్వాయుధాల సామర్థ్యాన్ని అడ్డుకునేందుకు ఈ దాడులు చేసినట్లు అమెరికా, ఇజ్రాయిల్‌లో ఆరోపించాయి. అయితే తమ అణు కార్యక్రమం పూర్తిగా పౌర వినియోగానికి ఉద్దేశించబడిందని ఇరాన్ స్పష్టం చేసింది.

బంగ్లాదేశ్ ఎన్నికలపై దర్యాప్తు కమిటీ

ఢాకా : దేశంలో గత మూడు సార్వత్రిక ఎన్నికల అవకతవకలపై దర్యాప్తు చేసేందుకు కమిటీని నియమించినట్లు బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వం ప్రకటించింది. వరుసగా 2014, 2018, 2024 సార్వత్రిక ఎన్నికల్లో జరిగిన అవకతవకలు, ప్రభుత్వ ప్రమేయం ఆరోపణలను దర్యాప్తు చేసేందుకు, భవిష్యత్తులో నిష్పక్షపాతంగా ఎన్నికలను నిర్వహించేందుకు అవసరమైన సిఫార్సులు చేయడానికి కమిటీని నియమించినట్లు క్యాబినెట్ డివిజన్ నోటిఫికేషన్‌ను ఉటంకిస్తూ అధికారిక మీడియా పేర్కొంది. హైకోర్టు మాజీ జస్టిస్ షమీమ్ హస్నిన్ నేతృత్వంలోని ఐదుగురు సభ్యులతో కూడిన కమిటీ సెప్టెంబర్ 30 నాటికి నివేదికను సమర్పించనుందని తాత్కాలిక ప్రభుత్వం తెలిపింది. .

బెంగాల్‌లో మరో ఘోరం

- న్యాయ విద్యార్థినిపై సామూహిక అత్యాచారం
- కాలేజీలోనే దారుణం
- మృగాళ్లంతా టిసిఎం విద్యార్థి విభాగానికి చెందినవారే

కోల్‌కతా: పశ్చిమ బెంగాల్‌లోని కోల్‌కతాలో మరో ఘోరం వెలుగుచూసింది. ఆర్‌జి కర్ వైద్య కళాశాలలో విద్యార్థినిపై హత్యాచార ఘటనను దేశం ఇంకా మర్చిపోకముందే తాజాగా న్యాయ కళాశాల ప్రాంగణంలోనే ఓ విద్యార్థిని (24)పై సామూహిక అత్యాచార ఘటన తీవ్ర కలకలం రేపుతోంది. దక్షిణ కోల్‌కతాలో కస్బా పోలీస్ స్టేషన్ పరిధిలోని న్యాయ కళాశాలలో ఓ విద్యార్థినిని బంధించిన ముగ్గురు మృగాళ్లు ఈ దుర్మార్గానికి ఒడిగట్టారు. తనను వదిలేయాలంటూ ఆమె ఎంతగా ప్రాధేయపడినా కనికరం లేకుండా అఘాయిత్యానికి ఒడిగట్టారు. ఈ ముగ్గురు టిఎంసి విద్యార్థి విభాగం తృణమూల్ కాంగ్రెస్ ఛత్ర పరిషత్‌కు చెందినవారే. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు ముగ్గుర్ని అరెస్టు చేశారు. ప్రధాన నిందితుడు మోనోజిత్ మిశ్రా (31), నిందితులు జుబీర్ అహ్మద్ (19), ప్రామిత్ ముఖర్జీ (20) అరెస్టు చేయగా, కోర్టు వీరికి నాలుగు రోజుల కస్టడీ విధించింది.

మోనోజిత్ ప్రస్తుతం తృణమూల్ కాంగ్రెస్ ఛత్ర పరిషత్ దక్షిణ కోల్‌కతా జిల్లా యూనిట్ ప్రధాన కార్యదర్శిగా ఉన్నాడు. తనను పెళ్లి చేసుకోవాలని అతడు ప్రతిపాదించగా.. ఆమె నిరాకరించడం వల్లే ఈ దారుణానికి ఒడిగట్టినట్లు తెలుస్తోంది. బాయ్‌ఫ్రెండ్‌కు హాని చేస్తానని, తన తల్లిదండ్రులను తప్పుడు కేసుల్లో ఇరికిస్తానని బెదిరిస్తూ కళాశాలలో బంధించాడని బాధితురాలు ఆరోపించారు. బాధితురాలు ఫిర్యాదు ప్రకారం బుధవారం రాత్రి 7:30 గంటల నుంచి 10:30 గంటల వరకూ ఈ దారుణం జరిగింది.

మోనోజిత్ కాళ్లు పట్టుకొని వదిలేయాలని ప్రాధాయపడినా.. వదల్లేదని, సెక్యూరిటీ గార్డు రూమ్‌లోకి బలవంతంగా లాక్కెళ్లి అత్యాచారానికి ఒడిగట్టారని బాధితురాలు తెలిపింది. 'తీవ్ర భయాందోళనకు గురయ్యా. శ్వాసతీసుకోవడంలో ఇబ్బంది పడి ఆస్పత్రికి తీసుకెళ్లాలని కోరినా ఎవరూ సహాయం చేయలేదు. ప్రధాన నిందితుడు అత్యాచారం చేస్తుంటే మిగతా ఇద్దరూ వీడియోలను రికార్డు చేశారు. నేను సహకరించకపోతే ఆ వీడియోలను అందరికీ చూపిస్తామని బెదిరించారు. అక్కడి నుంచి తప్పించుకొనేందుకు ప్రయత్నించిన క్రమంలో హాకీ స్టిక్‌తో దాడి చేశారు. నాకు న్యాయం చేయండి" అని బాధితురాలు పోలీసులను కోరారు.

ఈ ఘటనకు ముందు తనను, మరో ఏడుగురిని క్యాంపస్ లోపల ఉన్న యూనియన్ గదిలోకి పిలిపించారని, అక్కడ మనోజిత్ మిశ్రా వ్యక్తిగత జీవితం, అతడికున్న పలుకుబడి గురించి చెప్పారని,తమ యూనియన్ పట్ల విధేయతతో ఉండాలని చెప్పారని ఫిర్యాదులో తెలిపారు. బుధవారం మధ్యాహ్నం కాలేజీకి వెళ్లగా.. ఆమెను బంధించి రాత్రివేళ ఈ దుశ్చర్యకు ఒడిగట్టారు. ఆ తర్వాత రాత్రి 10.50 గంటల సమయంలో ఆమెను వదిలిపెట్టగా.. బాధితురాలి ఫిర్యాదు మేరకు కస్బా పోలీసులు కేసు నమోదు చేశారు. బాధితురాలికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు చెప్పారు. సాక్షుల వాంగ్మూలాలను పరిశీలించి ఫోరెన్సిక్ పరీక్ష కోసం ఘటనా స్థలాన్ని తమ అధీనంలోకి తీసుకున్నామన్నారు.

గురువారం ఇద్దరు నిందితులను అరెస్టు చేయగా.. శుక్రవారం ఉదయాన్నే మరో నిందితుడిని ఇంట్లో అదుపులోకి తీసుకొని.. వారి నుంచి ఫోన్‌లను సీజ్ చేసినట్లు వెల్లడించారు.

బీహార్ ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై సిపిఎం అభ్యంతరం

- సిఇసికి నీలోత్పల్ బసు లేఖ
- తక్షణమే విడనాడాలని విజ్ఞప్తి

న్యూఢిల్లీ : బీహార్‌లో ఓటర్ల జాబితాను ప్రత్యేకంగా ముమ్మరంగా సవరించడానికి సంబంధించి అనుసరిస్తున్న పద్ధతి, ప్రక్రియ అభ్యంతరకరంగా వుందని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు నీలోత్పల్ బసు పేర్కొన్నారు. ఈ మేరకు ప్రధాన ఎన్నికల కమిషనర్‌కు శుక్రవారం ఒక లేఖ రాశారు. ఓటర్ల జాబితాలను సమీక్షించడమనేది సాధారణంగా, రొటీన్‌గా జరిగే ప్రక్రియ, కానీ, ఓటర్ల జాబితా నుండి పేర్లను తొలగించడం లేదా చేర్చడం వంటి ప్రధాన బాధ్యతను ఓటర్లపైనే పెడుతున్నట్లుగా ప్రస్తుత ప్రతిపాదనలు కనిపిస్తున్నాయి. అదీ కాకుండా, ఈ సవరణ చేపట్టే సమయం కూడా ఆందోళన కలిగిస్తోందని ఆయన ఆ లేఖలో పేర్కొన్నారు ఈ నెల 24న బీహార్ సిఇఓకు రాసిన లేఖనుద్దేశించి ఆయన మాట్లాడారు. తమ ఆందోళనలకు నిర్దిష్టంగా కొన్ని కారణాలు కూడా వున్నాయన్నారు. ముందుగా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలను గమనంలోకి తీసుకుని వారి అభిప్రాయాలు సమీకరించి, అటు తర్వాత ఇసిఐ ఈ ప్రక్రియ చేపట్టాలి. అంతేకానీ కేవలం ఈ విషయం తెలియచేయడానికి లాంఛనంగా ఒక సమావేశం పెట్టరాదని బసు పేర్కొన్నారు.

రాష్ట్రంలో కేవలం కొద్ది నెలల్లో ఎన్నికలు వున్నాయనగా ఇటువంటి విస్తృతమైన ప్రక్రియ చేపట్టడం వల్ల మొత్తం వాతావరణం కలుషితమవుతుంది, ప్రమాదాలతో నిండి వుంటుంది. మొత్తం ప్రక్రియ పూర్తవడానికి ఇచ్చిన కాలపరిమితి కూడా కేవలం ఒక్క నెలే.

అనర్హులైన ఓటర్ల పేర్లను తొలగించడమన్నది సంబంధిత బిఎల్‌ఓల బాధ్యత. సంబంధిత ప్రదేశంలో ఓటరుగా తనకున్న చట్టబద్ధమైన అర్హతను నిరూపించుకునే బాధ్యతను, భారాన్ని సామాన్యుడైన ఓటరుపై విధించరాదు. ఇప్పటికే ఓటర్లుగా నమోదు చేసుకున్న వారి విషయంలో ఇదే జరుగుతోంది. ప్రస్తుత ఓటరుకు ఎన్యూమరేషన్ ఫారం ఇవ్వడంలో బిఎల్‌ఓ విఫలమైనట్లైతే, ఆ ఓటరుకు ఆ ఫారమ్‌ను తెచ్చుకున ప్రక్రియ గురించి తెలియకపోతే, ఆ వ్యక్తి పేరు ఎన్నికల జాబితా నుండి తొలగించబడుతుంది. ఇంటర్‌నెట్ లేకపోవడం, దానికి సంబంధించిననైపుణ్యాల తెలియక పోవడం, అసలు చదువుకున్న వారే కాకపోతే ఇక ఓటర్లకు ఆ ఫారాలను డౌన్‌లోడ్, అప్‌లోడ్ చేయడం తెలుస్తుందని ఇసి ఎలా భావిస్తోందని నీలోత్పల్ బసు ఆ లేఖలో ప్రశ్నించారు. ఈ మొత్తం ప్రక్రియ ప్రతిపాదిత ఎన్‌ఆర్‌సిలా వుంది. ఇదంతాచూస్తుంటే ప్రత్యేకంగా ఒక వర్గం ఓటర్లను లక్ష్యంగా చేసుకోవచ్చని, వారి పేర్లను ఓటర్లుగా తొలగించడానికిదారి తీయవచ్చనే భయాలు వ్యక్తమవుతున్నాయి. ఈనెల 25న బీహార్ సిఇఓ ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరైన మెజారిటీ రాజకీయ పార్టీలు ఈ ప్రక్రియను వ్యతిరేకించినట్లు, వెంటనే ఈ ప్రక్రియను విడనాడాలని వారు కోరినట్లు తమ దృష్టికి వచ్చిందని ఆయన చెప్పారు. ఈ పద్ధతినే రాబోయే ఎన్నికలకు కూడా వర్తింపచేసే అవకాశం వున్నందున దీనిపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయన్నారు. అందువల్లతక్షణమే భారత ఎన్నికల కమిషన్ ఈ ప్రక్రియను ఉపసంహరించుకోవాలని కోరారు.

సుప్రీంకు తిరుమల కల్తీ నెయ్యిపై సిట్ నివేదిక

- సీల్డ్ కవర్‌లో అందించిన అధికారులు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

తిరుమల శ్రీవారి ప్రసాదం లడ్డూకి ఉపయోగించే నెయ్యి కల్తీ వ్యవహారంపై సుప్రీంకోర్టుకు సిట్ నివేదిక అందించింది. రెండు రోజుల క్రితం సీల్డ్ కవర్‌లో సుప్రీంకోర్టుకు ఈ నివేదికను సిట్ అధికారులు అందించినట్లు సమాచారం. ఇందులో ప్రధానంగా కేసు దర్యాప్తు పురోగతి, ఇప్పటి వరకు దర్యాప్తులో తేలిన విషయాలతో నివేదిక అందించారని సమాచారం. అలాగే, ఈ కేసు దర్యాప్తు ప్రారంభించినప్పటి నుండి ఇప్పటి వరకు బయటపడిన అంశాలు, స్థానిక కోర్టు నుండి హైకోర్టు వరకు కూడా నిందితులు దాఖలు చేసిన పిటిషన్లు, వాటిపైన జరుగుతున్న విచారణ, వాటి పురోగతి తదితర అంశాలను నివేదికలో పేర్కొన్నట్లు తెలుస్తోంది. తిరుపతి ప్రసాదం లడ్డూలో వాడే నెయ్యిలో జంతువుల కొవ్వు కలిసిందని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన ఆరోపణలు సర్వత్రా చర్చకు, విమర్శలకు దారితీశాయి. దీంతో ఈ అంశం సుప్రీం కోర్టు పరిధిలోకి వెళ్లింది. విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు సిట్‌ను నియమించిన సంగతి తెలిసిందే. అసలు చాలా విషయాలను సుప్రీంకోర్టుకు ఇచ్చిన రిపోర్టులో వెల్లడించి ఉంటారని భావిస్తున్నారు. ఇటీవల తనకు ఓ పోలీసు అధికారి నోటీసులు జారీ చేశారని ఆయన సిట్‌లో భాగం కాదని వైసిపి రాజ్యసభ సభ్యుడు వైవి సుబ్బారెడ్డి కోర్టు కెళ్లారు. దీంతో కోర్టు కూడా వైవి సుబ్బారెడ్డికి ఇచ్చిన నోటీసుల్ని రద్దు చేసింది. ఏది ఏమైనా సిట్ రిపోర్టులో ఏముందనేది సుప్రీం కోర్టు విచారణలో తేలనుంది.

సంక్షేమ నిధుల్లో కోతలపై కన్నెర్ర!

పాలక లేబర్ పార్టీలో తిరుగుబాటుతో వెనక్కితగ్గిన బ్రిటన్ ప్రధాని

లండన్ : పాలక లేబర్ పార్టీలో తిరుగుబాటు నేపథ్యంలో సంక్షేమ నిధుల్లో చేపట్టదలచిన కోతలను బ్రిటీష్ ప్రధాని కెయిర్ స్టార్మర్ వెనక్కి తీసుకున్నారు. సంస్కరణల పేరుతో స్టార్మర్ తీసుకోనున్న ఈ చర్యలను వందమందికి పైగా ఎంపీలు బహిరంగంగానే వ్యతిరేకించారు. వేగంగా పెరుగుతున్న ప్రభుత్వ సంక్షేమ బిల్లు నుండి ఏడాదికి 500కోట్ల పౌండ్లు (690 కోట్ల డాలర్లు)ను తగ్గించాలన్నది ప్రధాని ప్రణాళికగా వుంది. కాగా, వికలాంగులకు, దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నవారికి అవసరమైన మద్దతును అందించడంలో ఈ ప్రణాళికలు విఫలమయ్యాయని ఎంపీలు విమర్శించారు. ఈ పరిస్థితుల్లో వచ్చే వారం పార్లమెంట్‌లో జరగనున్న ఓటింగ్‌లో బిల్లు ఓడిపోయే అవకాశాలను దృష్టిలో వుంచుకుని నిధుల్లో కోతలను ఉపసంహరించాలని పధాని కార్యాలయం నిర్ణయించింది. "ఎంపీలు చెప్పింది మేం విన్నాం. వారు సంస్కరణల సూత్రానికి మద్దతిస్తున్నారు, కానీ దాన్ని అమలు చేసే తీరుపైనే ఆందోళన చెందుతున్నారు." అని ప్రధాని కార్యాలయ ప్రతినిధి పేర్కొన్నారు. ఈ సంస్కరణలపై జులై 1న పార్లమెంట్‌లో ఓటింగ్ జరగాల్సి వుంది.

కేంద్ర పనులు,పెన్షన్ల మంత్రి లిజ్ కెండాల్ ఎంపీలకు ఒక లేఖ ద్వారా ఈ విషయాన్ని తెలియచేశారు. ప్రభుత్వం అందచేసే నిర్దిష్ట ప్రయోజనాల చెల్లింపులకు కఠినతరం చేయబోయే అర్హతా ప్రమాణాలు ఇకపై కొత్తగా చేరే లబ్దిదారులకు వర్తిస్తాయని పేర్కొన్నారు. ప్రస్తుత లబ్దిదారులకు ఎలాంటి మార్పు వుండబోదని చెప్పారు. అత్యవసరంలో వున్నవారికి అవసరమైన సాయం అందించాలన్నదే మా లక్ష్యం, మా సంస్కరణల సూత్రాల సారాంశం కూడా అదే. రాబోయే తరాలవారికి కూడా మద్దతు అందేలా ప్రభుత్వ వ్యవస్థ సుస్థిరంగా వుండేలా చూస్తామని కెండాల్ హామీ ఇచ్చారు.

ప్రభుత్వ ఆర్థిక కార్యకలాపాలు పెంచుకోవడానికి, మరింతమందికి పని కల్పించడానికి గానూ పెరిగిపోతున్న సంక్షేమ బడ్జెట్‌లో కోతలు తప్పవని ప్రభుత్వం ఇప్పటివరకు వాదిస్తూ వచ్చింది. విధానపరమైన ఈ మార్పు వల్ల తగ్గే ఖర్చుకు సంబంధించిన ఎలాంటి గణాంకాలను ప్రభుత్వం అందచేయలేదు. వచ్చే బడ్జెట్‌లో వాటి వివరాలు ఇస్తామని మాత్రమే చెప్పింది.

సంక్షేమ నిధుల్లో కోతలకు సంబంధించిన బిల్లును నీరుగార్చే ప్రయత్నాలకు నేతృత్వం వహించిన, పార్లమెంటరీ కమిటీ అధ్యక్షుడు లేబర్ ఎంపి మెగ్ హిల్లర్ ప్రభుత్వ చర్యను స్వాగతించారు. మంచి అనువైన సద్దుబాటుగా ఆయన అభివర్ణించారు. కాగా ప్రభుత్వం యూ టర్న్ తీసుకుందని ప్రత్యర్థులు విమర్శించారు. ప్రతిపక్ష కన్జర్వేటివ్ పార్టీ నేత హెలెన్ వాట్లే స్పందిస్తూ, ఈ నిర్ణయం అవమానకరమైనదని వ్యాఖ్యానించారు. ఈ చర్యతో సంక్షేమ బిల్లులో కోత విధించడానికి గల అవకాశం తప్పిపోయిందని విమర్శించారు.

నాగార్జునసాగర్ నిర్వహణ బాధ్యతలను అప్పగించండి

- కృష్ణాబోర్డుకు తెలంగాణ విజ్ఞప్తి
- డిసెంబరు దాకా సిఆర్‌పిఎఫ్‌దే రక్షణ బాధ్యత : ఆంధ్రప్రదేశ్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్వహణను తమకు అప్పగించాలని తెలంగాణ నీటిపారుదల శాఖ కృష్ణా బోర్డును కోరింది. శుక్రవారం కృష్ణానది యాజమాన్యబోర్డు (కెఆర్‌ఎంబి) ప్రత్యేక సమావేశం వర్చువల్ విధానంలో జరిగింది. ఢిల్లీ నుంచి కృష్ణాబోర్డు చైర్మన్ అతుల్‌జైన్ హాజరుకాగా అమరావతి నుంచి ఆంధ్రప్రదేశ్ జలవనరుల శాఖ ఇఎన్‌సి కె.నర్సింహామూర్తి, తెలంగాణ నుంచి ఇఎన్‌సి (జనరల్) మహ్మద్ అంజద్ హుస్సేన్ పాల్గొన్నారు. నాగార్జునసాగర్ నిర్వహణను పూర్తిగా తెలంగాణకే అప్పగించాలనీ, ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ (ఒఅండ్‌ఎం) పనులు తెలంగాణే పర్యవేక్షిస్తుందనీ, డ్యామ్ నిర్వహణ, రక్షణ నేపథ్యంలో తమకే అప్పగించాలని కృష్ణాబోర్డును మహ్మద్ అంజద్ హుస్సేన్ కోరారు. జాతీయ ఆనకట్టల భద్రత సంస్థ (ఎన్‌డిఎస్‌ఎ) కు చెందిన ధర్మ వెబ్‌సైట్ ప్రకారం కూడా తెలంగాణ పర్యవేక్షణలోనే నాగార్జునసాగర్ ఉండాలని ఉందని గుర్తు చేశారు. సాగర్‌పై 2023 నవంబరు 29వ తేదీకి ముందున్న పరిస్థితిని పునరుద్ధరించాలని తెలంగాణ విజ్ఞప్తి చేసింది. ఈ నెలాఖరుదాకే సీఆర్పీఎఫ్ సాగర్ రక్షణ బాధ్యతలు చూడనుందనీ, ఆ తర్వాత తమకు అప్పగిస్తే తాము తమ బలగాలను మోహరిస్తామని నివేదించారు. ఇందుకు కృష్ణాబోర్డు చైర్మన్ అతుల్‌జైన్ స్పందిస్తూ...ఈ మేరకు కేంద్ర జలశక్తి శాఖకు నివేదిక ఇస్తానని సమాధానం చెప్పారు. దీనిపై కె.నర్సింహామూర్తి మాట్లాడుతూ.. 2025 డిసెంబరు నెలాఖరుదాకా రక్షణ బాధ్యతలు చూడటానికి సిఆర్‌పిఎఫ్ సుముఖత వ్యక్తం చేస్తూ సమాచారం ఇచ్చిందనీ, ఈ నేపథ్యంలో యథాతథ స్థితిని కొనసాగించాలని కోరారు. డిసెంబరు తర్వాత సాగర్ నిర్వహణపై చర్చిద్దామని స్పష్టం చేశారు. ఇక కృష్ణాబోర్డు ఉద్యోగులు ఇన్సెంటివ్ రూపంలో పొందిన మొత్తాన్ని రికవరీ చేయరాదనే హైకోర్టు తీర్పుకు బోర్డు ఆమోదం తెలిపింది. ఇక ముందు ఇన్సెంటివ్‌లు వర్తింపచేయబోమని ప్రకటించింది. ఇక తాము కూడా అంతరాష్ట్ర విభాగానికి ఇప్పటిదాకా ఇస్తున్న ఇన్సెంటివ్‌ను రద్దు చేస్తామని ఆంధ్రప్రదేశ్ గుర్తు చేసింది.

యాపిల్ దిగుమతి టారిఫ్ తగ్గింపులపై ప్రధానితో మాట్లాడండి

- కాశ్మీర్, హిమాచల్ ప్రభుత్వాలకు ఎఎఫ్‌ఎఫ్‌ఐ విజ్ఞప్తి

న్యూఢిల్లీ : భారత్, అమెరికా మధ్య త్వరలో కుదరనున్న వాణిజ్య ఒప్పందంలో యాపిల్స్‌పై దిగుమతి సుంకాల తగ్గింపులను వ్యతిరేకిస్తూ ప్రధాని నరేంద్ర మోడీని కలిసి మాట్లాడాల్సిందిగా జమ్మూ కాశ్మీర్, హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాలకు భారత యాపిల్ రైతుల సమాఖ్య (ఎఎఫ్‌ఎఫ్‌ఐ) విజ్ఞప్తి చేసింది. జమ్మూ కాశ్మీర్, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల ముఖ్యమంత్రులతో కూడిన సంయుక్త ప్రతినిధి బృందం ప్రధాని మోడీతో సమావేశమై దీనిపై చర్చించాలని ఎఎఫ్‌ఎఫ్‌ఐ కన్వీనర్, ఎంఎల్‌ఎ యూసుఫ్ తరిగామి, కో కన్వీనర్, మాజీ ఎంఎల్‌ఎ రాకేష్ సింఘాలు కోరారు. ఈ మేరకు వారు ఒక ప్రకటన విడుదల చేశారు. కాశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాలకు చెందిన యాపిల్ రైతుల సంస్థ ఇది. వీరిద్దరి నేతృత్వంలోని ప్రతినిధి బృందం సిమ్లాలో హిమాచల్‌ప్రదేశ్ హార్టికల్చర్ మంత్రి జగత్ సింగ్ నేగిని కలిసి మాట్లాడింది. దీనిపై తాను ముఖ్యమంత్రి సుఖ్విందర్ సింగ్ సుఖుతో మాట్లాడతానని ఆయన ప్రతినిధి బృందానికి హామీ ఇచ్చారు. తరిగామి జమ్మూ కాశ్మీర్ వ్యవసాయ మంత్రి నాసిర్ అస్లామ్ వనీతో కూడా సమావేశమై ఈ అంశంపై చర్చించారు. ముఖ్యమంత్రుల సంయుక్త ప్రతినిధి బృందాలను పంపాలన్న సూచనకు ఇరు ప్రభుత్వాల ప్రతినిధులు సానుకూలంగా స్పందించారు. ఈ ఏడాది యాపిల్ దిగుమతులు 6లక్షల మెట్రిక్ టన్నులకు చేరతాయని అంచనా వేస్తున్నారు. అమెరికా ఇతర దేశాల నుండివచ్చే విదేశీ యాపిల్స్ మన యాపిల్స్‌తో పోటీ పడుతున్నాయి. ఫలితంగా 8లక్షలమందికి పైగా యాపిల్ రైతుల జీవితాలు ప్రమాదంలో పడుతున్నాయని వారు పేర్కొన్నారు.

అంబానీ, అదానీల కోసమే రైతుల అరెస్టు

- అరెస్టులను ఖండించిన సిఐటియు, ఎఐకెఎస్
- బెంగళూరు ఫ్రీడం పార్క్ ధర్నా

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

అంబానీ, అదానీల కోసమే కర్ణాటకలో శాంతియుతంగా నెలలు తరబడి ఉద్యమం చేస్తున్న రైతులను అర్ధరాత్రి కాంగ్రెస్ ప్రభుత్వం అరెస్టు చేసిందని, ఈ అరెస్టులు యాదృచ్ఛికంగా జరిగినవి కావని, కార్పొరేట్ సంస్థల కోసమేనని ఎఐకెఎస్, సిఐటియు విమర్శించాయి. గురువారం రాత్రి కర్ణాటకలోని దేవనహళ్లిలో భూసేకరణకు వ్యతిరేకంగా పోరాడుతున్న రైతులపై పోలీసులు దాడికి దిగారు. వందలాది మంది రైతులను అరెస్ట్ చేశారు. సంయుక్త కిసాన్ మోర్చా కర్ణాటక నేతలతోపాటు సిఐటియు రాష్ట్ర అధ్యక్షురాలు వి. వరలక్ష్మిను నేలపై ఈడ్చుకెళ్లి అరెస్ట్ చేశారు. సిఐటియు, ఎఐఎడబ్ల్యుయు, ఎఐకెఎస్ నాయకులు, కార్యకర్తలను కూడా పోలీసులు అరెస్టు చేశారు. ఈ అరెస్టులను సిఐటియు, ఎఐకెఎస్ ఖండించాయి. వ్యవసాయ భూములను అపహరించేందుకు ప్రభుత్వం చేస్తున్న కుట్ర అని ధ్వజమెత్తాయి. ప్రతిపక్షంలో రైతులకు మద్దతుగా నిలిచిన ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఇప్పుడు అదే భూమిని కార్పొరేట్లకు అప్పగించేందుకు కుట్ర చేస్తుండడం రైతులను విస్మయానికి గురిచేసిందని పేర్కొన్నాయి.

అరెస్టులను ఖండిస్తూ గురువారం బెంగళూరులోని ఫ్రీడం పార్క్ వద్ద ధర్నా జరిగింది. ఈ ధర్నాలో ఎఐఎడబ్ల్యుయు ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ మాట్లాడుతూ ఈ ప్రభుత్వం రైతులకు మోసం చేస్తోందని, ప్రభుత్వమే భూ మాఫియాగా మారిందని ధ్వజమెత్తారు. వెంటనే భూసేకరణ నోటిఫికేషన్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే ఉద్యమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా తీవ్రతర చేస్తామన్నారు. ఈ ధర్నాలో ప్రజాసంఘాల నేతలు వరలక్ష్మి, యశ్వంత్, మునివెంకటప్పు, డిఆర్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

భారత విద్యార్థి సమాఖ్య (ఎస్‌ఎఫ్‌ఐ) 18వ మహాసభ ప్రారంభోత్సవ ముందు రోజు గురువారం నాడు అమరవీరుల స్థూపం వద్ద పతాకావిష్కరణ చేస్తున్న మహాసభ ఆహ్వాన కమిటీ ఛైర్మన్, కేరళ మంత్రి మహ్మద్ రియాజ్

జాతి సమైక్యత, సౌభ్రాతృత్వాన్ని పెంపొందిస్తూ ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమంలో ఒక ఘట్టం

విద్య కాషాయ, కార్పొరేటీకరణను ఎదుర్కోండి

(మొదటి పేజీ తరువాయి)

మెదళ్లను కలుషితం చేస్తున్నారని అన్నారు. ఈ ప్రయత్నాలను విద్యార్థిలోకం ఎదుర్కోవాలని, ఎస్‌ఎఫ్‌ఐ విద్యార్థులుగా ఆ ప్రతిఘటనలో ముందువరసలో నిలవాలని సూచించారు. భావజాల రంగంలో బిజెపి చేస్తున్న ప్రచారాన్ని అడ్డుకునేందుకు సోషల్ మీడియాను ఆయుధంగా చేసుకోవాలని చెప్పారు. రంగస్థల నటులు ఎంకె రైనా మాట్లాడుతూ విద్యార్థులను అరెస్టు చేయడం, విశ్వవిద్యాలయాలపై దాడులు చేయడం ద్వారా భయానక వాతావరణం సృష్టించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. సంస్కృతి యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ, బిజెపి దాడులకు దాన్ని ప్రతిదాడికి సాధనంగా ఎలా ఉపయోగించవచ్చో వివరించారు. "ప్రతి స్థాయిలో సంస్కృతిని ఉపయోగించండి. సంస్కృతి కేవలం వినోదంగా కాకుండా, కరుణ, దిశానిర్దేశం కోసం కూడా ఉండాలి.

శుక్రవారం ముందుగా ఎస్‌ఎఫ్‌ఐ జాతీయ అధ్యక్షులు విపి సాను జెండాను ఆవిష్కరించి మహాసభను ప్రారంభించారు. 122 మంది విద్యార్థి అమరవీరుల స్వస్థలాల నుంచి తీసుకొచ్చిన జెండాలను కూడా ఈ వేదిక వద్ద ఏర్పాటు చేశారు. ఈ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ ప్రధాన కార్యదర్శి మయూఖ్ బిశ్వాస్, జాతీయ ఉపాధ్యక్షులు నితీష్ నారాయణన్, సంయుక్త కార్యదర్శి దేబాంజన్ దేవ్, కేరళ పర్యాటక శాఖ మంత్రి, మహాసభ నిర్వాహక కమిటీ చైర్మన్ పిఎ మహమ్మద్ రియాస్, ఇతర నాయకులు హజరయ్యారు. కేరళ మంత్రి రియాస్ స్వాగతోపన్యాసం చేశారు, ప్రతినిధులకు స్వాగతం పలికారు. అమరవీరులకు సంతాప తీర్మానాన్ని నితీష్ నారాయణన్ ప్రవేశపెట్టారు. నివేదికను మయూఖ్ బిశ్వాస్ ప్రవేశపెట్టారు. విద్యార్థుల మెదడు లో విష, భావ, తీవ్రమైన విద్వేషాన్ని నింపే చర్యలు వేగవంతం చేస్తుందని విమర్శించారు. ఇలాంటి చర్యలను ఎదుర్కొని, దేశ చరిత్ర ను కాపాడుకోడానికి ఈ మహాసభ వేదిక కావాలని పిలుపునిచ్చారు.

ఇజ్రాయిల్ దాడుల్లో ధ్వంసమైన పాలస్తీనాకు సంఘీభావంగా ఈ మహాసభ వేదికకు పేరు పెట్టడం కన్నా.. గొప్ప విషయం ఏది లేదని, అమెరికా సామ్రాజ్యవాదాన్ని ఎదురించే శక్తులు గా నేటి విద్యార్థుల్ని మలచాలని పిలుపునిచ్చారు. కొజికోడ్‌లోని పాలస్తీనా సంఘీభావ నగర్‌లో ఈ నెల 30 వరకూ ఈ మహసభ జరగనుంది. ఈ మహాసభ లకు ఆంధ్రప్రదేశ్ నుంచి ఎస్‌ఎఫ్‌ఐ నాయకత్వం 68 మంది ప్రతినిధులు పాల్గొన్నారు. ఆదివారం కొజికోడ్ బీచ్‌లో కేరళ ముఖ్యమంత్రి విజయన్ పాల్గొనే బహిరంగ సభతో ఈ మహాసభ ముగియనుంది.

మహాసభ ప్రారంభోత్సవ సూచికగా ఎస్‌ఎఫ్‌ఐ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న అఖిల భారత అధ్యక్షులు విపి సాను

ఎస్‌ఎఫ్‌ఐ మహాసభ సందర్భంగా లండన్ బ్రిడ్జ్ వద్ద పతాకాన్ని ఆవిష్కరించి సంఘీభావం తెలియజేస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ యుకె విభాగం

రేపటి పౌరులం మేమే !

చెట్టా పట్టాలేసుకుని
చక్కగ బడికి పోదాము
చదువులమ్మ ఒడినే చేరి
శ్రద్ధగా చదువుకుందాము

మాస్టారు చెప్పేది వింటూ
రానిది తెలుసుకుంటూ
సరికొత్తగా నేర్చుకుంటూ
అందంగా రాసుకుంటూ

ఎప్పటిదప్పుడు చదివేద్దాం
తప్పులు వెంటనే దిద్దేద్దాం.
వినయ విధేయత కలిగుందాం.
విజ్ఞానంతో అడుగేద్దాం.

ఎక్కువ తక్కువ భేదం వీడి,
పేద, గొప్ప భావం మరచి
స్నేహం కోసం చేతులు చాచి
అంతా ఒకటని చాటేద్దాం!

పరీక్షలనే భయమును వీడి
అన్ని తరగతులు దాటేద్దాం.

ఇష్టంగా చదివామంటే
కష్టముండదని తెలిపేద్దాం.

రేపటి పౌరులు మేమేనంటు
కలలను నిజం చేసుకుంటూ
కలతలు లేని సమాజానికై
కలిసి మెలిసి పనిచేద్దాం

- కూచిమంచి నాగేంద్ర,
91821 27880.

కిటికి

పొద్దున్నే నిద్ర లేచి
కిటికీలోంచి తొంగిచూస్తా
తోటలో పూసిన
కొత్త పూవుల్ని..
స్నానించాక నమస్కరిస్తా
కిటికీలో నుంచి కనిపించే
సూర్యుడి వెలుగుల్ని
బడి బస్సెక్కాక
అదే పనిగా వెతుకులాడతా

కిటికీ పక్క సీటు కోసం..
తరగతి గదికెళితే
నాకు పట్టలేని ఆనందం
కిటికీ పక్కనే నా బెంచీ
ప్రకృతి ఆరాధన నా నైజం..
కిటికీ అంటే ఇష్టమన్నది
నిజం!

- చెన్నాప్రగడ శర్మ,
94405 87567.

నేను గీసిన బొమ్మ

మంగినిపల్లి సంజన,
8వ తరగతి,
జిల్లాపరిషత్ ఉన్నత
పాఠశాల,
నిజాంపేట,
మెదక్ జిల్లా.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

భావి భారతావనికి 'నవోదయం'

నవోదయ విద్యాలయ సమితి (ఎన్‌విఎస్) దేశవ్యాప్తంగా ఉన్న 654 జవహర్ నవోదయ విద్యాలయాల్లో ఆరో తరగతిలో ప్రవేశాలకు తాజాగా నోటిఫికేషన్ విడుదల చేసింది. 'జవహర్ నవోదయ విద్యాలయ సెలెక్షన్ టెస్ట్ (జెఎన్‌విఎస్‌టి) 2026' ద్వారా ఆరో తరగతిలో విద్యార్థులకు ప్రవేశాలు కల్పించనున్నారు. ఇవి కో-ఎడ్యుకేషనల్ విద్యాలయాలు. బాల బాలికలకు వేర్వేరుగా వసతి గృహాలు ఉంటాయి. అక్కడే వారికి భోజనం, ఇతర వసతి సదుపాయాలు అత్యాధునికమైనవి ఉంటాయి. యూనిఫాం దుస్తులు, పాఠ్య పుస్తకాలను ఉచితంగా అందిస్తారు. నవోదయకు ఎంపికైన వారు అక్కడ పన్నెండో తరగతి వరకు చదువుకోవచ్చు. తొమ్మిది నుంచి పన్నెండో తరగతి విద్యార్థులు మాత్రం విద్యాలయ వికాస్ నిధి కోసం నెలకు రూ.600 చెల్లించాల్సి ఉంటుంది. ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలైతే నెలకు రూ.1500 చెల్లించాలి. ఈ విద్యాలయాల్లో ప్రవేశాలు పొందిన విద్యార్థులకు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సిబిఎస్ఇ) వార్షిక పరీక్షలు నిర్వహిస్తుంది. గ్రామీణ విద్యార్థులకు ప్రాధాన్యత దేశవ్యాప్తంగా మొత్తం జెఎన్‌విలు 653 ఉన్నాయి. వీటిలో ఆంధ్రాలో 15, తెలంగాణలో 9 ఉన్నాయి. ఒక్కో విద్యాలయంలో గరిష్ఠంగా 80 మందికి అవకాశం కల్పిస్తారు. జిల్లాల వారీగా సంబంధిత జెఎన్‌విల్లో గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులకు 75 శాతం సీట్లు కేటాయిస్తారు.

దరఖాస్తు, ఎంపిక ఇలా ...

ఏదైనా ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో ఐదో తరగతి చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తు చేసుకునే విద్యార్థులు తప్పని సరిగా 2014 మే 1 నుంచి 2016 జూలై 31 మధ్య జన్మించి ఉండాలి. ఎంపిక ప్రక్రియకుగాను ఆబ్జెక్టివ్ విధానంలో పరీక్ష నిర్వహిస్తారు. మొత్తం 100 మార్కులకి మూడు సెక్షన్లలో 80 మల్టీపుల్ ఛాయిస్ ప్రశ్నలు ఇస్తారు. పరీక్ష సమయం 2 గంటలు. మెంటల్ ఎబిలిటీ టెస్ట్‌లో 40 ప్రశ్నలు అడుగుతారు. దీనికి 50 మార్కులు కేటాయించారు. అర్థమెటిక్ టెస్ట్, లాంగ్వేజ్ టెస్ట్‌ల్లో ఒక్కోదానిలో 20 ప్రశ్నలు ఇస్తారు. ఒక్కో దానికి 25 మార్కులు ఉంటాయి. నెగెటివ్ మార్కులు లేవు. మెంటల్ ఎబిలిటీ టెస్ట్‌కు గంట, మిగిలిన వాటికి ఒక్కోదానికి అర్ధగంట పరీక్ష సమయం ఇస్తారు. తెలుగు రాష్ట్రాల్లో ఈ పరీక్షని తెలుగు, హిందీ, ఇంగ్లీష్, మరాఠీ, ఉర్దూ, ఒరియా, కన్నడ మాధ్యమాల్లో నిర్వహిస్తారు. పరీక్ష సిలబస్ కోసం అధికారిక వెబ్‌సైట్ చూడొచ్చు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునేందుకు జూలై 29వ తేదీ వరకూ గడువు ఉంది. జెఎన్‌వి సెలెక్షన్ టెస్ట్ తేదీలు: 2025 డిసెంబర్ 13, అయితే ఇవి కో-ఎడ్యుకేషనల్ స్కూళ్లు. బాల బాలికలకు వేరువేరుగా హాస్టల్స్ ఉంటాయి. అక్కడే వారికి భోజనం, హాస్టల్స్ అన్నీ ఉంటాయి. యూనిఫాం, పాఠ్య పుస్తకాలను ఉచితంగా అందిస్తారు. నవోదయకు ఎంపికైన వారు అక్కడ పన్నెండో తరగతి వరకు చదువుకోవచ్చు. పరీక్ష పూర్తి అయిన తర్వాత తుది ఫలితాలను సంస్థ విడుదల చేస్తుంది. ఆరో తరగతిలో మొత్తం 654 నవోదయ విద్యాలయాల్లో ఖాళీ సీట్ల భర్తీ కోసం అధికారులు రెండు విడతల్లో జెఎవ్‌వి పరీక్ష నిర్వహించనున్నారు. తెలుగు రాష్ట్రాలు సహా చాలా రాష్ట్రాల్లో ఈ ప్రవేశ పరీక్షను 2025 డిసెంబర్ 13 (శనివారం) ఉదయం 11:30 గంటలకు నిర్వహించనున్నారు. జమ్మూ కశ్మీర్‌తో పాటు పర్వత ప్రాంత రాష్ట్రాల్లో పరీక్షను 2026 ఏప్రిల్ 11న నిర్వహిస్తారు. అర్హత కలిగిన విద్యార్థులు జూలై 29, 2025 వరకు అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. మిగతా వివరాల కోసం https://www.navodaya.gov.inq ను సంప్రదించొచ్చు. ఇంగ్లీష్, హిందీతోపాటుగా తెలుగులోనూ ఈ ప్రవేశ పరీక్ష నిర్వహిస్తారు. ఎన్‌సిఇఆర్‌టి ద్వారా 3 నుంచి 5వ తరగతి సిలబస్ ఆధారంగా ప్రశ్నలు వస్తాయి.

నవోదయ లక్ష్యం

- విద్యార్థుల్లో జాతీయ సమైక్యతను ప్రోత్సహించడం.
- గ్రామీణ ప్రాంతాలు, బలహీన వర్గాలకు చెందిన పిల్లల ప్రతిభను ప్రోత్సహించడం
- విద్యార్థుల సమగ్రాభివృద్ధిని పెంపొందించడం
- చదువుతోపాటుగా సంగీతం, ఆటలు, ఎస్‌యుపిడబ్ల్యు, వివిధ కళల్లో రాణించేలా ప్రోత్సహించటం

విద్యార్థుల్లో ఆల్‌రౌండ్ డెవలప్‌మెంట్

విద్యార్థుల్లో నిబిడీకృతమైన సృజనాత్మక శక్తులను వెలికితీసి వారిని ఉన్నతులుగా తీర్చిదిద్దటానికి జెఎన్‌విలు ఎంతగానో దోహదపడుతున్నాయి. జవహర్ నవోదయ విద్యాలయాలను గ్రామీణ ప్రాంతాల పిల్లలకు అత్యుత్తమ విద్యను అందించటమే లక్ష్యంగా ఏర్పాటు చేశారు. వేలూరులోని జెఎన్‌వి దేశంలోనే ప్రతిభావంతులైన విద్యా సంస్థల్లో ఒకటిగా నిలిచింది. ఆరావళి, నీలగిరి, శివాలిక్, ఉదయగిరి పేరుతో బాలబాలికలకు వసతి గృహాలు అత్యున్నత ప్రమాణాలతో నడుస్తున్నాయి. వీటిలో సీనియర్లు, జూనియర్లను వేర్వేరుగా ఉంచుతారు. ప్రతి విద్యార్థినీ ఆటల్లో ప్రోత్సహిస్తారు. ఏటేటా ఇక్కడి విద్యార్థులు జాతీయస్థాయిలో వాలీబాల్, బాస్కెట్‌బాల్, బ్యాడ్మింటన్, ఫుట్‌బాల్, కబడ్డీ, ఖో-ఖో, టేబుల్ టెన్నిస్ పోటీల్లో పాల్గొంటూ బహుమతులు సాధిస్తున్నారు. జిమ్నాస్టిక్స్ కూడా బాగా రాణిస్తున్నారు. మంచి క్రీడా మైదానాలు ఉండటంతో ఆటలపై ప్రత్యేక శ్రద్ధచూపుతున్నారు. విద్యార్థులు ఇంటర్-స్కూల్ మీట్లు, క్లస్టర్ల పోటీల్లో పాల్గొంటూ మంచిగా రాణిస్తున్నారు. ఎస్‌జిఎఫ్ఐ స్థాయి పోటీల్లో పాల్గొంటూ మెరుగైన ప్రతిభను కనబరుస్తున్నారు. రాష్ట్రానికి చెందిన విద్యార్థులే కాకుండా దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు ఇక్కడ విద్యను అభ్యసిస్తున్నారు. సాధారణ సైన్స్ అంశాలతో పాటు (గణితం, సైన్స్, సోషల్ స్టడీస్, ఇంగ్లీష్, హిందీ, తెలుగు), విద్యార్థులకు సంగీతం, కళ, చిత్రలేఖనం, కంప్యూటర్ సైన్స్ విద్య, ఎస్‌యుపిడబ్ల్యులో శిక్షణ ఇస్తారు. యువ పార్లమెంట్ సమావేశాలు నిర్వహిస్తారు. విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి కోసం ఈ క్యాంపస్‌లో మధ్యాహ్నం పూట వ్యాస రచన, పెయింటింగ్, నినాద రచన, చర్చ, పాటలు, కథా రచన, స్కిట్ పోటీలు వంటి అనేక సహ పాఠ్య కృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, పోటీలు వంటివి నిర్వహిస్తున్నాం. ఎన్‌సిసిలో ప్రోత్సహిస్తున్నాం. పర్యావరణ పరిరక్షణలో భాగంగా సమీపంలోని గ్రామాలకు క్షేత్రస్థాయి పర్యటనలకు వెళ్లి అక్కడ క్లీన్ అండ్ గ్రీన్ వంటి కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. స్కౌట్స్ అండ్ గైడ్స్ ద్వారా విద్యార్థుల్లో నైతికత, జాతీయస్ఫూర్తిని పెంపొందిస్తున్నాం.

- డి.యదునందన,
ప్రిన్సిపాల్,
జవహర్ నవోదయ విద్యాలయ సమితి
(జెఎన్‌వి),
వేలేరు, బాపులపాడు మండలం,
కృష్ణా జిల్లా.
సెల్ : 9963802926

డ్రగ్స్‌పై యుద్ధం చేద్దాం : రామ్‌చరణ్

'డ్రగ్స్ నివారణ పోరాటంలో ఐక్యంగా నిలబడదాం. డ్రగ్స్‌ని నిర్మూలించడానికి ప్రతి ఒక్కరూ ఒక సోల్జర్‌లా మారుదాం. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, విజయ్ దేవరకొండ, దిల్‌రాజ్‌లతో పాటుగా మిగతా పెద్దలందరికీ కృతజ్ఞతలు. నేను స్కూల్లో ఉన్నప్పుడు ఇలాంటి అవగాహనా కార్యక్రమాలకు వెళ్లేవాడిని. ఇక్కడ మీ అందరినీ చూస్తుంటే ఆ రోజులు గుర్తుకొస్తున్నాయి. ఇంత చక్కని కార్యక్రమాన్ని నిర్వహించిన తెలంగాణ ప్రభుత్వానికి, పోలీసు శాఖకు ధన్యవాదాలు. ఇలాంటి అవగాహన కార్యక్రమాలు బావి భారత పౌరులకు ఖచ్చితంగా కావాలి. కొన్ని సంవత్సరాల క్రితం కొన్ని స్కూల్స్ బయట గోలి సోడాలు, చాక్లెట్లు దొరికే చోట డ్రగ్స్ అమ్ముతున్నారని వార్తలు చూసి చాలా షాక్ అయ్యాను. ఇది ఇంత పెద్ద ఆర్గనైజ్డ్ క్రైమ్ లాగా అయిపోయిందా అని చాలా బాధేసింది. అప్పుడు నేను పేరెంట్‌ని కాదు. ఇప్పుడు అయ్యాను. రేపు పొద్దున్న మా పిల్లల్ని బయటికి పంపించాలంటే భయంగా ఉంటుంది. డ్రగ్స్ జీవితాన్ని నాశనం చేస్తాయి. మనమంతా డ్రగ్స్ రహిత సమాజం కోసం పోరాడాలి. దీనికోసం తెలంగాణ ప్రభుత్వానికి సహకరిద్దాం' అని కథానాయకుడు రామ్‌చరణ్ అన్నారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల

నియంత్రణ దినోత్సవంలో భాగంగా హైదరాబాద్‌లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో తెలంగాణా సిఎం రేవంత్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరైన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కథానాయకుడు విజయ్ దేవరకొండ, తెలంగాణా ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్, నిర్మాత దిల్‌రాజ్ మాట్లాడారు. మంత్రులు, పలువురు ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

'కిల్లర్'తో ఎస్.జె.సూర్య మరోసారి మెగా ఫోన్

మల్టీ టాలెంటెడ్ నటుడు ఎస్.జె. సూర్య మళ్లీ దర్శకుడిగా అలరించబోతున్నారు. దాదాపు పదేళ్ల విరామం తర్వాత ఆయన భారీ పాన్ ఇండియా ప్రాజెక్ట్ 'కిల్లర్' కోసం మెగా ఫోన్ పట్టబోతున్నారు. ఈ చిత్రంలో ఎస్.జె. సూర్య నటిస్తూనే కథ, స్క్రీన్‌ప్లే, డైలాగ్స్ అన్నీ తనే అందించనున్నారు. ఈ సినిమాని ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ గోకులం మూవీస్, ఎస్.జె. సూర్యకు చెందిన ఏంజెల్ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఈ చిత్రానికి వి.సి. ప్రవీణ్, బైజు గోపాలన్ సహ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. ఈ ప్రాజెక్ట్‌ను ఐదు భాషల్లో పాన్ ఇండియా స్థాయిలో విడుదల చేయనున్నట్లు మేకర్స్ తెలిపారు. 'దేశవ్యాప్తంగా ప్రేక్షకులను ఆకట్టుకునే విధంగా 'కిల్లర్'ను రూపొందిస్తున్నాం. టాలెంటెడ్ నటీనటులు, టాప్ టెక్నీషియన్లతో కలిసి ఎమోషనల్‌గా, వినోదాత్మకంగా, వినూత్నంగా ఉండే చిత్రాన్ని తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నాం' అని నిర్మాతలు వెల్లడించారు. ఈ సినిమా కథా నేపథ్యం, తారాగణం, సాంకేతిక బృంద వివరాలను త్వరలోనే ప్రకటించనున్నారు. ప్రస్తుతం ప్రీ-ప్రొడక్షన్ కార్యక్రమాలు వేగంగా సాగుతున్నాయి.

29న తరుణ్ భాస్కర్ కొత్త సినిమా ప్రకటన

'కీడా కోలా' విడుదలై దాదాపు ఏడాదిన్నర తర్వాత తరుణ్ భాస్కర్ తన కొత్త ప్రాజెక్ట్‌ను పట్టాలెక్కించడానికి సిద్ధమవుతున్నారు. ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి సురేష్ ప్రొడక్షన్ తాజాగా క్రేజీ అప్‌డేట్‌ను ప్రకటించింది. 'గ్యాంగ్ మళ్లీ గ్యాదర్ అయ్యింది మైక్'. జూన్ 29న కొత్త ప్రాజెక్ట్ అప్డేట్ రాబోతుంద'ంటూ సురేష్ ప్రొడక్షన్ ఓ పోస్టర్ ద్వారా ప్రకటించింది. పోస్టర్‌ని చూస్తుంటే 'ఈ నగరానికి ఏమైంది'కి సీక్వెల్‌గా ఈ చిత్రాన్ని తెరకెక్కించబోతున్నట్లు తెలుస్తోంది.

యోధురాలిగా రష్మిక మందన్నా

కథానాయిక రష్మిక మందన్నా యోధురాలిగా 'మైసా' అనే ఓ భారీ బడ్జెట్ చిత్రంలో నటిస్తున్నారు. ఈ సినిమా ఫ్రీ లుక్‌ను రిలీజ్ చేస్తూ ఒక్కసారిగా యూనిట్ అంచనాలను పెంచేశారు. భయంకరమైన అవతారంలో పోస్టర్‌లో కనిపిస్తున్నారు. రవీంద్ర పూలే దర్శకత్వం వహిస్తున్నారు. తాను గతంలో ఎప్పుడూ పోషించని పాత్రతో 'మైసా' కోసం చేస్తున్నట్లు రష్మిక చెప్పారు. అభిమానుల కోసం ఎప్పుడు కూడా కొత్తగా, భిన్నంగా ఉన్న పాత్రలే చేయాలనేది తన ఉద్దేశం అంటూ పేర్కొన్నారు. ఇది ఆరంభం మాత్రమే అంటూ మైసా పోస్టర్‌ను రష్మిక షేర్ చేశారు. ఇప్పటి వరకు రష్మికను శ్రీవల్లి, గీతాంజలిగా చూసిన ప్రేక్షకులు త్వరలో ఒక వారియర్‌గా చూడనున్నారు. అన్ ఫార్ములా ఫిల్మ్స్ నిర్మిస్తోంది. మరిన్ని విషయాలు త్వరలో ప్రకటించనున్నారు. టాలీవుడ్ నుంచి బాలీవుడ్ వరకూ తన నటనతో అలరిస్తున్న నటి రష్మిక మందన్నా. త్వరలో 'మైసా' అనే సినిమాతో వస్తున్నట్లు తన ఇనస్టాలో ఆమె ఒక పోస్టర్‌ను పోస్ట్‌చేశారు. 2018లో 'ఛలో'తో టాలీవుడ్‌లోకి ఆమె అడుగుపెట్టి ఇప్పుడు పాన్ ఇండియా స్థాయిలో కథానాయికగా రాణిస్తున్నారు. పుష్ప, యానిమల్, ఛావా సినిమాలతో పాటుగా తాజాగా 'కుబేర'తో బాక్సాఫీస్ వద్ద మెప్పించారు.

గెలుపు మార్గాల అన్వేషణ

- **లోయర్ ఆర్డర్ బ్యాటర్ల రాణింపు, క్యాచ్‌లు చేజార్చడంపై చర్చ**
- **తుదిజట్టు ఎంపికపైనా కసరత్తు**

బర్మింగ్‌హామ్: తొలిటెస్ట్‌లో ఓటమిపాలైన టీమిండియా ఇక రెండోటెస్ట్‌పై దృష్టి సారించింది. లీడ్స్ టెస్ట్‌నుంచి నేర్చుకున్న అతిపెద్ద గుణపాఠం ఏమిటంటే.. లోయర్ ఆర్డర్ బ్యాటర్లు వైఫల్యంతో పాటు క్యాచ్‌లు చేజార్చడంపైనే జట్టు మేనేజ్‌మెంట్ ప్రధానంగా దృష్టి సారించింది. తొలి టెస్ట్‌లో లోయర్ ఆర్డర్ బ్యాటర్లు రెండు ఇన్నింగ్స్‌లో కలిపి కనీసం 20పరుగులు కూడా చేయలేకపోయారని, అదే క్రమంలో అందివచ్చిన క్యాచ్‌లను ఫీల్డర్లు చేజార్చారని, ఈ రెండు సమస్యలను అధిగమిస్తేనే రెండోటెస్ట్‌లో విజయం టీమిండియాకు దక్కుతుందనే అభిప్రాయానికి వచ్చారు. ముఖ్యంగా జైస్వాల్ రెండు క్యాచ్‌లు వదిలేయడంపై, లోయర్ ఆర్డర్‌లో శార్దూల్ ఠాకూర్, రవీంద్ర జడేజాల బ్యాటింగ్‌పైనా సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. స్వదేశీ పిచ్‌లపై చెలరేగి ఆడే మన బ్యాటర్లు.. విదేశీ పిచ్‌లపై చతికిలబడడం మనం చూస్తున్నదే. ఈ క్రమంలోనే తొలి టెస్ట్‌లో టీమిండియా తొలి ఇన్నింగ్స్‌లో ఆధిక్యతను సంపాదించడం, రెండు ఇన్నింగ్స్‌లో కలిసి ఐదు సెంచరీలు నమోదైనా.. ఓటమిపాలవ్వడంపై సుదీర్ఘ చర్చ జరిగింది. రెండో ఇన్నింగ్స్‌లో తొలి వికెట్‌కు ఇంగ్లండ్ బ్యాటర్లు 188 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పినా.. ఆ తర్వాత ఐదు వికెట్లను భారత బౌలర్లు వెంట వెంటనే తీశారని, ఒక దశలో టీమిండియా గెలుపుకు చేరువై.. ఆ ఆధిక్యతను చివరి వరకు నిలుపుకోలేక ఓటమిపాలైందనే అభిప్రాయాన్ని వచ్చారు. ఈ క్రమంలో రెండో టెస్ట్‌కు ఆచి తుచి నిర్ణయం తీసుకోవాలని, జట్టు ఎంపిక, బౌలర్ల, స్పిన్నర్ల ఎంపికపై కోచ్, కెప్టెన్‌లతో కలిసి ఒక అభిప్రాయానికి రావాలని మేనేజ్‌మెంట్ భావిస్తోంది. అలాగే ఒక టెస్ట్‌లో టీమిండియా రెండు ఇన్నింగ్స్ లోనూ 350కు పైగా పరుగులు చేసి ఓటమి పాలవ్వడం కూడా చరిత్రలో ఇదే తొలిసారి. ఈ క్రమంలో రెండో టెస్ట్ విజయం టీమిండియాకు తప్పని సరి. జులై 2నుంచి బర్మింగ్‌హామ్ వేదికగా భారత్-ఇంగ్లండ్ జట్ల మధ్య రెండోటెస్ట్ జరగనుంది.

దేశానికే కెఎల్ రాహుల్
తొలి ప్రాధాన్యత: హేమంగ్ బదానీ

టీమిండియా క్రికెటర్ కేఎల్ రాహుల్ వ్యక్తిగత జీవితం కన్నా క్రికెట్‌కే తొలి ప్రాధాన్యత ఇస్తాడని మాజీ క్రికెటర్ హేమంగ్ బదానీ వెల్లడించాడు. ఈ ఏడాది మార్చిలో తండ్రయిన రాహుల్.. కుటుంబంతో సమయం గడపడాల్సి ఉన్నా.. ఇంగ్లండ్ పర్యటనకు ప్రాముఖ్యం ఇవ్వడమే ఇందుకు నిదర్శనమని తెలిపాడు. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ వంటి స్టార్ క్రికెటర్ల రిటైర్మెంట్ ప్రకటించిన నేపథ్యంలో భారత జట్టులో కేఎల్ రాహుల్ కీలక ప్లేయర్‌గా మారాడని, ఈ ఏడాది మార్చిలో అతడి భార్య అతియా శెట్టి మొదటి బిడ్డకు జన్మనిచ్చారని, ఈ సమయంలో కుటుంబంతో సమయం గడపడాల్సి ఉన్నా.. అతడు టీమిండియాకు ఆడటానికే తొలి ప్రాధాన్యత ఇచ్చాడని బదానీ తెలిపాడు. ఇంగ్లండ్ లయన్స్‌తో అనధికారిక టెస్ట్ మ్యాచ్‌లో కెఎల్ రాహుల్ స్వచ్ఛందంగా భాగమై.. శతకం కూడా బాదాడు. అలాగే లీడ్స్ వేదికగా ఇంగ్లండ్‌తో జరిగిన మొదటి టెస్ట్ రెండో ఇన్నింగ్స్‌లోనూ సెంచరీ కొట్టాడు. 'దేశానికే తొలి ప్రాధాన్యం హేమాంగ్ భాయ్' అని ఇంగ్లండ్‌కు బయలుదేరే ముందు రాహుల్ తనతో అన్నాడని బదానీ ఈ సందర్భంగా మీడియాకు వెల్లడించాడు.

ఓటమికి చేరువలో బంగ్లాదేశ్

శ్రీలంకతో రెండోటెస్ట్

కొలంబో: తొలిటెస్ట్‌లో రాణించిన బంగ్లాదేశ్ బ్యాటర్లు రెండోటెస్ట్‌లో చేతులెత్తేశారు. ఓవర్‌నైట్ స్కోర్ 2వికెట్ల నష్టానికి 290పరుగులతో శుక్రవారం మూడోరోజు ఆటను కొనసాగించిన శ్రీలంక జట్టు 458పరుగుల భారీస్కోర్‌ను నమోదు చేసింది. కుశాల్ మెండీస్(84), కమిందు మెండీస్(33) పరుగులతో రాణించారు. ఛండీమాల్(93) తృటిలో సెంచరీని మిస్ చేసుకోగా.. బంగ్లాదేశ్ బౌలర్లు తైజుల్ ఇస్లామ్‌కు ఐదు, నహీమ్ హసన్‌కు మూడు వికెట్లు దక్కాయి. దీంతో శ్రీలంకకు 211పరుగుల ఆధిక్యత లభించింది. అనంతరం రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన బంగ్లాదేశ్ జట్టు మూడోరోజు ఆట నిలిచే సమయానికి 6వికెట్ల నష్టానికి 115పరుగులు చేసింది. ఫాలోఆన్ గండం నుంచి గట్టెక్కాలంటే ఆ జట్టు ఇంకా 96పరుగులు చేయాల్సి ఉండగా.. మరో 4వికెట్లు మాత్రమే చేతిలో ఉన్నాయి. తొలి ఇన్నింగ్స్‌లో బంగ్లా జట్టు 247పరుగులకే కుప్పకూలిన సంగతి తెలిసిందే. శ్రీలంక బౌలర్లు ప్రభాత్ జయసూరియ, ధనుంజయకు రెండేసి, అసితా ఫెర్నాండో, రత్నాయకేకు ఒక్కో వికెట్ దక్కాయి.

డోప్ పరీక్షలో ట్వింకిల్ విఫలం

న్యూఢిల్లీ: జాతీయ స్థాయిలో పతకాలు కొల్లగొడుతున్న రన్నర్ ట్వింకిల్ చౌదరీ డోప్ పరీక్షల్లో విఫలమైంది. అంతర్జాతీయ టోర్నీల్లో సైతం సత్తా చాటుతున్న ఆమె అనూహ్యంగా నిషేధిత డ్రగ్స్ తీసుకున్నట్లు తేలింది. దాంతో ట్వింకిల్‌పై అథ్లెటిక్స్ ఇంటెగ్రిటీ యూనిట్(నాడా) నిషేధం విధించింది. ఉత్తరాఖండ్‌లో జరిగిన 4×400 మీటర్ల రిలే పోటీల్లో స్వర్ణం సాధించిన బృందంలో ట్వింకిల్ సభ్యురాలు. అదే ఈవెంట్లో 4×400 మీటర్ల మిక్స్‌డ్ రిలేలో కాంస్య పతకం సాధించింది. కెరియర్‌లో ఒక్కో మెట్టు ఎదుగుతున్న దశలోనే ట్వింకిల్ డోప్ పరీక్షలో విఫలమైంది. ఆమె రక్త నమూనాల్లో నిషేధిత మిథైల్‌టెస్టోస్టిరాన్ డ్రగ్ ఉన్నట్లు, ఇది ఒక అనబాలిక్ స్టిరాయిడ్. డోప్ టెస్టు ఫలితాలు రాగానే ఆమెకు ఎఐయు నోటీసులు పంపింది. తర్వాతి దశలో ట్వింకిల్ స్వయంగా ఎఐయు అధికారుల ముందు హాజరై వివరణ ఇవ్వాల్సి ఉంటుంది. జలంధర్‌కు చెందిన ట్వింకిల్ కొచ్చిలో జరిగిన 28వ జాతీయ సమాఖ్య సీనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్ పోటీల్లో సత్తా చాటింది. 800మీటర్ల పరుగును 2:00:71 సెకన్లలోనే పూర్తిచేసి రికార్డు నెలకొల్పింది.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68